యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్న మంత్రులు 3

# నిజం చెప్తుతాం

Nijam Cheputham తెలుగు దినపత్రిక

నల్గొండ జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ ఇన్చార్జిగా సామల రవి ప్రసాద్

మిగతా 2వ పేజీలో..

సూర్యాపేట సోమవారం 23-09-2024 ఎడిటర్: కామళ్ల కాంతయ్య సంపుటి: 3 సంచిక: 210 పేజీలు: 4 వెల: రూ.1/-

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

- వ్యవసాయ, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రోడ్డు భవనాలు, సినిమాటోగ్రాఫి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి
- ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిధులుగా పాల్గొని మాట్లాడారు..



హైదరాబాద్,సెప్టెంబర్22 నిజం చెపుతాం

రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తూ రైతులకు పెద్దపీట వేస్తుందని, రైతులు బాగుంటేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని వ్యవసాయ, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రోడ్డు భవనాలు, సినిమాటోగ్రాఫి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఆలేరు పట్టణ కేంద్రంలోని ఏఎన్ఆర్ గార్డెన్ లో ఏర్పాటుచేసిన ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిధులుగా పాల్గొని మాట్లాడారు. భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య లు పాల్గొనగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ ఐనాల చైతన్య రెడ్డి, పాలకవర్గ సభ్యులచే ప్రమాణస్వీకారం చేయించారు.

అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట ప్రకారం నిలబెట్టుకుంటున్నామన్నారు.. ఇప్పటివరకు రైతు ఖాతాలో జిల్లాలో రూ.7650 కోట్లు జమ చేశామన్నారు. రూ.2 లక్షల వరకు ఉన్న రైతు రుణాలను కూడా మాఫీ చేశామని చెప్పారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా లో ఉన్న సమస్యలను త్వరగా పరిష్కరిస్తానని అన్నారు.జిల్లాలో వివిధ శంకుస్థాపన కార్యక్రమాలలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కలిసి వస్తానన్నారు. త్వరలో వ్యవసాయ మార్కెట్ కు వ్యవసాయ గిడ్డంగులను మంజూరీ చేస్తానని తెలిపారు. తెలంగాణ వస్తే త్రాగు, సాగునీరు, ఉద్యోగ అవకాశాలు వస్తాయని భావించామని, అందుకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు.

చైర్మన్లు, వైస్ చైర్మన్ లు, డైరెక్టర్ ను ఉద్దేశించి మాట్లాడుతూ పదవిని బాధ్యతగా చూసుకోవాలని, బాధ్యతగా భావించినప్పుడే ప్రజలకు సేవ చేయగలుగుతారని, మంచి పేరు తెచ్చుకోని మార్కెట్ అభివృద్ధికి, రైతు శ్రేయస్సుకు పాటుపడాలని మంత్రి అభిలాషించారు.

### ఆరు గ్యారంటీలు అమలు చేస్తున్నాం..

%ఎన్నికల హామీ ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని, ఆరు గ్యారంటీలను పక్కాగా అమలు చేస్తున్నామని రోడ్డు భవనాలు, సినిమాటోగ్రఫి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఆలేరు నియోజకవర్గంలో ఉన్న సమస్యలను పరిష్కరించడానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రతి గ్రామంలో నెలకొన్న సమస్యల గురించి నాకు తెలుసునని అన్ని సమస్యలను త్వరగా పరిష్కారిస్తానని చెప్పారు.

రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని, గ్రామాలు బాగుంటాయని అన్నారు.గృహలక్ష్మి పథకం ద్వారా ఉచితంగా 200 యూనిట్ల వరకు విద్యుత్ ఇస్తున్నామని, మహిళలకు సమచిత స్థానం కల్పిస్తూ మహిళలు ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. అంతకుముందు ఆలేరు పట్టణ కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించి ఘన స్వాగతం పలికారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదార్ గౌడ్, డైరెక్టర్ లు సిల్వేరు బాలరాజు గౌడ్, మాడోతు విఠల్ నాయక్, డిసిసి అధ్యక్షుడు అండెం సంజీవ రెడ్డి, పాండవుల భాను ప్రకాష్ గౌడ్, మదర్ డెయిరీ చైర్మెన్ మధుసూదన్ రెడ్డి, డైరెక్టర్లు గొల్లపల్లి రాంరెడ్డి, కల్లేపల్లి శ్రీశైలం, నాయకులు మోత్కూపల్లి ప్రవీణ్, ఎల్లంలా సంజీవ రెడ్డి, మార్కెట్ పాలక వర్గ సభ్యులు , ప్రజా ప్రతినిధులు, మార్కెట్ శాఖ అధికారులు పాల్గొన్నారు.



## సీఎం రేవంత్ అధ్యక్షతన సీఎల్పీ భేటీ.. !

హైదరాబాద్,సెప్టెంబర్22 నిజం చెపుతాం

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ శాసనసభా పక్షం (సీఎల్పీ) సమావేశం జరిగింది. నూతన పీసీసీ అధ్యక్షుడిని నియమించినప్పుడు సీఎల్పీ సమావేశం నిర్వహించడం ఆనవాయితీ కాగా, మాదాపూర్‌లోని ఓ హోటల్‌లో ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో పీసీసీ అధ్యక్షుడిగా నియమితులైన మహేశ్‌కుమార్‌గౌడ్‌ను సన్మానించనున్నారు.రాష్ట్ర రాజకీయాలు, బీసీ జనాభా లెక్కలు, స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చించనున్నట్లు తెలుస్తోంది. ఈ సమావేశంలో ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ, దానా నాగేందర్, ప్రకాశ్‌గౌడ్, కడియం శ్రీహరి తదితరులు ఉన్నారు.

## మరో రెండు రోజులు వర్షం

### గ్రేటర్‌కు ఎల్లో అలర్ట్ హెచ్చరికలు జారీ



హైదరాబాద్,సెప్టెంబర్22 నిజం చెపుతాం

బంగాళాఖాతంలో ఏర్పడిన ఆవర్తనం ప్రభావంతో గ్రేటర్‌లో ఆదివారం సాయంత్రం పలు చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వాన కురిసింది. రాత్రి 9గంటల వరకు ఉప్పల్ బండ్లగూడలో అత్యధికంగా 2.15సెం.మీలు, లింగోజిగూడలో 1.78, నాగోల్‌లో 1.75 , వనస్థలిపురంలో 1.40సెం.మీల చొప్పున వర్షపాతం నమోదైనట్లు టీజీడీపీఎస్ అధికారులు వెల్లడించారు.

బంగాళాఖాతంలో ఏర్పడిన ఆవర్తనం ప్రభావంతో గ్రేటర్‌లో ఆదివారం సాయంత్రం పలు చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వాన కురిసింది. రాత్రి 9గంటల వరకు ఉప్పల్ బండ్లగూడలో అత్యధికంగా 2.15సెం.మీలు, లింగోజిగూడలో 1.78, నాగోల్‌లో 1.75 , వనస్థలిపురంలో 1.40సెం.మీల చొప్పున వర్షపాతం నమోదైనట్లు టీజీడీపీఎస్ అధికారులు వెల్లడించారు. కాగా బంగాళాఖాతంలో ఏర్పడిన ఆవర్తనం రాగల 24గంటల్లో అల్పపీడనంగా మారే అవకాశాలున్నాయి. దీంతో రాగల మరో రెండు రోజులు గ్రేటర్‌లో పలు చోట్ల మోస్తరు నుంచి భారీ వానలు కురిసే అవకాశాలున్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. ఇదిలా ఉండగా ఆదివారం ఉదయం నుంచి రాత్రి వరకు నగరంలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 32.0డిగ్రీలు, కనిష్ఠ ఉష్ణోగ్రతలు 21.4డిగ్రీలు, గాలిలో తేమ 65 శాతంగా నమోదైనట్లు అధికారులు వెల్లడించారు.

## జీఎస్‌టీ పై 25న మంత్రుల ప్యానల్ భేటీ !

హైదరాబాద్,సెప్టెంబర్22 నిజం చెపుతాం




జీఎస్‌టీ రేట్ల హేతుబద్ధీకరణపై మంత్రుల బృందం సెప్టెంబర్ 25న సమావేశం కానుంది. పన్ను శ్లాబ్‌లు, రేట్ల సర్దుబాటుపై చర్చించనుంది. రేట్ల హేతుబద్ధీకరణపై ఈ సమావేశం సెప్టెంబర్ 25న గోవాలో జరగనుందని ఓ అధికారి తెలిపారు. బీహార్ ఉపముఖ్య మంత్రి సామ్రాట్ చౌదరి ఆధ్వర్యంలోని ఆరుగురు సభ్యుల బృందం చివరిసారిగా ఆగస్టు 22న సమావేశమైంది.సెప్టెంబర్ 9న జీఎస్‌టీ కౌన్సిల్‌కు నివేదికను సమర్పించింది. కొన్ని వస్తువులపై పన్ను రేటు మార్పును విశ్లేషించడానికి, మరింత డేటాను సేకరించే బాధ్యతలను కేంద్రం-రాష్ట్రాలకు చెందిన పన్ను అధికారులకు ఫిట్‌మెంట్ కమిటీ బాధ్యతలు అప్పగించింది. ప్రస్తుతం, వస్తుసేవల పన్ను నాలుగంచెల్లో 5, 12, 18, 28 శాతం శ్లాబ్‌లను కలిగివుంది.

12, 18 శాతం పన్ను శ్లాబుల విలీనంపై చర్చలు జరిగినా ఇంతవరకు ఏమీ ప్రతిపాదించలేదు. సగటు జీఎస్టీ రేటు దాదాపు 12 శాతంగా ఉంది. ఇది ఆదాయ తటస్థ రేటు 15.3 శాతం కంటే దిగువకు పడిపోయింది. దీంతో జీఎస్టీ రేటు హేతుబద్ధీకరణపై చర్చలు ప్రారంభించాల్సిన అవసరం ఏర్పడింది.పశ్చిమ బెంగాల్, కర్ణాటక వంటి రాష్ట్రాలు జీఎస్‌టీ శ్లాబ్‌లలో క్రమబద్ధీకరణకు సానుకూలంగా లేవు. పశ్చిమ బెంగాల్ ఆర్థిక మంత్రి చంద్రిమా భట్టాచార్య ఆగస్టు సమావేశంలో ఇదే విషయాన్ని నొక్కిచెప్పారు. ఇక కర్నాటక రెవెన్యూ మంత్రి కృష్ణ బైరే గౌడ మాట్లాడుతూ జిఎస్‌టి వ్యవస్థకు అంతరాయం కల్గించాల్సిన పనిలేదన్నారు. ఆరుగురు సభ్యుల మంత్రుల కమిటీలో ఉత్తరప్రదేశ్ ఆర్థిక మంత్రి సురేష్ కుమార్ ఖన్నా, రాజస్థాన్ ఆరోగ్య సేవల మంత్రి గజేంద్ర సింగ్, కేరళ ఆర్థిక మంత్రి కెఎన్ బాలగోపాల్ కూడా ఉన్నారు.

## అమెరికా, చైనా మన తర్వాతే.. ఆ విషయంలో ఇండియా టాప్




హైదరాబాద్,సెప్టెంబర్22 నిజం చెపుతాం

భారతదేశంలో పెరుగుతున్న సంపన్నశ్రేణి మూలంగా, హై ఎండ్ మద్యం విక్రయాల్లో గణనీయమైన పెరుగుదల నమోదైంది. స్కాచ్ విస్కీ, ఫైన్ వైన్ విక్రయాలు రెండంకెల వృద్ధిని చేరాయి. ఈ క్రమంలో అమెరికా, చైనా విక్రయాలను దాటేశాయని స్విట్జర్లాండ్‌కు చెందిన పరిశోధకులు వెల్లడించారు.ఖరీదైన మద్యం బ్రాండ్ల వినియోగంలో చైనాను భారతదేశం అధిగమించింది. ఐదేళ్ల సీఏజీఆర్‌లో యూఎస్ కంటే రెట్టింపు రేటుతో వృద్ధిచెందుతున్న బ్రాండ్‌గా స్కాచ్ లగ్జరీ విస్కీ నిలిచిందని జ్యూరిచ్‌లోని సీనియర్ లగ్జరీ బ్రాండ్ బిల్డర్ సైమన్ జోసెఫ్ పేర్కొన్నారు. గ్లియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్‌లో జోసెఫ్ సీనియర్ పరిశోధకుడు.

వివిధ డేటా అంచనాల ప్రకారం, లగ్జరీ స్కాచ్, విస్కీ మార్కెట్ 2024 చివరి నాటికి 16శాతం సీఏజీఆర్‌తో వృద్ధి చెందుతున్నది. 2022 వరకు భారత్‌కు స్కాచ్ విస్కీ ఎగుమతులు 66శాతం వార్షిక పెరుగుదలను చూశాయి. ఇది అమెరికా, చైనా, ఇతర ప్రధాన మార్కెట్లను అధిగమించిందని యూకే ఆధారిత స్కాచ్ విస్కీ అసోసియేషన్ డేటాను ఉదహరిస్తూ జోసెఫ్ చెప్పుకొచ్చారు.ఇక విలువ పరంగా స్కాచ్ విస్కీలో యూఎస్‌దే అగ్రస్థానం. అయితే, ఇప్పుడు బాటిళ్లపరంగా భారత్ అతిపెద్ద వినియోగదారుగా ఆవిర్భవించింది. ఇక స్కాచ్ అతిపెద్ద ఎగుమతి దారుగా స్కాట్లాండ్ నిలిచింది. స్కాచ్ లగ్జరీ విస్కీకి భారతదేశం ఐదవ అతిపెద్ద మార్కెట్‌గా అవతరిస్తోందని జోసెఫ్ విశ్లేషించారు.ఫ్రాన్స్, సింగపూర్, తైవాన్ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. అదే సమయంలో వైన్ విక్రయాలు 22.8 శాతం సీఏజీఆర్ వృద్ధిని సూచిస్తున్నాయి. 2024 హురున్ ఇండియా రిచ్ లిస్ట్ ప్రకారం, భారత్‌లో 334 మంది బిలియనీర్లు ఉన్నారు. గతేడాది కంటే 75 మంది పెరిగారు.

## తిరుమలలో రేపు శాంతిహోమం, పంచద్రవ్య సంప్రోక్షణ !

హైదరాబాద్,సెప్టెంబర్22 నిజం చెపుతాం

తిరుమలలో రేపు ఉదయం శాంతిహోమం, పంచద్రవ్య సంప్రోక్షణ నిర్వహిస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. తాజాగా ఆయన ఉండవల్లిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. తిరుమలను పూర్తిగా ప్రక్షాళన చేస్తాం. టెంపుల్ పవిత్రతను కాపాడటం మా బాధ్యత అన్నారు. 3 రోజుల పాటు పవిత్ర యాగం చేస్తాం.

రేపు ఉదయం 6 గంటల నుంచి 10గంటల వరకు శాంతిహోమం, పంచద్రవ్య సంప్రోక్షణ నిర్వహిస్తాం. విమాన ప్రకారం దగ్గర యాగశాలలో శాంతి యాగం నిర్వహించనున్నట్టు తెలిపారు సీఎం చంద్రబాబు. యాగం కోసం మూడు హోమ గుండాలు ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. యాగంలో 8 మంది అర్చకులు, ముగ్గురు ఆగమ సలహాదారులు పాల్గొంటారు.

వెంకటేశ్వరస్వామి అకౌంట్స్ ఎప్పటికప్పుడే సెటిల్స్ చేస్తారని అన్నారు. ఆగమ శాస్త్రం తెలిసిన వారితో కమిటీ వేస్తామని తెలిపారు. ఐజీ స్థాయి అధికారితో సిట్ వేస్తాం అని తెలిపారు. అన్ని దేవాలయాల్లో ఎప్పటికప్పుడు యాగాలు చేస్తారు. నెయ్యిలో



యానిమల్ ఫ్యాట్ ఉన్నట్టు రిపోర్టులో తేలింది. సిట్ నివేదిక ఆధారంగా సీరియస్ యాక్షన్ తీసుకుంటామని తెలిపారు చంద్రబాబు.

వైసీపీ హయాంలో కొండపై అపవిత్ర కార్యక్రమాలు జరిగాయని తెలిపారు. ప్రపంచ ప్రఖ్యాతిని గుర్తింపు పొందిన తిరుమల లడ్డూను కూడా గత ప్రభుత్వం అపవిత్రం చేసింది. కానీ తమ ప్రభుత్వం తిరుమల పవిత్రతను కాపాడేందుకు ప్రయత్నిస్తోందని పేర్కొన్నారు. కొండపై అపచారం చేసి సమర్థించుకుంటున్నారు. కరుడుగట్టిన నేరస్థుడికి ఇలాంటి ఆలోచనలు వస్తాయన్నారు.

ఇలాంటి పనులు చేసేందుకు మీకు ఎన్ని గట్స్ ఉండాలి. వేంకటేశ్వర స్వామి వారి అపచారం చేసి ఎదురుదాడి చేస్తారా..? వైసీపీ నేతలు ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారు. అపచారం చేసి పశ్చాతాపం పడని మిమ్మల్ని ఏమనాలి..? తప్పు చేసి కూడా మళ్లీ లేఖలు రాస్తున్నారు. చరిత్రలో ఎప్పుడూ క్షమించరాని నేరాలు చేశారు. కోట్లాది మంది భక్తుల మనోభావాలు దెబ్బతీశారు అని అన్నారు.

## ఖమ్మం జిల్లా వరద బాధితుల కోసం నిరుద్యోగ ఉద్యమకారుల ఆధ్వర్యంలో విరాళాల సేకరణ

మిగతా 2వ పేజీలో..

## మృతురాలు కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేసిన చేసిన తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్



తుర్కపల్లి, సెప్టెంబర్ 22(నిజం చెపుతాం) :

యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని దత్తాయపల్లి గ్రామానికి చెందిన పాల బాలమ్మ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతు గత వారం రోజుల క్రితం మృతి చెందాగా మృతురాలు కుటుంబానికి కీర్తి శేషులు కామ్రేడ్ ఎరుకల కుమారస్వామి గౌడ్ జ్ఞాపకార్థంగా వారి కుమారుడు తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్ 50 కిలోల బియ్యాన్ని ఆదివారం నాడు మృతుని కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు కొండం నాగరాజు గౌడ్, కులం పెద్ద మనిషి కొండం నరసింహులు గౌడ్,కొండం వెంకటేష్ గౌడ్, బైరి వెంకటేష్ గౌడ్,పాల జెమ్మయ గౌడ్,పాల నరసింహులు గౌడ్,పాల సత్తయ్య గౌడ్,పాల రమేష్ గౌడ్,పాల చంద్రయ్య గౌడ్, పాల భాస్కర్ గౌడ్, బత్తిని భాస్కర్ గౌడ్,మరియు మృతరాలు కుటుంబ సభ్యులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

## యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్న మంత్రులు



యాదగిరిగుట్ట,సెప్టెంబర్ 22(నిజంచెపుతాం)

యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి క్షేత్రాన్ని ఆదివారం రోడ్లు, భవనాల,సినిమాటో గ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి,ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య లు సందర్శించారు. మొదటగా కొండపైన అఖండ దీపారాధన దర్శనం చేసుకొని,మొక్కు టెంకాయ సమర్పణ చేశారు.అనంతరం ఆలయ మర్యాదలతో అర్చకులు మంత్రోచ్చారణలు చేస్తూ స్వాగతం పలకగా ప్రధానాలయంలోని ధ్వజస్తంభాన్ని దర్శించుకుని శ్రీ స్వామివారి అమ్మవార్ల దర్శనాన్ని చేసుకుని మంత్రులు మొక్కులు చెల్లించుకున్నారు.ఆలయ ముఖమండపంలో ప్రధాన అర్చకులు నల్లంతిగల్ లక్ష్మీనరసింహాచార్యులు ఇతర అర్చకులు వేద ఆశీర్వచనం చేయగా ఆలయ ఈవో భాస్కరరావు శ్రీ స్వామి వారి ఫోటోను అభిషేక లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు.వీరి వెంట జిల్లా కలెక్టర్ హనుమంతు కే జెండగే,డీసీపీ రాజేష్ చంద్ర, ఏసిపి రమేష్ కుమార్ తదితరులున్నారు.

## బాక్సింగ్ టోర్నమెంట్లలో పతకాలు సాధించిన ఫరిహా, సోఫియాన్



మిర్యాలగూడ సెప్టెంబర్ 22 (నిజం న్యూస్)

హైదరాబాద్: రాజీవ్ గాంధీ డిఎస్ఎ బాక్సింగ్ ట్రైనింగ్ సెంటర్‌లో కోచ్ రవీందర్ గౌడ్ శిక్షణలో ఉన్న ఎస్.కె. ఫరిహా, ఎస్.కె. సోఫియాన్ ఇద్దరు ప్రతిభావంతులు బాక్సింగ్ విభాగంలో పతకాలు సాధించారు. కేంద్రీయ విద్యాలయాల (కె.వి) నేషనల్ బాక్సింగ్ టోర్నమెంట్‌లో పాల్గొన్న ఫరిహా, ఉత్తర ప్రదేశ్‌లోని ఝాన్సీలో జరిగిన ఈ పోటీలో తన ప్రతిభ కనబరుచి బ్రాంజ్ మెడల్ అందుకుంది. అదేవిధంగా, పంజాబ్‌లో జరిగిన మరో నేషనల్ టోర్నమెంట్‌లో తన ప్రతిభను చాటింది.

దీంతో పాటు, హైదరాబాద్‌లో జరిగిన టపీసా సబ్ జూనియర్ ఓపెన్ టోర్నమెంట్‌లో పాల్గొన్న ఎస్.కె. సోఫియాన్ సిల్వర్ మెడల్ సాధించింది. ఈ విజయాలను గుర్తిస్తూ జిల్లా క్రీడల అధికారి (డి ఎస్ ఓ) విష్ణు అభినందనలు తెలిపారు. రవీందర్ గౌడ్ శిక్షణతో మరిన్ని విజయాలను సాధించాలని కోరుతూ, కోచ్‌ను కూడా అభినందించారు.ఈ కార్యక్రమంలో డిఎస్ఎ సూపర్డెంట్ కిరణ్, మాజీద్ కూడా పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలోప్రమాదంలో వ్యక్తి మృతి

రాజాపేట, సెప్టెంబర్ 22(నిజంచెపుతాం)



రాజాపేట మండలం కుర్రారం గ్రామానికి చెందిన జూకంటి చిన్న ఐలయ్య ఆదివారం భువనగిరి సమీపంలోని హైవే రోడ్డుపై ప్రమాదవశాత్తు మృతి చెందాడు.తన బావ రావుల బీరయ్యతో కలిసి ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తూ యూ టర్న్ చేసుకునే క్రమంలో అదే సమయంలో వేగంగా కారు వచ్చి వీరిని ఢీ కొట్టింది.తీవ్ర గాయాల పాలైన చిన్న ఐలయ్య ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందాడు.ఈ విషయంపై భువనగిరి పోలీసులు కేసు నమోదు చేసారు.

# తిరుమల లడ్డూ నాణ్యతపై వివాదం..భక్తుల్లో ఆందోళన

మిర్యాలగూడ సెప్టెంబర్ 22 (నిజం న్యూస్)

మిర్యాలగూడ శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ అర్చకులు కారంపూడి రాఘవచార్యులు, కమల్ కుమార్ చార్యులు మాట్లాడుతూ, భక్తులు ఎంతో ఆశీర్వాదంగా తీసుకునే తిరుమల లడ్డూ ప్రసాదం నాణ్యతపై తీవ్ర చర్చ జరుగుతోందని తెలిపారు.తిరుమల లడ్డూ కోసం వినియోగిస్తున్న నెయ్యి నాణ్యతా ప్రమాణాలు సరిగ్గా లేవని, నేషనల్ డైరీ డెవలప్‌మెంట్ బోర్డు ల్యాబ్ ఇచ్చిన రిపోర్టులో దీని విషయాన్ని స్పష్టంగా పేర్కొన్నదని వెల్లడించారు. రిపోర్టులో, ఈ నెయ్యి నాణ్యత 20 శాతం కంటే తక్కువగా ఉన్నట్టు కనిపించిందని, దీనిలో కల్తీ పదార్థాలు ఉపయోగించే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు.

### కల్తీ నెయ్యి పదార్థాలు భక్తులకీ భయాలు

రిపోర్టు ప్రకారం, కల్తీ నెయ్యిలో ఫిష్ ఆయిల్, జంతువుల కొవ్వు వంటి పదార్థాలు ఉండటం భక్తుల్లో ఆందోళన కలిగిస్తున్న విషయమని అర్చకులు తెలిపారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని, న్యాయ నిపుణులతో చర్చించి తక్షణమే భక్తుల ఆందోళనలను తొలగించే చర్యలు తీసుకోవాలని కోరారు.

### భక్తుల శ్రద్ధతో తిరుమల లడ్డూ ప్రసాదం తిరిగి నాణ్యతకు తీసుకురావాలి

అధ్యక్షుడు సూదిని వెంకట్ రెడ్డి, కార్యదర్శి కన్నగుండ్ల రంగయ్య మాట్లాడుతూ,



తిరుమల తిరుపతి దేవస్థాన ప్రతిష్టకు ఎలాంటి మచ్చ రాకుండా, తిరుమల లడ్డూ ప్రసాదాన్ని భక్తులకు నాణ్యమైన ప్రసాదంగా తిరిగి అందజేసే విధంగా కృషి చేయాలని అన్నారు.

## బీజేపీ రాష్ట్ర నాయకులు రచ్చ శ్రీనివాస్ నేతకు సన్మానం

**బీజేపీ రాష్ట్ర పార్టీ కౌన్సిల్ మెంబర్, యాదాద్రి అఖిల భారత పద్మశాలి సంఘం అన్నదాన సత్రం యాదగిరిగుట్ట కమిటీ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ నేత**



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 22(నిజం చెపుతాం)

భువనగిరి పట్టణ కేంద్రంలోని స్థానిక యస్.వి. హెూటల్ కాన్ఫరెన్స్ హాల్లో నేత మోత, హక్కుల పోరాట సమితి మరియు అసలు తెలంగాణ వాదుల ఐక్యవేధిక ఆధ్వర్యంలో రచ్చ శ్రీనువాస్ నేత గారికి సన్మానోత్సావ సభను ఘనంగా నిర్వహించారు. రచ్చ శ్రీనువాస్ యాదగిరి గుట్ట పట్టణలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పరిధిలోని అఖిల భారత పద్మశాలి నిత్రాన్నదాన సత్రమునకు రెండవ సారి ప్రధాన కార్యదర్శిగా, భారతీయ జనత పార్టీ తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మెంబర్ ఎన్నికైన సందర్భాగా ఇట్టి కార్యక్రమమును నేత-మోత వ్యవస్థాపక అధ్యక్షులు భువనగిరి శ్రీనివాస్ నేత ఆధ్వర్యంలో ఈ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముందుగా కుమారి మెరుగు రుత్విక తన నాట్యంతో అందరిని అలరించింది ముఖ్యఅతిథిగా హాజరైన అర్బన్ కాలనీ పద్మశాలి సంఘ అధ్యక్షులు అమృతం అంజనేయులు విచ్చేసి మాట్లాడుతూ...రచ్చ శ్రీనువాస్ నేత తన జీవితంలో తన తల్లిదండ్రుల ఆశీస్సులతో వారు ఇప్పడి వరకు చేసిన అన్ని సామాజిక కార్యక్రమాలను సమావేశంలో వివరించి తెలిపారు.

అంతేకాకుండా పద్మశాలి సత్రంలో ప్రతిరోజు మధ్యాహ్న భోజనాన్ని కేవలం పద్మశాలి సంఘం సభ్యులకు మాత్రమే అందించేవారు, ఇప్పుడు రచ్చ శ్రీనివాస్ నేత ప్రధాన కార్యదర్శిగా సంఘములో పదవిలోకి వచ్చిన తర్వాత పద్మశాలి సత్రంలో గదులు అద్దెకు తీసుకుంటున్న వారికి కూడా ఈ భోజనాన్ని ఉచితంగా అందించాలని కమిటీ సభ్యులతో నిర్ణయం తీసుకోవడం జరిగింది.ప్రస్తుతం ఒక్క పూట మాత్రమే భోజనం అందిస్తున్నాము సాధ్యమైనంత వరకు రాత్రి సమయంలో కూడా భోజనం అందించే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. అన్నిదానాల కంటే అన్నదానము చాలా గొప్పదని వారు కొనియాడారు. వారి స్వచ్ఛమైన మనస్సుతో భారతీయ జనతా పార్టీ నాయకుడిగా సామాజిక సేవ కార్యకర్తగా పేద ప్రజలకు సామాజిక సేవలు నిత్యం అందించాలని ఇలాంటి గొప్ప వ్యక్తికి సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని వారు రాజకీయంగా, సంఘ సేవకునిగా ఇంకా ఉన్నత పదవులను అధిరోహించాలనీ రచ్చ శ్రీనివాస్ నేత గారిని శ్రీ లక్ష్మీనరసింహస్వామి గారి ఆశీస్సులు వారికి ఎల్లవేళలా ఉండాలని ఆ దేవుడిని కోరారు. అనంతరం మెరుగు సదానందం,పట్టణ 6వ వార్డు కౌన్సిలర్ తుమ్మల పాండు మాట్లాడుతూ... సన్మాన గ్రహీత అయిన బిజెపి రాష్ట్ర పార్టీ కౌన్సిల్ మెంబర్ యాదాద్రి అఖిల భారత పద్మశాలి సంఘం అన్నదాన సత్రం యాదగిరిగుట్ట కమిటీ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనువాస్ నేత మంచి సంఘసేవకులని వివరించారు. అనంతరం సన్మాన గ్రహీత రచ్చ శ్రీనువాస్ నేత కార్యక్రమాన్నిదేశించి మాట్లాడుతూ...ఈ సన్మానముతో నా బాధ్యతలు మరింత పెరిగాయని, ఈ స్థాయికి రావడం నా తల్లిదండ్రుల దీవెనల వల్లనే నేను ఈనాడు ఈస్థితిలో ఉన్నాను. వారి మార్గదర్శకత్వంలోనే సమాజ సేవ చేస్తున్నాను, వారి అడుగు జాడలే నాకు శిరోదార్యమన్నారు. సంఘంలోని ప్రతి ఒక్కరు తల్లిదండ్రులను గౌరవి చినప్పుడు సమాజము బాగు పడుతుందనీ అన్నారు.ఈ సన్మానమును నేను ఎప్పటికీ మరువలేనిది అని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ బిర్రు శ్రీనువాస్, బాలు యాదవ్, బెలిదే సత్యానారాయణ, ఎలిమినేటి సతీష్, అడ్డగట్ల రంగయ్య, సహదేవ్,తొర్రి సురేష్, ప్రదీప్,కడగంచి గణేష్, మోటే రాజేష్,పెద్ద ఎత్తున పద్మశాలి సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అందరికి విద్యా, వైద్యం అందాలన్నా, ఉపాధి,సమానత్వం రావాలన్న ఎర్రజెండా రాజ్యంలోనే సాధ్యమవుతుంది




సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 22(నిజం చెపుతాం)

దేశవ్యాప్తంగా ప్రజలందరికీ విద్య వైద్యం అందాలన్నా,ఉపాధి దొరకాలన్న,ఉన్నోడు లేనోడు అన్న భేదాలు పోయి సమానత్వం రావాలన్న ఎర్రజెండా రాజ్యంలోనే సాధ్యమవుతుందని అందుకు ప్రజలందరూ ఎర్రజెండాను ఆదరించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు. ఆదివారం సిపిఎం బీబీనగర్ పట్టణ 7 మహాసభ కామ్రేడ్ టంటం వెంకటేష్ నగర్ లో ఓవల్దాసు హరికృష్ణ అధ్యక్షతన జరగగా ఈ మహాసభకు ముఖ్య అతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ.. ఎర్రజెండ పోరాటాల ద్వారానే దేశంలోని కార్మికుల హక్కులు చట్టాలు సాధించబడ్డాయని , వ్యవసాయ కూలీల పోరాటాలతోనే కూలీలకు కూలీ రేట్లు సాధించబడ్డాయని, తెలంగాణ సాయుధ పోరాట ఫలితంగానే దున్నేవానికే భూమి నినాదం పుట్టి వేలాది ఎకరాల భూములు పంచబడ్డాయని అన్నారు. నాడు స్వాతంత్రం కోసం కూడా ముందు పీఠాన ప్రజలను కదిలించి

బ్రిటిష్ వాడిని తరిమికొట్టే చైతన్యం రగిలించింది ఎర్రజెండా అని అన్నారు.నాటి నుండి నేటి వరకు పాలకు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై కూడా పోరాటాలు నిర్వహించే దాంట్లో ఎర్ర జెండా సిపిఎం ముందు పీఠాన ఉన్నదని అన్నారు. దేశంలో మతోన్మాద బిజెపి అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై,జమిలి ఎన్నికలపై, ప్రభుత్వ రంగ సంస్థల ప్రవేటీకరణ వ్యతిరేకంగా,భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం అన్ని వర్గాల ప్రజలు సిపిఎం నాయకత్వన్న పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మహాసభ ప్రారంభానికి ముందుగా జెండాను ఆవిష్కరించిన అనంతరం పోరాటయోధుడు, భారతదేశ కమ్యూనిస్టు మేధావి అమరజీవి కామ్రేడ్ సీతారాం ఏచూరి గారికి,బుద్ధదేవ్ భట్టాచార్య గారికి, టంటం వెంకటేష్, రామచంద్ర, శ్రీనివాసులకు సంతాపాన్ని ప్రకటిస్తూ నివాళులు తెలియజేసినారు. ఇంకా ఈ మహాసభలో సిపిఎం జిల్లా నాయకులు కొమటిరెడ్డి చంద్రారెడ్డి, మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్ పాల్గొని మాట్లాడగా,ఓవల్దాసు సతీష్ కుమార్,బండారి శ్రీరాములు, దండేబోయిన శ్రీశైలం, చెంచల సురేందర్,మంద కిరణ్ కుమార్,పాశం బాలయ్య,ఓవల్దాసు శ్రావణ్ కుమార్,ఓవల్ధాసు కొండల్ తదితరులు పాల్గొన్నారు.

## రేషనల్కైజేషన్ జీవోను మార్చాలి :టీయుటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు సోమయ్య




యాదగిరిగుట్ట,సెప్టెంబర్ 22(నిజంచెపుతాం)

ఒక తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండి విద్యార్థులను, వారి తల్లిదండ్రులను ప్రభుత్వ పాఠశాలల వైపు ఆకర్షించవలసి ఉండగా అశాస్త్రీయమైన జీవో 1267 అమలు చేయాలని పాఠశాల విద్యా డైరెక్టర్ జిల్లా కలెక్టర్ లకు ఆదేశాలు ఇవ్వడం సరికాదని ఆ జీవోను ప్రకారం చేసే సర్దుబాటు ప్రక్రియను వెంటనే నిలుపుదల చేయాలని (టీయూటీఎఫ్) తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర సహాధ్యక్షులు లచ్చుమల్ల వెంకన్న, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కడెం సోమయ్య, ప్రదాన కార్యదర్శి ఉయ్యాల బిక్షమయ్య, కోశాధికారి పాల్వంచ హరికిషన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ.ప్రాథమిక పాఠశాలలో 11 మంది విద్యార్థులకు ఇద్దరు ఉపాధ్యాయులు అదే విధంగా 60 మంది విద్యార్థులకు కూడా ఇద్దరే ఉపాధ్యాయులను కేటాయించాలని పేర్కొనడం అసంబద్ధమైన విషయం అని ప్రతి ప్రాథమికపాఠశాలలో కనీసంఇద్దరుఉపాధ్యాయులుండే విధంగా,40 మంది వరకు ఇద్దరు, 60 మంది వరకు ముగ్గురు, ప్రతి 20 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుని చొప్పున కేటాయించాలని వారు కోరారు. నేటి సామాజిక పరిస్థితులను పరిగణలోనికి తీసుకొని ప్రభుత్వం రేషనలైజేషన్ నిబంధనలు తీసుకురావాలని వెంటనే ఆ విధమైన ఉత్తర్వులు ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.లేదంటే ప్రతీ గ్రామంలో బడి ఉండాలనే ప్రభుత్వ ఆలోచనను నీరు కార్చినట్లవుతుందని ప్రాథమిక స్థాయిలో బడులు మూతపడుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఉయ్యాల బిక్షమయ్య, కోశాధికారి పాల్వంచ హరికిషన్, మరియు జిల్లా కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కుల సంఘాల భవనాలు నిరుపేదలకు ఆసరాగా ఉండాలి: బిఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



మిర్యాలగూడ సెప్టెంబర్ 22 (నిజం న్యూస్)

మిర్యాలగూడ పట్టణంలోని షాబునగర్ లో ఉన్న గౌడ సంఘం భవన నిర్మాణం ఆగిపోవడంతో, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) గారు ఈ రోజు భవన పునర్నిర్మాణం కోసం 10 లక్షల రూపాయల ప్రత్యేక నిధులు మంజూరు చేశారు. గౌడ సంఘం ఆధ్వర్యంలో భవన పునర్నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, భవనం పునర్నిర్మాణానికి తమ సంపూర్ణ సహాయ సహకారాలు ఉంటాయని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గౌడ కులస్తులు ఐకమత్యంతో ఉండాలని, కుల సంఘాల భవనాలను కేవలం మీటింగ్ ల కోసం మాత్రమే కాకుండా, నిరుపేద కుటుంబాలకు ఆసరాగా వాటిని వినియోగించాలని సూచించారు. ప్రత్యేకంగా పేద కుటుంబాల వివాహాలు, శుభకార్యాలు నిర్వహించేందుకు ఈ భవనాలు సద్వినియోగం కావాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, బి ఎల్ ఆర్ బ్రదర్స్ కౌన్సిలర్స్ కుల సంఘాల నాయకులు కూడా పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ ఇన్సూరెన్స్: ప్రమాదవశాత్తూ మరణించిన కార్యకర్తల కుటుంబాలకు కొండంత అండ



మిర్యాలగూడ సెప్టెంబర్ 22 (నిజం న్యూస్)

మిర్యాలగూడ నియోజకవర్గంలోని అడవిదేవులపల్లి మండలం ముధిమాణిక్యం గ్రామానికి చెందిన గువ్వల పెద్ద సైదయ్య గారు బి ఆర్ ఎస్ పార్టీ సభ్యత్వం కలిగి ఉన్నారు. ఇటీవల వారు ప్రమాదవశాత్తూ మరణించారు. వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందించడానికి బిఆర్ఎస్ పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి గువ్వల లక్ష్మమ్మ పేరు మీదుగా 2 లక్షల రూపాయల చెక్కును మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు మంజూరు చేయించారు. ఈ రోజు మండల ప్రజాప్రతినిధులతో కలిసి గువ్వల లక్ష్మమ్మకు ఈ చెక్కును అందజేశారు.

ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ నల్లగొండ జిల్లా వైస్ ఛైర్మన్ దుర్గంపూడి నారాయణ రెడ్డి, నల్లగొండ జిల్లా మాజీ రైతు బంధు సమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస రెడ్డి, ఏఎంసీ మాజీ వైస్ ఛైర్మన్ కుందూరు వీరకోటి రెడ్డి, మాజీ ఎంపిపి ధనావత్ బాలాజీ నాయక్, మాజీ జెడ్పీటీసీలు కుర్రా సేవ్య నాయక్, అంగోతు లలిత హాతీరాం నాయక్, నాయకులు కొత్త మర్రెడ్డి, బండి వెంకటేశ్వర్లు, పోలు నాగార్జున, పిల్లి సింగన్న, మధు, శ్రీను, చిన్నా, కట్టెబోయిన నాగరాజు, రమావత్ వినోద్, ఆంజనేయులు, గ్రామ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దివంగత బొమ్మరబోయిన రామారావు విగ్రహాన్ని ఆవిష్కరించిన నల్లమోతు





మిర్యాలగూడ సెప్టెంబర్ 22 (నిజం న్యూస్)

అడవిదేవులపల్లి: మండల బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, దివంగత కీ. శే. బొమ్మరబోయిన రామారావు ప్రథమ సంవత్సరీకరం సందర్భంగా చిట్యాల గ్రామంలో ఏర్పాటు చేసిన వారి విగ్రహాన్ని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామారావు గారి సేవలను స్మరించుకుంటూ, ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ నల్లగొండ జిల్లా వైస్ ఛైర్మన్ దుర్గంపూడి నారాయణ రెడ్డి, నల్లగొండ జిల్లా మాజీ రైతు బంధు సమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస రెడ్డి, మాజీ ఏఎంసీ వైస్ ఛైర్మన్ కుందూరు వీరకోటి రెడ్డి, మాజీ ఎంపిపి ధనావత్ బాలాజీ నాయక్, మాజీ జెడ్పీటీసీ లు కుర్రా సేవ్య నాయక్, అంగోతు లలిత హాతీరాం నాయక్, కొత్త మర్రెడ్డి, కుర్రా శ్రీను, మాజీ ఏఎంసీ డైరెక్టర్లు బండి వెంకటేశ్వర్లు, పోలు నాగార్జున, కందుల నాగిరెడ్డి, మాజీ ఎంపీటీసీ కొర్ర కాంతి కృష్ణాకాంత్, పేర్ల లింగయ్య, బాల లక్ష్మీ సత్యనారాయణ, కనిగిరి శ్రీను, బొమ్మరబోయిన రామారావు సతీమణి, తాజా మాజీ సర్పంచ్ బొమ్మరబోయిన నాగేంద్రమ్మ, భీమా, స్వామి, సీతారామయ్య, కేశబోయిన కొండలు, అంకాల కాశయ్య, బొమ్మరబోయిన నాగేశ్వర రావు, బొమ్మరబోయిన గోపాలకృష్ణ, మధు, నాగరాజు, రమావత్ వినోద్, బాల సైదులు తదితరులు పాల్గొన్నారు. వారి సేవలు:

రామారావు గారు మండలంలో బి ఆర్ ఎస్ పార్టీని బలపర్చడంలో, గ్రామీణ అభివృద్ధికి విశేష కృషి చేశారు.

# నల్గొండ జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ ఇన్చార్జిగా సామల రవి ప్రసాద్



మిర్యాలగూడ సెప్టెంబర్ 22 (నిజం న్యూస్)

నల్గొండ జిల్లా విద్యుత్ కార్యాలయంలో నూతనంగా సామల రవి ప్రసాద్ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఇన్చార్జి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా, విద్యుత్ బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మారం శ్రీనివాస్ ఆధ్వర్యంలో విద్యుత్ బిసి సంఘం వారు కలిసి పుష్పగుచ్చం అందజేసి, శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. మారం శ్రీనివాస్ మాట్లాడుతూ, సామల రవి ప్రసాద్ గతంలో యాదాద్రి జిల్లాలో ఎలక్ట్రికల్ డివిజనల్ ఇంజనీర్గా, ఎం అండ్ పి మరియు టిఆర్ఈ విభాగాల్లో సేవలు అందించారని తెలిపారు. ఆయనకు ఎస్. ఈ ఇన్చార్జి బాధ్యతలు అప్పగించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సామల రవి ప్రసాద్ మాట్లాడుతూ, విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడానికి ప్రతిసారీ సిబ్బంది అందుబాటులో ఉండాలని, ఎలక్ట్రికల్ ప్రమాదాలు జరగకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవాలని సూచించారు. వినియోగదారులు ఫోన్ చేస్తే వెంటనే స్పందించి సహాయం అందించేందుకు ప్రయత్నించాలన్నారు. ప్రతి వినియోగదారుడు నెలనెలా కరెంట్ బిల్లులు సకాలంలో చెల్లించాల్సిన అవసరాన్ని ఉద్బోధించారు. రైతులు, వినియోగదారులు ఎటువంటి సమస్య ఎదుర్కొన్నా, తాము ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో విద్యుత్ బిసి సంఘం జిల్లా అధ్యక్షుడు గంజి వెంకన్న, కార్యదర్శి ఊటుకూరి గిరి, డివిజన్ కార్యవర్గ సభ్యులు విద్యాసాగర్, రవికుమార్, సత్యనారాయణ, ఈశ్వర్, విశ్వం, వెంకటేశ్వర్లు, సాంబశివరావు, బి వెంకటేశ్వర్లు, శంకరయ్య, హరికృష్ణ, కోటి, లింగయ్య, కృష్ణ, రాజు, మాధవాచారి తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా వరద బాధితుల కోసం నిరుద్యోగ ఉద్యమకారుల ఆధ్వర్యంలో విరాళాల సేకరణ




చౌటుప్పల్, సెప్టెంబర్ 22(నిజం చెపుతాం):

యాదాద్రి భువనగిరి జిల్లాలోని చౌటుప్పల్ మండల కేంద్రములో ఖమ్మం జిల్లా వరద బాధితుల కోసం నిరుద్యోగ ఉద్యమ కళాకారుల అధ్వర్యంలో విరాళాలు ఆదివారం సేకరించారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా నిరుద్యోగ ఉద్యమ కళాకారులు వేముల హరిక్రిష్ణ, మల్లం వెంకటేశం గౌడ్, పోలేపల్లి నర్సింహ, మార్గం సత్తయ్య, కూచిమల్ల కుమార్, వడ్డెమాని దేవేందర్, పాండాల ప్రవీణ్, మంద బాలస్వామి, జెర్రిపోతుల కర్ణాకర్, సురుపంగ గణేష్, చెవ్వ మధు, బూడిద కిషన్, కోటోజు బాలమణి, పుష్ప తదితర ఉద్యమ కళాకారులు పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ చౌటుప్పల్ మున్సిపాలిటీ తాళ్లసింగారంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం



చౌటుప్పల్ సెప్టెంబర్ 22(నిజం చెపుతాం):

భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపాలిటీలోని తాళ్ల సింగారం, పోలింగ్ బూత్ నెంబర్ 29లో బూతు అధ్యక్షులు మట్టపల్లి యాదగిరి మరియు సభ్యత్వ సహ ప్రముఖ్ నల్ల శివప్రసాద్ ల ఆధ్వర్యంలో ప్రాథమిక సభ్యత్వ నమోదు కార్యక్రమం ఇంటింటికి తిరిగి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ 21-09-2024 తేదీ వరకు దేశవ్యాప్తంగా నాలుగు కోట్ల 20 లక్షల సభ్యత్వాలు నమోదు అయ్యాయని, పూర్తి లక్ష్యం వరకు ప్రతి కార్యకర్త సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగస్వాములు కావాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నంతకాలం ఓటు బ్యాంకు రాజకీయాలు చేసింది తప్ప అభివృద్ధి చేయటంలో మాత్రం వెనుకబడిందని అన్నారు. 2014లో మోడీ ప్రధానమంత్రి అయిన తర్వాత దేశ అభివృద్ధి శరవేగంగా జరుగుతుందని, ప్రపంచంలో 11 వ స్థానం నుంచి ప్రస్తుతం 5వ స్థానంలో ఉన్నామని, రాబోయే కాలంలో 3స్థానంతో ఉంటామని, 2047 వరకు దేశంలో భారతీయ జనతా పార్టీ అధికారంలో ఉంటుందని, మోడీ వికసిత భారత్ లక్ష్యంగా పనిచేస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ దేశాన్ని ముక్కలుగా చేయడానికి వేర్పాటు వాదాన్ని ప్రోత్సహిస్తున్నదని, ఇక తెలంగాణ ప్రభుత్వం సమీక్షలతోనే పబ్బం గడుపుతున్నదని, అభివృద్ధి శూన్యమని, ఇచ్చిన హామీలను నెరవేర్చటంలో విఫలమైనదని, ప్రజలలో ప్రభుత్వంపై విశ్వాసం సన్నగిల్లినదని, ఇది పూర్తి కాలం నిలిచే ప్రభుత్వం కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మున్సిపల్ శాఖ అధ్యక్షులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు చినుకని మల్లేష్ యాదవ్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రమణగోని శంకర్, జిల్లా కార్యదర్శి బత్తుల జంగయ్య గౌడ్, మున్సిపల్ సభ్యత్వ నమోదు ప్రముఖ్ ఆలే చిరంజీవి, దాసోజు భిక్షమాచారి, ముత్యాల భూపాల్ రెడ్డి, కాసుల వెంకటేశం గౌడ్, కట్ట కృష్ణ, నల్ల అంజయ్య, దిండు భాస్కర్, కడారి ఐలయ్య, ఉప్పు అంజనేయులు, ఊదరి రంగయ్య, బత్తుల జనార్ధన్, కడవేరు పాండు, పబ్బు వంశీ, తూర్పునూరి లక్ష్మణ్, కానుగు కొండల్, బత్తుల రాజశేఖర్, గుండెబోయిన లింగస్వామి, నల్ల లింగస్వామి, గుండెబోయిన లింగస్వామి, నల్ల బాలయ్య, ఏబీవీపీ సన్నీ, ఎడ్ల మహేష్, ఎడ్ల జగన్, ఎర్రగోని మహేష్, సుర్వి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## జంగయ్య మృతి బాధాకరం.



చింతపల్లి సెప్టెంబర్ 22 నిజం చెపుతాం....

చింతపల్లి మండల పరిధిలోని వింజమూర్ గ్రామంలో అకాలం వర్షం కారణంగా పిడుగుపాటుకు మృతి చెందిన యాచారం జంగయ్య మృతి బాధాకరమని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ అన్నారు. ఆదివారం చింతపల్లి మండలంలోని వింజమూరు గ్రామానికి చెందిన యాచారం జంగయ్య మృతి పట్ల ప్రగాఢమైన సంతాపాన్ని తెలియజేశారు. ఆయన కుటుంబాన్ని ప్రభుత్వం తరఫున ఆదుకుంటామని వారన్నారు ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణ్, కాంగ్రెస్ జిల్లా నాయకులు దొంతం సంజీవరెడ్డి, ఎరుకలి వెంకటయ్య గౌడ్, మాజీ వైస్ ఎంపీపీయాచారం యాదయ్య గౌడ్, కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు తదితరులున్నారు.

# టాస్క్‌ల పేరుతో రోజువారీ కమీషన్..

## అకౌంట్‌లో అమౌంట్ ఫుల్.. తీరా చూస్తే షాక్..!



మిర్యాలగూడ సెప్టెంబర్ 22(నిజం న్యూస్).

ఆన్‌లైన్, సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీసులు ఒక వైపు అవగాహన కల్పిస్తుంటే.. మరో వైపు సైబర్ కేటుగాళ్లు మాత్రం అమాయకులను టార్గెట్ గా చేసుకుని బురిడీ కొట్టిస్తున్నారు. లిఆన్‌లైన్ యాప్ లో పెట్టుబడి పెడితే ఎక్కువ డబ్బులు వస్తాయని ఆశపడిన బాధితులు భారీగా డబ్బులు పోగొట్టుకుని లబోదిబోమంటున్నారు. చివరికి చేతులు కాలాక, పోలీసులను పట్టుకుంటున్నారు..!

ఈజీగా డబ్బులు సంపాదించాలనే సామాన్యుల ఆత్యాశను.. వారికి తెలియని యాప్‌లలో పెట్టుబడులు పెట్టేలా చేస్తోంది. జనాన్ని నమ్మించేందుకు యాప్ నిర్వాహకులు కొద్దిరోజులు డబ్బులు వారి యాప్ లలోలి ఎక్కువ బ్యాలెన్స్ చూపిస్తూ బురిడీ కొట్టిస్తున్నారు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడలో ఓ ట్రావెల్స్ నిర్వాహకులు.. ఐఎఎస్ అనే యాప్ ను డౌన్‌లోడ్ చేసుకుని ఆ యాప్ లోని స్కానర్ల తో డబ్బులు చెల్లించి ఆందులో జాయిన్ అయ్యారు. ఈ ట్రావెల్స్ నిర్వాహకులతో పాటు మరికొందరు ఈ యాప్ లో డబ్బులు చెల్లించి జాయిన్ అయ్యారు. ఇలా వారు జాయిన్ కావడమే కాకుండా వారి కింద మరికొంత మందిని జాయిన్ చేయిస్తే ఎక్కువ కమీషన్ వస్తుందని మరికొంత మందిని అందులోకి లాగుతూ వచ్చారు.

ఈ యాప్ లో చేరాలనుకున్న వ్యక్తి మొదటగా రూ.2100లు స్కానర్ ద్వారా చెల్లిస్తే.. ఆ యాప్ వారు ఐదు టాస్క్ లు పంపిస్తారు. అవి పూర్తి చేస్తే వారికి రోజుకు ఒక్కో టాస్క్ కు రూ.15 నుండి రూ.70 వస్తాయి. అదేవిధంగా రూ.5,500 చెల్లిస్తే రోజుకు రూ.2వందలు, రూ.18,300 చెల్లిస్తే రూ.660 వస్తాయని ఐఏఎస్ యాప్ నిర్వాహకులు నమ్మించారు. కొద్ది రోజులు డబ్బులు వారి యాప్ లలో ఎక్కువ బ్యాలెన్స్ చూపిస్తూ బురిడీ కొట్టిస్తున్నారు. దీంతో నమ్మిన జనం ఎక్కువగా ఈ యాప్ లో జాయిన్ అయ్యారు. ఇలా ఒక్క మిర్యాలగూడ పట్టణంలోనే వెయ్యి మందికి పైగా బాధితులు డబ్బులు చెల్లించి మోసపోయారు.

ఐఏఎస్ ఆన్‌లైన్ యాప్ లో బాధితులు డబ్బులు చెల్లించిన తరువాత కొద్ది రోజులకే యాప్ ఓపెన్ కాకపోవడంతో మోసపోయామని బాధితులు తెలుసుకున్నారు. ఒకొక్కరు పట్టణంలోని ట్రావెల్స్ నిర్వాహకులను నిలదీశారు. ఆ యాప్ కు నాకు ఎలాంటి సంబంధం లేదని ట్రావెల్స్ నిర్వాహకుడు చెప్పడంతో బాధితులు లబోదిబోమంటున్నారు. ఆన్‌లైన్ యాప్ లను నమ్మి డబ్బులు చెల్లించొద్దని పోలీస్ శాఖ.. ప్రజలను అప్రమత్తం చేస్తున్నా కొంత మంది అదే యాప్ లను నమ్మి మోసపోతున్నారు. బాధితులు ఇప్పుడిప్పుడే ఈ యాప్ చేసిన మోసంపై పోలీస్ స్టేషన్ మెట్ల ఎక్కుతున్నారు.

## తెలంగాణ రాష్ట్ర ధార్మిక పరిషత్ అధ్యక్షులు డాక్టర్ వంగపల్లి అంజయ్య ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కు సత్కారం



యాదగిరిగుట్ట,సెప్టెంబర్ 22( నిజంచెపుతాం) యాదగిరిగుట్ట కైలాసపురం ఆలయ అర్చక స్వాములు, తెలంగాణ రాష్ట్ర ధార్మిక పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రంగపల్లి అంజయ్య ఆధ్వర్యంలో ఆదివారం పలువురికి సన్మానం చేశారు. భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్గా నియమితులైన, చైతన్య మహేందర్ రెడ్డి, డైరెక్టర్ గా ఎంపికైన సముద్రాల సత్యం లను శాలువాతో సత్కరించారు.

## ఆలేరులో ఘనంగా మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమాణ స్వీకార మహోత్సవం



ఆలేరు సెప్టెంబర్ 22 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకార మహోత్సవం ఆదివారం నాడు ఆలేరులోనీ ఏ.ఎన్.ఆర్. గార్డెన్స్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వ్యవసాయ సహకార చేనేత శాఖ జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు,తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల సినిమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి,ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య మరియు చామల కిరణ్ కుమార్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన వ్యవసాయ మార్గ కమిటీ చైర్మన్ డైరెక్టర్లు ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి,వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదర్ గౌడ్ డైరెక్టర్లు గా ఎన్నికైన వారందరూ ప్రమాణ స్వీకారం చేశారు.అంతకుముందు ఆలేరు పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి డప్పు చప్పుళ్ళు,కోలాటం,బోనాల మధ్య భారీ ర్యాలీ నిర్వహించారు.అక్కడ నుండి ఫంక్షన్ హాల్ లో భారీ సభ నిర్వహించారు.

## పల్లెల్లో కుక్కలు కోతులు బాబోయ్



పెన్ పహాడ్ ప్రతినిధి చెరుకుపల్లి నాగేశ్వరరావు సెప్టెంబర్ 22 నిజం చెపుతాం:

పెన్ పహాడ్ మండలంలోని వివిధ గ్రామాలలో కుక్కల కోతుల బెడద ఎక్కువైనది పల్లెల్లో స్వైరవిహారం చేస్తుండటంతో గ్రామాల్లో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. మండలంలోని పల్లెల్లో గుంపులు గుంపులుగా కుక్కలు కోతులు సంచరిస్తున్నాయి పల్లెల్లో ప్రజలు బయటకు వెళ్లాలంటే భయపడుతున్నారు ఒక్కరు వెళితే దాడి చేసే అవకాశం ఉండటంతో మరొకరి సహాయంతో బయటకు వెళ్ళవలసిన దుస్థితి నెలకొంది ద్విచక్ర వాహనదారులు వీధులలో వెళ్తే వాటి వెంట పడుతున్నాయి దీంతో వారు అదుపుతప్పి కింద పడుతున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు కుక్కల కోతుల నివారణ చర్యలు చేపట్టాలని పల్లెల లో ప్రజలు కోరుతున్నారు.

## గ్రామ గ్రామాన స్వచ్ఛత హే సేవ కార్యక్రమాలు



పెన్ పహాడ్, సెప్టెంబర్ 22( నిజం చెపుతాం)

గ్రామ గ్రామాన సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 01 వరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల ప్రకారం జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవర్ ఆదేశాల మేరకు పెన్ పహాడ్ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో శనివారం స్వచ్ఛతహే సేవ కార్యక్రమాలు ఎంపీడీవో జంజన వెంకటేశ్వర్లు చేపట్టారు. దీనిలో భాగంగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణంలో పిచ్చి మొక్కల ను, గడ్డి మొక్కలను,చెత్తాచెదారాలను తొలగించారు. తదుపరి దోమల నివారణకు గాను హాస్పిటల్ ఆవరణంలో బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో జంజన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పచ్చదనం పరిశుభ్రత మనందరి బాధ్యత ప్రతి ఒక్కరు తమ తమ ఇంటి ఆవరణంలో పరిశుభ్రతను పాటించాలని వారి సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ స్రవంతి, ఎంపీ ఓ సంజీవ, ఏపీఓ రవి, శశిరేఖ, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, కరోబార్ కట్టోజ్ శ్రవణ్ కుమార్, చిలువేరు సైదులు, ఒగ్గు నరేష్, ఒగ్గు మట్టయ్య, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఐ.పి.ఎస్ లో రాణించిన గిరిజన బిడ్డ



- విద్యలో పట్టుదలతో రాణిస్తే... విజయం మనదే... సాయి ప్రకాష్ నాయక్
- ప్రతి విద్యార్థి విద్యలో తనకున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- ఐపీఎస్ గా సెలక్షన్ అయిన తర్వాత చాలా సంతోషంగా ఉంది

తుంగతుర్తి ప్రతినిధి సెప్టెంబర్ 22 నిజం చెపుతాం

సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలం లోని గుండేపూరి గ్రామ పంచాయతీ పరిధిలోని సిద్ధి సముద్రం తాండాకు చెందిన దారవత్ రవీందర్ కుమారుడు దారవత్ సాయి ప్రకాష్ నాయక్ ఇటీవల కాలంలో ఐ.పి.ఎస్ కు సెలక్ట్ అయిన విషయం తెలిసిందే.



రవీందర్ నాయక్ వృత్తి రీత్యా ప్రభుత్వ ఉపాధ్యాయులుగా ఆరోజుల్లో నాన్ లోకల్లో మెదక్ జిల్లాలోని జగదేవ్ పూర్ ఉద్యోగం సాధించి అక్కడే ఉద్యోగం చేస్తున్నాడు,రవీందర్ భార్య సరోజన గృహిణి,రవీందర్ కు ఇద్దరు పిల్లలు అమ్మాయి, అబ్బాయి, అమ్మాయి పెళ్ళి చేశాడు,ఆమె కూడ డిఎస్సీ రాసింది. ఫలితాల కోసం ఎదిరి చూస్తుంది,అల్లుడు కూడ గ్రూప్స్ ప్రిపేర్ అవున్నడు.రవీందర్ కుమారుడు సాయి ప్రకాష్ మొదటి నుండి చదువులో చురుగ్గా ఉండేవాడు సాయి ప్రకాష్ తండ్రి చెప్పుకొచ్చాడు.సాయి ప్రకాష్ జగదేవ్ పూర్ లోనే ఒక ప్రవేట్ పాఠశాలలో పదవ తరగతి వరకూ చదువుకున్నారు. జూనియర్ కాలేజ్ హైదరాబాద్ లో ప్రవేట్ కాలేజీలో చదివాడు.డిగ్రీ కూడ హైదరాబాద్ లోనే ఐ.ఎ.ఎస్ అకాడమీ నందు చదువుకున్నాడు.

ఢిల్లీలో ఐ.పి.ఎస్ లో కోచింగ్ చేసి కష్టపడి చదివి ప్రతిరోజు సుమారు 20 గంటలు కృషిచేసి, మొదటి ప్రయత్నంలోనే విజయం సాధించి ట్రైనింగ్ పూర్తి చేసుకొని పంజాబ్ లో పోస్టింగ్ పొందారు.తన తల్లి దండ్రులు కొడుకు ఉన్నత అధికారిగ ఉద్యోగం సాదించినందుకు చాల ఆనందంగా ఉందని అన్నారు. ఏది ఏమైనా గిరిజన బిడ్డ అంది వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, ఐపీఎస్ గా సెలెక్ట్ కావడం పట్ల సిద్ధి సముద్రం తండావాసులు, మేధావులు, బంధువులు స్నేహితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు....

## వరద బాధితులకు అండగా తొగర్రాయి కూచిపూడి గ్రామంలో నిత్యవసర వస్తువులు పంపిణీ



కోదాడ రూరల్ న్యూస్ కూచిపూడి, తొగర్రాయి, సెప్టెంబర్ 22 (నిజం చెపుతాం)

ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో ఆకస్మికంగా వచ్చిన వరదలతో ఆస్తులను ఆహార ధాన్యాలను కోల్పోయి ,బాధితులుగా మిగిలి పోయిన వారికి స్వేరోస్ నెట్వర్క్ తరుపున బియ్యం నిత్యవసర సరుకుల కిట్లను పంపిణీ చేసే కార్యక్రమం భాగంగా సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ మండల పరిధిలో కూచిపూడి మరియు తొగర్రాయి గ్రామంలో ఆదివారం స్వేరోస్ నెట్వర్క్ చీఫ్ కన్వీనర్ బలుగూరు దుర్గయ్య, స్వేరోస్ నెట్వర్క్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చిలక బత్తిని వీరయ్య ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన మాజీ ఐపీఎస్ సుప్రీం స్వేరో డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్వేరో చేతుల మీదగా రెండు గ్రామాల వరద బాధితులకు సుమారు 7 లక్షల 50 వేల రూపాయలు విలువగల నిత్యవసర వస్తువుల కిట్లు పరుపులు అందజేసినారు.మరియు వందలాది బాధిత కుటుంబాలకు మరియు గ్రామ ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్వేరో మాట్లాడుతూ గత నెల రోజుల నుండి అకాల వర్షాలకు దెబ్బతిన్న వరద బాధితులను అనేక ప్రాంతాల్లో తిరుగుతూ పరామర్శిస్తూ వారికి స్వేరోస్ ద్వారా తగిన ఆర్థిక సాయం అందజేస్తూ ఈరోజు కూచిపూడి, తొగర్రాయి గ్రామ ప్రజలకు నా చేతుల మీదగా స్వేరోస్ సభ్యుల కుటుంబ సహాయ సహకారాలతో ఉడుత భక్తిగా 7 లక్షల 50 వేల రూపాయలు విలువగల నిత్యవసరవస్తువుల సరుకుల కిట్లు, బియ్యం, పరుపులు, వారికి ఇవ్వడం చాలా గర్వంగా ఉందని అన్నారు. మరియు వారు గ్రామ ప్రజలను ఉద్దేశించి, మాట్లాడుతూ మనకు కావలసింది సరుకులు బియ్యం పరుపులు ముఖ్యం కాదు. మనకి విద్య, మరియు అక్షర జ్ఞానము కలిగి జీవించాలని, మన పురీకులు వలె ఆనాడు వారు అనుభవించిన కష్ట కాలాన్ని గుర్తుతెచ్చుకుంటూ వారి వలె మనము మన పిల్లలు కూడా అలా జీవించకుండా, సులువైన మార్గంలో విద్యతోపాటు జ్ఞానాన్ని సంపాదించుకొని ఒక ఉన్నతమైన స్థానంలో ఉంటూ, ఇటు మన కుటుంబానికి బంధువులకు అటు సమాజానికి దేశ శ్రేయస్సు కొరకు ఆదర్శంగా జీవించాలని మిమ్మల్ని కోరుతున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్వేరో వారితో దగ్గరగా ఉండి ప్రయాణం చేసి స్వేరోస్ ద్వారా అనేక మేలులు అనుభవించిన కొందరు వ్యక్తులు తమకు వ్యక్తిగతంగా కలిగిన ఉపాధి అవకాశాలను గూర్చి వ్యక్తిగత అభిప్రాయాన్ని ప్రజలతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో కూచిపూడి గ్రామ మరియు తొగరాయి స్వేరో కుటుంబ సభ్యులు , వరద బాధితులు, ప్రముఖులు, రాజకీయవేత్తలు, గ్రామ పెద్దలు మరియ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన కాంగ్రెస్ జిల్లా నాయకులు



సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మామిడి వెంకన్న గౌడ్..

పెన్ పహాడ్ సెప్టెంబర్ 22 నిజం చెపుతాం :

మండల పరిధిలోని గాజుల్లమల్కాపురం గ్రామ లో రవీందర్ సంధ్య దంపతుల కుమార్తె శ్రీనిక అన్న ప్రసన్న కార్యక్రమాన్ని స్థానిక సమ్మక్క సారలమ్మ ఆలయం వద్ద ఆదివారం నిర్వహించగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మామిడి వెంకన్న గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారి శ్రీనిక ఆయురారోగ్యాలతో కలకాలం వర్ధిల్లాలని అన్నారు. తమ కుమార్తెను ఆశీర్వదించిన వెంకన్న గౌడ్ కు తల్లిదండ్రులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామ ఆలయం ట్రస్టు చైర్మన్ బండి అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు దేవి రెడ్డి మధుసూధన్ రెడ్డి, వీరాస్వామి, కుటుంబ సభ్యులు ధనమ్మ తడిదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు దుస్తులు పంపిణీ



కోదాడ రూరల్ న్యూస్ కూచిపూడి సెప్టెంబర్ 22 (నిజం చెపుతాం )

సూర్యాపేట జిల్లా కోదాడ యోజకవర్గం కోదాడ మండలం కూచిపూడి గ్రామంలో కొన్ని రోజుల క్రితం వరదల వల్ల నష్టపోయిన పేద కుటుంబాలకు ఎంతో కొంత సహాయం చేయాలని ఆలోచనతో మన ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి గత కొద్ది రోజుల క్రితం బియ్యం నిత్యవసర సరుకులు పంచడం జరిగింది. ఈ రోజున నిత్యవసర వస్తువులు పంపిణీ ఇటీవల కురిసిన వానలకు నష్టపోయిన పేద కుటుంబాలకు, పంట నష్టం జరిగిన రైతులకు ప్రభుత్వం నుంచి సహాయ సహకారాలు అందించడానికి ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి సాయి శక్తుల కృషి చేస్తూ ప్రభుత్వ ఉద్యోగులు అందరితో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ సహాయం చేయాలని దృఢ సంకల్పంతో నిరంతరం కష్టపడుతున్నారు. దానిలో భాగంగానే ఈరోజు తన సొంత డబ్బులతో నిత్యవసర వస్తువులు ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి ఈరోజు కూచిపూడి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో కోదాడ శాసనసభ్యురాలు గౌరవనీయులు శ్రీ నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి ఆదేశానుసారం మండల పార్టీ అధ్యక్షులు తుమ్మాటి వరప్రసాద్ రెడ్డి, మండల నాయకులు సీతారామ రెడ్డి, చారి, కోదాడ పిఎసిఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి, శరభయ్య, కూచిపూడి గ్రామ వరద బాధితులకు దుస్తులు పంపిణీ చేసినారు. ఈ కార్యక్రమంలో రెడ్డిపూడి అనంత రామయ్య, శెట్టి పూర్ణచంద్రరావు, శెట్టి నాంచారయ్య, పిఎసిఎస్ డైరెక్టర్ శెట్టి శ్రీనివాసరావు, చేప తిరపయ్య, చేతుల రామకృష్ణ, మరియు గ్రామ పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పురాతన భవనం తొలగించండి

**ప్రధాన రహదారి ప్రక్కనే పురాతన భవనం**



పెన్ పహాడ్, సెప్టెంబర్ 22( నిజం చెపుతాం)

మండల పరిధిలోని సింగారెడ్డి పాలెం గ్రామపంచాయతీ కి ఎదురుగా ఉన్న శిధిల వ్యవస్థలో పురాతన భవనం గత 20 -30 సంవత్సరాల నుండి ఈ భవనం పడవ బడి ఉన్నది దురాజ్పల్లి - గరిడేపల్లి వెళ్లే ప్రధాన రహదారి ప్రక్కనే అతి పురాతన భవనం భారీ వర్షాలకు బాగా నాని ఎప్పుడు కూల్తుందో తెలియని పరిస్థితి నెలకొన్నది. ఈ పురాతన భవనంలో ఎవరు నివసించడం లేదు. కానీ పక్కనే నిత్యం అనేక వాహనాలు ప్రయాణిస్తూ ఉంటాయి ఇప్పుడు వస్తున్న భారీ వర్షాలకు ఎప్పుడు కులుతుందో తెలియని పరిస్థితిలో వాహనదారులు, గ్రామస్తులు భయం భయంగా జీవిస్తున్నారు. కావున పంచాయతీ కార్యదర్శి, మండల అధికారులు త్వరగా స్పందించి ఎవరూ లేని ఆ ఇల్లు అతి ప్రమాదకరంగా ఉన్నది కావున. వాహనదారులు, గ్రామ ప్రజలు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## అక్టోబర్ 5 కాకినాడ లో జరుగు పారిశుధ్య కార్మికుల సభను జయప్రదం చేయండి



ఏఐఎఫ్టీయూ జిల్లా అధ్యక్షులు కుంచె అంజిబాబు.

నిజం న్యూస్ బ్యూరో (కాకినాడ జిల్లా) సెప్టెంబర్ 22 :పారిశుధ్య కార్మికుల సమస్యల పరిష్కారానికి కార్మికులు సంఘటితంగా పోరాడాలని ఏఐఎఫ్టీయూ జిల్లా అధ్యక్షులు కుంచే అంజిబాబు పిలుపునిచ్చారు. మండల కేంద్రం పెదపూడి శివారు కైకవోలు గ్రామ సెంటర్లో ఏపీ ఆర్ సి ఎస్ జండా ఫోల్ వద్ద, పారిశుధ్య కార్మికుల ఆధ్వర్యంలో అక్టోబర్ 5 న కాకినాడ, గాంధీభవన్ లో జరుగు పారిశుధ్య కార్మికుల సమాఖ్య ( %ూ×ఖీఖ% అనుబంధం) సభ కరపత్రాన్ని ఏపీ ఆర్ సి ఎస్ జిల్లా అధ్యక్షులు వల్లూరి రాజబాబు ఆవిష్కరించారు. అనంతరం మండలంలోని వివిధ గ్రామాల్లో పారిశుధ్య కార్మికుల వద్దకు వెళ్లి ఏఐఎఫ్టీయూ, ఏపీ ఆర్ సి ఎస్ శ్రేణులు విస్తృత ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆర్ సి ఎస్ జిల్లా అధ్యక్షులు రాజబాబు పాల్గొని రైతు కూలీ సంఘం తరపున పారిశుధ్య కార్మికుల సభకు మద్దతును తెలియజేశారు. అక్టోబర్ 5 న కాకినాడలో జరుగు పారిశుధ్య కార్మికుల సభను విజయవంతం చేయడంలో భాగస్వాములమవుతావని ప్రకటించారు. పారిశుధ్య కార్మికుల సమస్యల పరిష్కారం కోసం వారు చేసే పోరాటాలకు భవిష్యత్తులో మద్దతుగా నిలుస్తామన్నారు. కార్మికులు తమ హక్కుల కోసం సంఘటితమై రాజీలేని పోరాటం చేయాలని కార్మికులకు సూచించారు. ఏఐఎఫ్టీయూ జిల్లా అధ్యక్షులు కుంచె అంజిబాబు మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు తమ ప్రాణాలను పణంగా పెట్టి సమాజ సంక్షేమం కోసం సేవలందిస్తున్న వారిపట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. వివిధ రంగాలలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు పి.ఎఫ్, ఈ.ఎస్.ఐ వంటి కనీస కార్మిక చట్టాలను అమలు చేయడం లేదన్నారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ కార్మికులను నయా బానిసలుగా చేస్తున్నారన్నారు. పారిశుధ్య కార్మికుల సమాఖ్య (%ఖూఔ%) పంచాయితీ, మున్సిపాలిటీ, నగరపాలక, వివిధ రంగాల్లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులను ఐక్యం చేస్తూ కార్మిక హక్కుల కోసం పోరాడుతుంది అన్నారు. అక్టోబర్ 5వ తేదీ న కాకినాడ గాంధీభవన్ లో ఉదయం 10 గంటలకు పారిశుధ్య కార్మికుల సమాఖ్య %ూ×ఖీఖ% (అనుబంధం) ఆధ్వర్యంలో జరుగు ఉద్యమ నిర్మాణ సభను కార్మికులు హాజరై జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్ టు యు జిల్లా నాయకులు మడికి సత్యం, పారిశుధ్య కార్మికుల సమాఖ్య నాయకులు బొచ్చ యేసు, ఏపీ ఆర్ సి ఎస్ జిల్లా నాయకులు వెల్లే సత్తిబాబు, శ్రీను తదితరులు నాయకత్వం వహించారు.

## భీమడోలు పంచాయతీలో నిధుల దుర్వినియోగం




-తెదేపా,బిజెపి నాయకులు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు

ఏలూరు సెప్టెంబర్ 22( నిజం పత్రిక ప్రతినిధి) : ముతూరి నియోజకవర్గ భీమడోలు పంచాయతీ పరిధిలో వైకాపా ప్రభుత్వ హయాంలో జరిగిన నిధుల దుర్వినియోగంపై తెలుగుదేశం బిజెపి నాయకులు జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వికి లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు, నిధులు దుర్వినియోగం, కుళాయి కనెక్షన్లు అక్రమ కేటాయింపు పై విచారణ నిర్వహించాలని టిడిపి, బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. భీమడోలు లో నాయకులు గోగులమూడి రవికుమార్, ఏ ముసలయ్య, తుమ్మల శాంత భూషణం, ప్రవీణ్ కుమార్, పటేల్, తదితరులు నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ పంచాయతీలు 2019- 24 మధ్యకాలంలో జరిగిన విధుల దుర్వినియోగంపై కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశామన్నారు. దీనిపై డిఎల్పిఓ చంద్రశేఖర్ ఈనెల 21న నామమాత్రపు విచారణ చేశారు అని ఆరోపించారు. సమగ్ర విచారణ చేసి బాధ్యులను గుర్తించాలని డిమాండ్ చేశారు. దీనిపై డి ఎల్ పి ఓ చంద్రశేఖర్ మాట్లాడుతూ భీమడోలు పంచాయతీలో నిధుల దుర్వినియోగం ఆరోపణలతో ఇచ్చిన ఫిర్యాదు పై సమగ్ర విచారణ చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పంచాయతీలో నిర్లక్ష్యంగా విధులు నిర్వహిస్తున్న నలుగురు సిబ్బందికి సంజాయిషీ నోటీసులు ఇస్తున్నట్లు పేర్కొన్నారు.

## ఘనంగా చోదగిరి శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

-శుభాకాంక్షలు తెలిపిన పలువురు ఉద్యోగులు



ఏలూరు సెప్టెంబర్ 22 ( నిజం పత్రిక ప్రతినిధి) :

ఏపీ ఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు చోడగిరి శ్రీనివాస్ జన్మదిన వేడుకలు స్థానిక ఇరిగేషన్ డేటా కాంప్లెక్స్ నందు శనివారం ఉదయంయూనియన్ సంఘాల నేతలు వివిధ శాఖల అధికారులు అభిమానులు శ్రేయోభిలాషులు మధ్య ఘనంగా జరిగాయి. ముందుగా ఉద్యోగుల సమక్షంలో కేక్ కట్ చేశారు. అయనకు పలువురు ఉద్యోగులు, పుర ప్రముఖులు, ఉద్యోగులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఏపిఎన్జిఓ నేతలు, జలవనరుల శాఖ అధికారులు యూనియన్ పరంగా జిల్లా అభివృద్ధికి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి శ్రీనివాస్ చేసిన సాహసోపేత మైన పోరాటాలు గుర్తుచేస్తూ కొనియాడారు. ఈకార్యక్రమంలో రిటైర్డ్ ఈఎన్ సి ఆర్. సతీష్ కుమార్, ఇరిగేషన్ ఇంచార్జి ఎస్ఈ దేవ ప్రకాష్, రిటైర్డ్ ఎస్ఈ ఎంవి కృష్ణా రావు, ఎన్జిఓ జెఏసి నాయకులు ఆర్ఎస్ హారనాధ్, ఎంఆర్పి ఎస్ నాయకులు కందుల రమేష్, ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# రేషన్ డీలర్ల చేతివాటం

### పేదల బియ్యం మాయం చేస్తున్న వైనం

పెన్ పహాడ్ సెప్టెంబర్ 22 నిజం చెపుతాం:

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజలకు అండగా నిలిచేందుకు అందిస్తున్న రేషన్ బియ్యం పక్కదారి పడుతున్నాయి. ఎన్నో ఏళ్లుగా కొత్త రేషన్ కార్డులు రాకపోవడం, గతంలో ఉన్న కార్డులలో కొత్త వారి చేర్పులు లేకపోవడంతో కొత్తగా పెళ్ళైన స్త్రీలు రెండుచోట్లా లేకుండా ఎందుకు పేరు తీసివేయడమనే ఉద్దేశ్యంతో తమ తల్లితండ్రుల రేషన్ కార్డులలోని తమ పేరుని తొలగించుకోలేదు. రేషన్ డీలర్లు స్థానికులు కావడంతో దీంతో ప్రతినెల వీరి పేరున వచ్చే రేషన్ ను సంబంధిత కుటుంబ సభ్యులకు ఇవ్వకుండా పెళ్లైంది కదా ఎలా వస్తాయని కొట్టి పారేస్తున్నారు. ఇదేమిటని అడిగితే పెళ్లి అయిన వారికి ఎలా వస్తుందని అలా ఇవ్వడం కుదరదని మిగిలిన కుటుంబ సభ్యుల రేషన్ బియ్యం తీసుకెళ్ళాలని చెప్తున్నారు. దీంతో ప్రతినెలా ఎన్నో కేజీల పేదల బియ్యం పక్కదారి పడుతుంది. మండల వ్యాప్తంగా చూసుకుంటే కేవలం ఒక్క 2016-17 సంవత్సరానికి షాది ముబారక్, కల్యాణలక్ష్మి లబ్ధిదారులు 1716 మంది ఉన్నారు. ఈ లెక్కన ఎన్నో ఏళ్లుగా రాని కొత్త రేషన్ కార్డులతో ఎందరో తమ పేర్లను పాత రేషన్ కార్డులలో తీసివేయక పొగా, చనిపోయిన వారి రేషన్ సైతం దొంగల్లా దోచుకుంటున్నారు. చనిపోయిన వారి రేషన్ బియ్యం కుటుంబ సభ్యులకు ఇవ్వకపోగా ప్రభుత్వం నుండి లూటీ చేస్తున్నారు. ఇదేమిటని అడిగితే చనిపోయిన వాళ్ళ పేరున బియ్యం రావని చెప్తున్నారు. కానీ రేషన్ కార్డులలో మరణించిన వారి పేర్లు తీసివేయపోవడంతో కుటుంబ సభ్యులలో ఎవరో ఒకరు వేలు ముద్ర పెట్టడంతో మరణించిన వారి పేరు మీద యూనిట్ కూడా డీలర్లకు విడుదల అవుతుంది. ఆ విడుదల అయిన బియ్యాన్ని జోకుతున్నప్పుడు చూసి అడిగినా మాట దాటేస్తున్నారు.




### పర్యవేక్షణ కరువు.

రేషన్ షాపులపై అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో డీలర్ల దందా అడ్డు లేకుండా పోతుంది. ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థ పక్కదారి పట్టకుండా ఎన్ని చర్యలు తీసుకుంటున్నా క్షేత్రస్థాయిలో అధికారులు ప్రభుత్వ లక్ష్యానికి తూట్లు పొడుస్తున్నారు. రెవెన్యూ అధికారులు, పౌరసరఫరా శాఖ అధికారులు ఏనాడు రేషన్ షాపులు తనిఖీలు చేసిన దాఖలాలు లేవు. రేషన్ డీలర్లు బియ్యాన్ని పక్కదారి పట్టకుండా చూసేందుకు ప్రభుత్వం బయోమెట్రిక్ యంత్రాలు తీసుకువచ్చింది. అయినా కూడా వారి దందా మాత్రం ఆగడం లేదు. వేలిముద్రలు వేసి బియ్యం తీసుకోవాల్సిన వినియోగదారులు ఎంత బియ్యం వస్తుందో చెప్పే మిషన్ గొంతు నొక్కి వాళ్ళు చెప్పిందే వేదంగా చేసి ప్రజలను మోసం చేస్తున్నారు. ప్రతినెల 5వ తేదీ నుండి 20వ తేదీ వరకు బియ్యం పంపిణీ చేయాల్సి ఉన్న కొంతమంది డీలర్లు ఐదు నుండి వారం రోజులు మాత్రమే పంపిణీ చేస్తున్నారని లబ్ధిదారులు పేర్కొంటున్నారు. ప్రతి నెల రేషన్ షాపులకు వచ్చిన కోటా ఎంత? వినియోగదారులు తీసుకున్నవి ఎన్ని? మిగిలిన కూడా ఎంత? అనే లెక్కలు తెలుస్తున్నాయి. కానీ పౌరసరఫరాల శాఖ అధికారులు మాత్రం షాపులను తనిఖీ చేయడం లేదు. పంపిణీ అయిన కోటా కన్న పోను మిగిలిన కోటాకు మించి షాపులోనే ఉంటున్న అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆరోపణలున్నాయి. దీంతో రేషన్ బియ్యం దందాలో డీలర్లు భారీ లాభాలు గడిస్తున్నారు. అధికారులు తనిఖీలు చేయకపోవడం కారణంగానే రేషన్ బియ్యం పక్కదారి పడుతుందని, రేషన్ డీలర్లు ఆడింది ఆట-పాడింది పాటగా సాగుతుందని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి జరుగుతున్న ఈ అక్రమాలను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

### ఆరేళ్లుగా ఇస్తలేరు -మామిడి లాజరు(సింగారెడ్డిపాలెం)

మా అమ్మ మామిడి లక్ష్మినరసమ్మ చనిపోయి ఆరేళ్ళు అయింది. చనిపోయిన నాటనుండి ఇప్పటి వరకు ఒక్క నెల కూడా మా అమ్మ పేరున బియ్యం ఇవ్వలేదు. కానీ మా ముందే మా అమ్మకి రావల్సిన బియ్యం కూడా కలిపి జోకిన తర్వాత 6 కేజీలు తీసి మాకు ఇస్తారు. ఇదేమిటని అడిగితే మీ అమ్మ చనిపోయిందిగా ఆమె పేరున ఎలా వస్తాయి అంటున్నారు. ఆన్లైన్లో ప్రతి నెల మా పేరున యూనిట్ వస్తుంది.

### పెళ్లైందని ఇస్తలేరు -

మా కూతురు వివాహం లో జరిగింది. అప్పటి నుండి మా కూతురి పేరున బియ్యం ఇవ్వడం లేదు. ఇదేమిటని అడిగితే పెళ్ళైందని ఆమె పేరున రావని చెప్తున్నారు. కొత్త రేషన్ కార్డులు రావడం లేదు, అసలు పేరు లేకుండా ఎందుకు అని అంతే ఉంచుతున్నాం.

## డ్వాక్రా సంఘాలపై కూటమి ప్రభుత్వాన్ని చర్యలు కోరుతూ గోడపత్రిక కలకలం




నిజం న్యూస్ బ్యూరో (కాకినాడ జిల్లా) సెప్టెంబర్ 22: డ్వాక్రా సంఘాల విషయంలో గత ప్రభుత్వంలో జరిగిన భారీ అవినీతిపై ఉమ్మడి కూటమి ప్రభుత్వాన్ని చర్యలు చేపట్టాలని కోరుతూ వెలసిన గోడపత్రిక పెదపూడి మండలంలో కలకలం రేపుతోంది. కాకినాడ జిల్లా, పెదపూడి మండలంలో డ్వాక్రా సంఘాల విషయంలో భారీ అవినీతి జరిగిందని గుర్తు తెలియని వ్యక్తులు గోడపత్రికను కరకుదురు గ్రామ పంచాయతీ పరిధిలో గోడలపై అంటించారు. పెదపూడి మండలంలో మండల మహిళా సమాక్య అధికారులు గత ప్రభుత్వంలో చేసిన అవినీతిపై ఉమ్మడి కూటమి ప్రభుత్వం సమగ్ర దర్యాప్తు చేపట్టి తగు చర్యలు తీసుకోవాలని ఆ పత్రికలో పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో మండలంలో డ్వాక్రా యానిమెటర్ల భారీ వసూళ్లు, గత ప్రభుత్వంలో ఏపియం గా పనిచేసిన చినబాబు అవినీతిపై దర్యాప్తు చేపట్టాలని పత్రికలో కోరటం విశేషం. కోళ్ల యూనిట్ ల పేరుతో ప్రజల నుండి వేలల్లో వసూలు చేసిన సొమ్ములను వెనక్కు చెల్లించాలని, అసలు సూత్రదారులపై చర్యలు లేకపోవడం దారుణమని ఆ పత్రికలో పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో అవినీతికి పాల్పడిన వారిపై కూటమి ప్రభుత్వం తగు చర్యలు గైకోనాలని గోడ పత్రికలో వివరించారు.

## ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడమే సొసైటీ లక్ష్యం: అధ్యక్షులు పంపాపతి




ఆదోని సెప్టెంబర్ 22 (నిజం చెబుతాం) ఆదివారం శ్రీ జీహెశ్వర మ్యూచువల్లి కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ యొక్క 25వ వార్షికోత్స సాధారణ సమావేశం విశ్వహిందూ పరిషత్ మీటింగ్ హాలు నందు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షులు పంపాపతి మాట్లాడుతూ మార్చి 31 నాటికి సొసైటీ నికర లాభం 4.63 లక్షలు కాగా మార్చి 24 నాటికి 6.04 లక్షలు గా నిర్ధారించబడినదని భవిష్యత్తులో సొసైటీ మరింత ఎక్కువ లాభాలు ఆర్జించాలని ఆశిస్తున్నామన్నారు సొసైటీ మంజూరు చేసే రుణాలలో 99% స్థిరాస్తులను తాకట్టు పెట్టుకుని ఇచ్చినవే ఎటువంటి పరిస్థితులలోనూ సొసైటీకి నష్టము వాటిల్లదని సొసైటీ అధ్యక్షుడైనటువంటి కొంగే పంపాపతి తెలియజేశారు పాలకవర్గం సభ్యులు నిరంతర పర్యవేక్షణ మరియు సిబ్బంది అంకుటిత దీక్షతో ఉన్నారని మరియు సొసైటీ అభివృద్ధి సుస్థిరత ఇవన్నీ ఖాతాదారుల మీదనే ఆధార ఆధారపడి ఉంటాయని ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి మలేకర్ మహాదేవ్ తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు ఈరన్న రావు, అశోక్ కుమార్, కృష్ణ రావు, శ్రీహరి, శ్రీనివాస్, లంబాడే నాగరాజ్ తది తరులు పాల్గొన్నారు.

## ఫ్రీ ఫ్లెక్స్ సిటీ అమలులో కాకినాడ కార్పొరేషన్ విఫలం






నిజం న్యూస్ బ్యూరో (కాకినాడ జిల్లా) సెప్టెంబర్ 22 :రెండు నెలల క్రిందట జిల్లా కలెక్టర్ నగర పాలక సంస్థ స్పెషల్ ఆఫీసర్ సగిలి షాన్మోహన్ జిల్లా కేంద్రాన్ని ఫ్లెక్స్ ఫ్రీ రోడ్స్ గా చేయాలని ఆదేశాలు ఇచ్చినప్పటికీ కాకినాడ నగరంలో ప్రతి చోట రాజకీయ వ్యాపార, వ్యక్తిగత ఫ్లెక్సీలు బోర్డులు నిత్యకృత్యం కావడం జరుగుతున్నదని పౌర సంక్షేమ సంఘం నిరసన వ్యక్తం చేసింది. కాకినాడలో టుటౌన్ నుండి జగన్నాధపురం మెయిన్ రోడ్, సర్పవరం నుండి భానుగుడి వరకు, కోకిల జంక్షన్ నుండి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ వరకు, సినిమా రోడ్ లోనూ ఫ్లెక్స్ ఫ్రీ రోడ్ నిర్వహణ చేయడం లో కార్పొరేషన్ సిటీ ప్లానింగ్ విభాగం పూర్తిగా విఫలమయ్యిందన్నారు.

అధికార పార్టీ ఫ్లెక్సీ లతో బాటుగా, వ్యాపార, వాణిజ్య వ్యక్తిగత ఫ్లెక్సీ లు ఇష్టానుసారంగా స్ట్రీట్ లైటింగ్ స్తంభాల కు కార్నర్ జంక్షన్లకు బ్రిడ్జీలపైన నెలకొల్పడం షరా మామూలుగా వుందన్నారు. రూల్స్ అతిక్రమించిన వారిపై జరిమానాలు విధించి, కేసులు నమోదు చేసే ప్రక్రియ లేక పోవడం వలన కలెక్టర్ ఉత్తర్వులను కార్పోరేషన్ అధికారులు, ఉద్యోగులతో బాటుగా ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. ఇరువురు ఐ.ఎ.ఎస్ అధికారులు స్పెషల్ ఆఫీసర్ గా కమీషనర్ గా వున్నప్పటికీ స్మార్ట్ సిటీ ఆకర్షణ కు అవసరమైన ఫ్లెక్స్ ఫ్రీ రోడ్స్ నిర్వహణ, కాగితాలకు మాత్రమే పరిమితం కావడం తగదన్నారు. ఫ్రీ ఫ్లెక్స్ సిటీ నిర్వహణ పై రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, వ్యాపార, వర్తక, వాణిజ్య, ఉద్యోగ సంఘాలతో కమీషనర్ సమావేశం నిర్వహించి గైడ్ లైన్స్ విడుదల చేయాలని పౌర సంఘం కన్వీనర్ సామాజిక వేత్త దూసర్ల పూడి రమణరాజు కోరారు.

## మండల విద్యాశాఖ అధికారులకు వృత్యంతర శిక్షణ ఇవ్వాలి



డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ కు ఎంఈవో 1 అసోసియేషన్ విజ్ఞప్తి

పార్వతీపురం సెప్టెంబరు 22(నిజం చెపుతాం ప్రతినిధి) : మండల విద్యాశాఖ అధికారులకు ఆన్లైన్ సాంకేతిక అంశాలపై అవగాహన కల్పించేందుకు వృత్యంతర శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించాలని ఎంఈఓ 1 అసోసియేషన్ ఏపీ రాష్ట్ర అధ్యక్షులు సామల సింహాచలం కోరారు.

ఈ మేరకు పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ వి విజయ్ రామరాజుకు ఆదివారం లేఖ ద్వారా ప్రాతినిధ్యం చేశారు.పాఠశాలల పర్యవేక్షణతో పాటు పాఠశాల కార్యక్రమాలు, విద్యా పథకాలకు సంబంధించిన సమాచారాన్ని వివిధ రకాల యాప్స్ ద్వారా, ఆన్లైన్ ద్వారా ఎప్పటికప్పుడు జిల్లా విద్యాశాఖ వారికి, విద్యాశాఖ ఉన్నతాధికారులకు అంద చేయాల్సి ఉంటుందన్నారు. (ఉదాహరణకు యు డైస్ ప్లస్, ఫేషియల్ అటెండెన్స్, స్కూల్ కాంప్లెక్స్ రీ ఆర్గనైజేషన్ మ్యాపింగ్, సమగ్ర శిక్ష ద్వారా ఇస్తున్న సాంకేతిక అంశాలు, శాఖాపరమైన అంశాలు ) ఈ నేపథ్యంలో వివిధ రకాల సమాచారాన్ని ఆన్లైన్లో పంపించేందుకు కొన్ని సాంకేతికపరమైనటువంటి అంశాల మీద ఎంఈఓ లకు సమగ్రమైన అవగాహన లేకపోవడంతో ఇబ్బందికరంగా ఉందన్నారు. కావున రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న ఎంఈఓ లకు సాంకేతిక అంశాలపై అవగాహన కల్పించేందుకు శిక్షణ ఇచ్చినట్లయితే ఉపయోగకరంగా ఉంటుందని, తద్వారా సమాచారాన్ని మరింత ఖచ్చితంగా, త్వరితగతిన అందజేసేందుకు అవకాశం ఉంటుందన్నారు.

కనుక విద్యాశాఖ పరంగా కనీసం రెండు రోజులపాటు ఓరియంటేషన్ శిక్షణా కార్యక్రమాన్ని ప్రతి జిల్లా కేంద్రంలో నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని డిఎస్ఈ ని కోరినట్లు రాష్ట్ర అధ్యక్షులు సామల సింహాచలం పేర్కొన్నారు.

## జిల్లాను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి




పార్వతీపురం, సెప్టెంబర్ 22(నిజం చెపుతాం ప్రతినిధి) : పార్వతీపురం మన్యం జిల్లాను ఆదర్శవంతంగా నిలపాలి. ఈనెల 17న ప్రారంభించిన స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం జిల్లాలో విజయవంతంగా సాగుతోంది. జిల్లా అధికారులు

ఇంటింటికీ వెళ్లి అవగాహన కార్యక్రమాలు, ప్రతీ ఒక్కరు ఒక మొక్క నాటటం, మానవ హారాలు,సామూహిక పరిశుభ్రత కార్యక్రమాలు, స్వచ్ఛతా సమావేశాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారు. జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ జిల్లా అంతటా పర్యటిస్తూ స్వచ్ఛతా హీ సేవపై అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు ఇస్తున్నారు. గ్రామాల్లో మురుగునీటి కాలువల శుభ్రత, ప్లాస్టిక్ వాడకం వలన జరిగే అనర్ధాలు,బహిరంగ మలమూత్ర విసర్జనపై ప్రజల్లో అవగాహన కల్పించి స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో ప్రతీ ఒక్కరిని భాగ్యస్వాములను చేస్తున్నారు. శ్రమదానాలు నిర్వహించి ప్రతి ప్రాంతాన్ని శుభ్రపరిచి ప్రజలందరికీ ఆరోగ్యాన్ని ప్రసాదించాలని స్వచ్ఛ ప్రతిజ్ఞ నిర్వహిస్తున్నారు.

ప్లాస్టిక్ సంచులు ఉపయోగించడం వలన జరిగే అనారోగ్య సమస్యలు,వ్యర్ధ పదార్ధాలను రోడ్లపై పడేయడం వల్ల ఏర్పడే ప్రమాదాలను వివరించారు.

ఆదివారం స్వచ్ఛతా హీ సేవ ఆరవ రోజు కార్యక్రమంలో భాగంగా సాలూరు నియోజకవర్గం, పురపాలక సంఘం పరిధిలోని కార్యక్రమాలను నిర్వహించారు.

సాలూరు పురపాలక సంఘం పరిధిలోని కర్రి వీధి 12వ వార్డు నుండి శిశిర మాట్లాడుతూ మున్సిపల్ సిబ్బంది రోజూ ప్రతీ వార్డులోకి వచ్చి చెత్తను తీసుకువెళ్తున్నారని, కాలువలు శుభ్రపరుస్తున్నారని అన్నారు. సిబ్బంది దోమల మందు పిచికారి చేయడం వల్ల ఇప్పుడు దోమల బెడద బాగా తగ్గిందని అన్నారు. అధికారులు, సిబ్బంది అందరూ కలుపుగోలుగా ఉంటారని ఏమైనా సమస్య వస్తే తక్షణమే స్పందిస్తారని ఆమె తెలిపారు. అధికారులు ప్రతీ ఇంటికి వచ్చి అందరూ శుభ్రత పాటించాలని, మీ ఇంట్లో ఉండే చెత్తను రోడ్లపైన పారేయకుండా, సిబ్బంది వచ్చినప్పుడు వారికి అందచేయాలనీ చెప్పారని పేర్కొన్నారు.

## డాక్టర్ ఉమామహేశ్వరావు పై దాడి చేసిన ఎమ్మెల్యే పైన చర్యలు తీసుకోవాలి...సిఐటియు డిమాండ్

నిజం న్యూస్ బ్యూరో (కాకినాడ జిల్లా) సెప్టెంబర్ 22 : కాకినాడలో రంగరాయ మెడికల్ కాలేజీ స్పోర్ట్స్ వైస్ చైర్మన్ డాక్టర్ ఉమా మహేశ్వర రావు పై దాడి చేసిన రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ పైన చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మనోహర్, శ్రీనివాస్ లు, రెడ్డి జిల్లా కోశాధికారి లక్ష్మీదేవి ఓ సంయుక్త ప్రకటనలో డిమాండ్ చేశారు. ముఖ్యంగా గ్రౌండ్లో వాలీబాల్ ఆట ఆడుకునేందుకు పరిమిషన్ ఇవ్వలేదనే కారణ%శీ% పేరుతో ఎంఎల్ఏ పంతం నాన్నాజీ వారి అనుచరులు దుర్మార్గంగా దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. పర్మిషన్ ప్రిన్సిపల్ తో తీసుకొని చేసుకోవడానికి ఎలాంటి అభ్యంతరం లేదని తెలియజేసిన హెచ్వోడి పైన దాడి చేయడం దారుణం అని తెలిపారు. ప్రజా ప్రతినిధులుగా ఉండి ప్రత్యక్ష దాడికి పాల్పడం సరైనది కాదని వారు పేర్కొన్నారు. వీటి పైన విచారణ చేసి బాధ్యులపై కఠినంగా శిక్షించి, డాక్టర్స్ పై దాడులు జరగకుండా వారు చూడాలని కోరారు. ప్రాణాలు పోసే డాక్టర్లను బెదిరించడం దాడి చేయడం బెంగాల్లో డాక్టర్ ను చంపేయడం ఇట్లాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని వారు కోరారు. ప్రజా సమస్యలు పరిష్కరించాల్సిన ప్రజాప్రతినిదులే ప్రజల పైన, విద్యార్థుల పైన, ఉద్యోగులపైన దాడి చేయడం అత్యంత దుర్మార్గ చర్య అని తెలిపారు.





## ఎక్కడ చూసినా చెత్తకుప్పలే..!

ఏలూరు సెప్టెంబర్ 22 ( నిజం పత్రిక ప్రతినిధి)

ఏలూరు నగరంలో ఎక్కడ చూసినా చెత్త కుప్పలు దర్శనమిస్తున్నాయి. ఇటీవల కురుస్తున్న వర్షాలు, వరదల కారణంగా పారిశుద్ధ్య వాహనాలు, కార్మికులు రాకపోవడంతో పారిశుద్ధ్య నిల్వలు పెరిగిపోయి ఏ వీధిలో చూసినా డ్రైనేజీలో తీసిన వ్యర్థాలు కుప్పలుగా రోడ్లపై దర్శనమిస్తున్నాయి. నగరపాలక సంస్థ 15వ డివిజన్ మండల పరిషత్ పాఠశాల వద్ద చెత్త కుప్పలుగా పేరుకుపోయింది. 18 వ డివిజన్ గొల్లయి గూడెం రాజీవ్ గృహకల్ప కాలనీలో డ్రైనేజీలలో తీసిన పూడిక రోజుల తరబడి తరలించకపోవడంతో దుర్వాసన వెలువడితోంది. దోమలు విధులు నుంచి కాలనీ ప్రజలు జ్వరాల బారిన పడుతున్నారు. ఇంటింటికి తిరిగి చెత్త సేకరించే వాహనాలు రావడం లేదని కాలనీ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇళ్లల్లో చెత్త పేరుకుపోయి గృహస్తులు వీధుల్లో పడేస్తుండడంతో దుర్గంధం వెలువడుతోంది. చెత్తకుప్పల్లో కుక్కలు పందులు చేరి పరిస్థితిని మరింత జటిలం చేస్తున్నాయి. కాలువల్లో తీసిన కూడికను తొలగించకపోవడంతో మురుగు అక్కడే నిలిచిపోతుంది. నగరపాలక సంస్థ హెల్త్ విభాగం అధికారులు చర్యలు తీసుకొని చెత్త నిలువలు లేకుండా చూడాలని కాలనీవాసులు కోరుతున్నారు.

## అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా మారిన పురాతన గ్రామచావిడి



గంగ పుత్రులకు చేపల విక్రయాలకు కేటాయించాలి

ఆదోని. సెప్టెంబర్ 22 (నిజం చెబుతాం) పట్టణం నడి బొడ్డులో ఉన్న ప్రభుత్వ మాత శిశు ఆసుపత్రికి కి ఎదురుగా ఉన్న పురాతనమైన గ్రామచావిడి భవనం ఉన్నది అందులో అసాంఘిక కార్యకలాపాలు విచ్చలవిడిగా జరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరుకోవడంతో అందులో కొందరు గంజాయి మద్యం సేవిస్తున్నారని అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని ఆసుపత్రికి కూతవేటు దూరంలో ఇలాంటివి జరగడంవల్ల ఆసుపత్రిలోకి రాత్రి సమయంలో మహిళలు వెళ్లాలంటే భయపడుతున్నారని హాస్పిత్రిలో లో చిన్న పిల్లల్ని ఎత్తుకుపోవడం గాని మహిళలపై అఘాయిత్యాలు గాని గంజాయి మైకంలో హత్యలు గాని జరిగే అవకాశాలు ఎక్కువ ఉన్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు గ్రామచావిడి ఎదురుగనే గంగాపుత్రులైన వాళ్లు తోపుడు బండ్లపై వానకి నానుతూ ఎండకి ఎండుతూ చేపలు అమ్ముకుంటున్నారు వాళ్లకి షాప్ బాడుగ కట్టే స్తోమత లేనందున వాళ్లకి దయచేసి ఆ స్థలం కేటాయిస్తే చేపల అమ్ముకునే వాళ్ళు అక్కడ ఏదో వాళ్ళు స్తోమతకు తగ్గట్టు చిన్న డబ్బాలు వేసుకొని అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా చూసుకుంటారు దీనిపై పట్టణం మున్సిపల్ కమిషనర్ దృష్టి పెట్టాలని కోరుకుంటున్నామని గంగపుత్ర సంఘం నాయకులు తెలిపారు

## సంకాడ పంచాయితీ కేంద్రంలో “” ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమం “”



కూటమి మండల నాయకులందరూ హాజరు కావాలని

తెలుగుదేశం అల్లూరి జిల్లా ఇన్చార్జి గిడ్డి ఈశ్వరి

నిజం న్యూస్ గూడెం కొత్త వీధి మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా (సెప్టెంబర్ 22) జీకే వీధి మండల లో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు నా యొక్క నమస్కారాలు, ముఖ్యంగా పార్టీ సభ్యులందరికి తెలియజేయునది ఏమనగా అనగా తేది : 23/09/2024ది సోమవారం ఉదయం 10:30గంటలకు జి. కె. వీది మండలం సంకాడ పంచాయితీ కేంద్రంలో “” ఇది మంచి ప్రభుత్వం “” కార్యక్రమంలో భాగంగా ప్రజావేదిక కార్యక్రమం జరుపబడును. ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిధిగా మన పాడేరు నియోజకవర్గం ఇంచార్జి శ్రీమతి గిడ్డి ఈశ్వరి హాజరు అవుతున్నారు. కావున ఈ కార్యక్రమనికి పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, క్లస్టర్ ఇంచార్జులు, యూనిట్ ఇంచార్జులు, బూతుకన్వీనర్లు,మాజీ, ప్రెజంట్ సర్పంచులు, మాజీ, ప్రెజంట్ ఎంపిటిసిలు, అందరుకూడా హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలనీ కోరుచున్నాను. ,, అలాగే మండల కేంద్ర బిజెపి జనసేన ముఖ్య నాయకులు కూడా హాజరు కాగలరని జి కే వీధి మండల అధ్యక్షుడు ముక్కలి రమేష్. తెలియజేశారు.

## తాళ్లపాలెంలో ఆలూరు అమ్మ తల్లి పోతురాజు తిరునాళ్ల మహోత్సవం





గుంటూరు జిల్లా,పొన్నూరు మండలం తాళ్లపాలెం గ్రామంలో వేంచేసి ఉన్న ఆలూరు అమ్మ తల్లి పోతురాజు తిరునాళ్ల మహోత్సవం ఆదివారం భక్తిశ్రద్ధలతో జరిగింది. ఉదయాన్నే అమ్మవారిని వేదమంత్రాలతో అలంకరించి పూజలు నిర్వహించారు. అనంతరం తిరునాళ్ల మహోత్సవం ప్రారంభించారు. వివిధ గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొ ని అమ్మవారి గుడి చుట్టూ ప్రదక్షణలు చేసి నైవేద్యాలు సమర్పించి పూజల అనంతరం మొక్కులు తీర్చుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## గత వైస్సార్ ప్రభుత్వ హయాంలో తిరుమల తిరుపతి దేవస్థానం ప్రసాదంలో జంతువుల కొవ్వులు వాడరు?



గత వైకాపా ప్రభుత్వ హయంలో చేసిన దారుణాలు అన్ని ఇన్ని కావు అటువంటి అనేక దారుణాలలో ఒక్కొకటి ఇప్పుడిప్పుడే బయటపడుతున్నాయి.

జనసేన పార్టీ అరకు పార్లమెంట్ ఇన్చార్జి డా..వంపూరు గంగులయ్య .

నిజం న్యూస్ అల్లూరి సీతారామరాజు జిల్లా (సెప్టెంబర్ 22) గత వైకాపా ప్రభుత్వ హయంలో చేసిన దారుణాలు అన్ని ఇన్ని కావు అటువంటి అనేక దారుణాలలో ఒక్కొకటి ఇప్పుడిప్పుడే బయటపడుతున్నాయి. హిందూ దేవతా మూర్తుల విగ్రహాల విధ్వంసం,అంతర్వేది రథం దగ్ధం, అన్యమతస్తులకు టీటీడీ పాలకవర్గ పదవులు కేటాయింపులు, వీఐపీ దర్శనాలు పేరుతో ఆ పార్టీ నాయకులు చేసిన దారుణాలు అనేకం వున్నాయి అవన్నీ ఇప్పుడు బయట పడుతుంటే దేశం మొత్తం హైందవ సమాజం నివ్వెరపోతుంది. పాడేరు నియోజకవర్గ వైకాపా నాయకులు మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి వాదన మరీ విచిత్రంగా ఉంది. ఎవరు రాజకీయాలకు హైందవ సమాజం నమ్మకాలను ఆచారాలను అపవిత్రం చేశారు.హిందువుల విశ్వాసాలను ఎవరి స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం హైందవ మత విశ్వాసాలను వారి భక్తిని అవహేళన చేసేలా పాలన చేశారు. ఎవరు హైందవ ప్రజల విశ్వాసానికి నమ్మకానికి మారుపేరైన తిరుమల తిరుపతి దేవస్థానం ప్రసాదంలో జంతువుల కొవ్వులు వాడరు? దేవస్థానానికి నెయ్యి సప్లై చేసే సంస్థలను కాదని రివర్స్ టెండరింగ్ విధానానికి తెరతీసింది అప్పటి మీ ప్రభుత్వం కాద? అసలు తిరుమల తిరుపతి దేవస్థానం దర్శనం చేసుకోవాలంటే ముందుగా డిక్లరేషన్ నోట్ పై సంతకం పెట్టాలి. ఈ డిక్లారేసన్ నోట్ ఎందుకు మీకు తెలియదా? మీ అధినేత ఆ సంతకం ఎందుకు చేయలేదో మీరు ప్రశ్నించగలారా? ఆ విషయాన్ని అవమానంగా భావించిన జగన్ మోహన్ రెడ్డి అసలు డిక్లరేషన్ విధానమే రద్దు చేయించిన విషయం వాస్తవం కాద? మన ప్రాంతం నుంచి కూడా తిరమలేషుడికి అనేక మంది భక్తులు వున్నారు వారి విశ్వాసాన్ని మీరు అవహేళన చేస్తున్నట్టు భావించాల్సి ఉంటుంది. జనసేన పార్టీ నాయకులుగా మేము అన్ని మతాల ప్రజల విశ్వాసాలను గౌరవిస్తాం. కానీ నిరంకుశ విధానాలతో వేరే మతాల ప్రజల విశ్వాసాలను ఆచారాలను అగౌరపరచము .కచ్చితంగా వైకాపా ఈ విషయంలో తీవ్రమైన అపచారానికి ఒడిగట్టిన మాట వాస్తవం. గిరిజన ప్రాంతాల ప్రజలకు కూడా వాస్తవాలను కప్పిపుచ్చే ప్రయత్నాలు ఎన్ని చేసినా అధి సాధ్యం కాదు.రానున్న ఎన్నికల సమయానికి వైకాపా ఒక అంతర్దానమైన రాజకీయ పార్టీ గానే ప్రజలు గుర్తుంచుకుంటారు. ఇది వాస్తవం. ప్రస్తుతం గిరిజన ప్రజలు ఆ పార్టీ ప్రజాప్రతినిధులు ఒక అంశం గుర్తుపెట్టుకోవాలి వైకాపా మునిగిపోయే నావ లాంటిదని వైకాపా నమ్ముకుని సుదీర్ఘ రాజకీయ భవిష్యత్,గిరిజన ప్రాంతాల అభివృద్ధి ఆశించడం కంటే గిరిజాభివృద్ధిపై సుదీర్ఘ లక్ష్యాలు గలా పార్టీలను ఆశ్రయించడమే మేలని జనసేన పార్టీ అరకు పార్లమెంట్ ఇన్చార్జి డా..వంపూరు గంగులయ్య . అన్నారు.

## ఉపాధ్యాయులను కలుసుకున్న పూర్వ విద్యార్థి రమేశ్




2005 06 పదవ తరగతి బ్యాచ్కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో 2003 04 పదవ తరగతి బ్యాచ్కు చెందిన విద్యార్థి రమేశ్ తమకు చదువు సంస్కార నేర్పిన ఉపాధ్యాయులను ఆదివారం కలుసుకున్నారు. తాను పదవ తరగతి పూర్తిచేసుకున్న తర్వాత కొందరు ఉపాధ్యాయులను మధ్యలో కలిసిన మరికొందరు ఉపాధ్యాయులను దాదాపు 20 ఏండ్ల తర్వాత కలుసుకోవడంతో పూర్వ విద్యార్థి రమేశ్ ఆనందం వ్యక్తం చేశారు.తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు నా వెంటనే ఉంచుకుంటానని అన్నారు.

ఎం.రమేశ్ గాగిరెడ్డిపల్లి, చిగురుమామిడి కరీంనగర్ సెల్ 9963679784

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# ఏచూరికి నివాళులర్పించిన వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి



(నిజం న్యూస్) వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 22 వనపర్తి జిల్లా కేంద్రం దాచలక్ష్మయ్య ఫంక్షన్ హాలులో ఆదివారం నిర్వహించిన కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మార్కిస్టు) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సంస్మరణ సభ కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంచెలంచెలుగా ఎదిగి, సీపీఎం ప్రధాన కార్యదర్శి అయ్యారనీ 1985లో భారత కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీలో,1988లో కేంద్ర కార్యవర్గంలో,1999లో పొలిట్ బ్యూరోలో ఏచూరికి చోటు దక్కడం ఆయన నిబద్ధతకు నిదర్శనం అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ డీలర్ల సమస్యలపై ఎమ్మెల్యే మెగా రెడ్డికి వినతి పత్రం

**- వనపర్తి జిల్లా రేషన్ డీలర్ల అధ్యక్షుడు బచ్చు రాము.**



(నిజం న్యూస్) వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 22ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చినటువంటి వాగ్దానాలను రేషన్ డీలర్ల కనీస గౌరవ వేతనం 5000 మరియు కింటాలుకు 300 కమిషన్ మరియు తొమ్మిది రకాల నిత్యావసర వస్తువుల పంపిణీకి అదేవిధంగా రేషన్ డీలర్ల అకాల మరణం సంభవిస్తే 20 వేల రూపాయలు దహన సంస్కారాలు నిమిత్తం తక్షణ సహాయము మరియు ఇన్సూరెన్స్ 10 లక్షల రూపాయలు అందించాలని అదేవిధంగా కోవిడ్ కరోనా సమయాల్లో మరణించిన రేషన్ డీలర్లకు ప్రభుత్వము ఎక్స్గ్రేషియా ఇవ్వాలని రేషన్ షాపులకు తక్కువ తూకం బియ్యం బస్తాలను సరఫరా చేస్తున్న బియ్యం బస్తాలను వాపస్ తీసుకోవాలని డీలర్ల సంఘం ఆధ్వర్యంలో పలు సమస్య లను పరిష్కరించాలని ఎమ్మెల్యే వినతి పత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా రేషన్ డీలర్లకు అధ్యక్షుడు బచ్చు రాము డీలర్లు రాఘవేంద్ర ప్రవీణ్ ఆనంద్ మన్యం జనార్ధన్ గోపి తదితరులు పాల్గొన్నారు.

# మేడిగడ్డ తాండకు సీసీ రోడ్డు కొరకు నిధులు మంజూరు చేయండి

**- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి విన్నవిస్తున్న కె.ఎన్.ఆర్ యూవసేన జిల్లా నాయకుడు విజయ్ రాథోడ్.**



కల్వకుర్తి అమనగల్ సెప్టెంబర్ 22 ప్రతినిధి సిద్ధిక్ ( నిజం చెపుతాం ):- అమనగల్ మండలం పరిధిలోని మేడిగడ్డ తాండ గ్రామ పంచాయతీకి నూతన సీసీ రోడ్డు నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి కసిరెడ్డి యూవసేన జిల్లా నాయకుడు విజయ్ రాథోడ్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు నిధులు మంజూరు చేయిస్తానని ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి హామీ ఇచ్చారని కసిరెడ్డి యూవసేన జిల్లా నాయకుడు విజయ్ రాథోడ్ పేర్కొన్నారు.

# మృతుల కుటుంబాలకు రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ తో పాటు పలువురు ఆర్థిక సాయం



కల్వకుర్తి కడ్తాల్ సెప్టెంబర్ 22 ప్రతినిధి సిద్ధిక్ ( నిజం చెపుతాం ):- కడ్తాల్ మండలం పరిధిలోని సాలార్ పూర్ గ్రామానికి చెందిన కుప్పల వెంకటేష్ శనివారం సాయంత్రం అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఆ కుటుంబానికి జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించగా, మాజీ ఎంపిటిసి ప్రియా రమేష్ 3000 వేల రూపాయలు, మాజీ వార్డ్ సభ్యులు బాబా 2000 ఆర్థిక సాయం అందించారు. అలాగే కడ్తాల్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త వరికుప్పల మహేష్ ఆదివారం తెల్లవారుజామున జరిగిన యాక్సిడెంట్ లో మరణించడం జరిగింది. వారి కుటుంబానికి జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5000 రూపాయల ఆర్థిక సాయం అందించగా, గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు. అలాగే మాజీ ఎంపీపీ ఆనంద్ 5000 రూపాయలు, మాజీ సర్పంచ్ లక్ష్మీ నరసింహా రెడ్డి రూ.5000/- రూపాయలు ఆర్థిక సాయం అందించారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ వెంకటేష్,మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, మాజీ ఎంపీపీ సువాలి, పంతు, మాజీ ఎంపీటీసీలు ప్రియా, రమేష్, సాయిలు,నాయకులు అంజాద్, హైదర్, చందు, శంకర్,జగన్, నాగప్ప, గోపాల్, వెంకటేష్, రాజేందర్ కుమార్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

**- మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి**



(నిజం న్యూస్) వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 22ప్రజాసమస్యలపై పోరాడే నాయకులే ప్రజాదరణ పొందుతారు.స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉందాం. సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాజీ మంత్రి నియోజకవర్గ బి.ఆర్.ఎస్ నాయకుల, ప్రజాప్రతినిధుల ఆత్మీయసమ్మేళనం నిరంజన్ రెడ్డి అధ్యక్షతన వారి స్వగృహంలో జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యనాయకులకు పలుసూచనలు చేస్తూ నాయకులు స్థానికంగా ప్రజలకు అందుబాటులో ఉండాలని పిలుపునిచ్చారు. కార్యదక్షత,అనుభవం లేని ప్రభుత్వం నేడు పరిపాలనలో ఉందని అన్నారు.కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఒక్కటి నెరవేర్చలేదని 60 లక్షల మంది రైతులు రుణాలు తీసుకుంటే 40 లక్షల మంది మాత్రమే రైతులు రుణాలు తీసుకున్నట్లు ప్రభుత్వం ప్రకటించి రైతు రుణమాఫీకి క్యాబినెట్లో 27 లక్షల కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించి కేవలం 17 లక్షల కోట్లు మంజూరు చేసింది అని దుయ్యబట్టారు. రైతు బంధు, కౌలు రైతులకు రైతు బంధు యాసంగి, వానాకాలం పంట కాలం ముగుస్తున్న నేటికీ ఇవ్వకుండా రైతులను నట్టేట ముంచారు అని అన్నారు. కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం, కె.సి.ఆర్ కిట్టు, అమ్మ ఒడి, మహిళలకు 2500, నిరుద్యోగభృతి, వంటి ముఖ్యమైన హామీలకు మంగళం పాడింది అని ఇట్టి విషయాలను ప్రజలోకి తీసుకెళ్ళి కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలను వివరించాలని అన్నారు. ఆశ్రిత పక్షపాతం పాటిస్తూ అనుయాయులకు పెద్ద పీట వేస్తున్నారని 9 నెలల కాలములో ఒక్క కొత్త జి.ఓ ఇవ్వకుండా ప్రగల్భాలు పలుకుతున్నారని అన్నారు. ప్రతిపక్ష పాత్ర సమర్థవంతంగా పోషించి మన హయాములో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వ హనీమూన్ పిరియడ్ ముగిసిందని ప్రజల సమస్యలపై ఎక్కడికక్కడ నిలదీయాలని పిలుపునిచ్చారు. నాయకులు వ్యక్తిగత విమర్శలకు తావు ఇవ్వకుండా విధానాలపై మాట్లాడి ప్రజల మన్ననలు పొందాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు గట్టు యాదవ్, బి.లక్షమయ్య, సర్దార్ ఖాన్, మీడియా కన్వీనర్ నంది మల్ల. అశోక్, పార్టీ ప్రధాన కార్యదర్శి గంధం.పరంజ్యోతి, మాజీ ఎం.పి.పిలు కృష్ణనాయక్, పృథ్వీరాజ్, సంద్యతిరుపతయ్య, జడ్ పీ టీ సి లు రఘుపతి రెడ్డి,పద్మవెంకటేశ్,మాజీమార్కు ఫెడ్ డైరెక్టర్ విజయ్ కుమార్,సింగిల్ విండో అధ్యక్షులు రఘువర్ధన్ రెడ్డి,జగన్నాథం నాయుడు, మున్సిపల్ చైర్మన్ కరుణశ్రీ సాయికుమార్,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపిని బలోపేతం చేసే దిశగా సభ్యత్వ నమోదు కార్యక్రమం

**-మెంటపల్లి పురుషోత్తం రెడ్డ**



(నిజం న్యూస్) వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 22 రాష్ట్ర పార్టీ ఆదేశానుసారం జిల్లా పార్టీ సూచనల మేరకు వనపర్తి మండల పార్టీ అధ్యక్షుడు సండా వెంకటేష్ గారి ఆధ్వర్యంలో శక్తి కేంద్ర ఇన్చార్జి మెంటేతిరుమల్లయ్య గారు సమన్వయంతో నాచనహల్లి గ్రామం మరియు క్రిష్ణగిరి గ్రామాల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మెంటపల్లి పురుషోత్తం రెడ్డి రాష్ట్ర సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు బిజెపి నాయకులు హాజరు కావడం జరిగింది ఈ సందర్భంగా ఈ సందర్భంగా పురుషోత్తం రెడ్డి గారు మాట్లాడుతూ బిజెపి పట్ల యువకుల్లో రైతుల్లో మహిళల్లో స్వచ్ఛందంగా స్పందన వచ్చిందని ఈ స్పందన సభ్యత్వ రూపంలో నమోదు చేసి రాష్ట్రంలో వనపర్తి మండలం వనపర్తి నియోజకవర్గం వనపర్తి జిల్లాను అడ్రస్ స్థానంలో నిలవాలని కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించడం జరిగింది అదేవిధంగా రేపు రాబోయే స్థానిక ప్రభుత్వ ఎన్నికల్లో వార్డ్ మెంబర్ నుంచి జిల్లా పరిషత్ వరకు అన్ని స్థానాలను బిజెపి కైవసం చేసుకోవడానికి అనుకూలంగా ఉందని దీనికి ముఖ్య కారణం రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ చెప్పినటువంటి హామీలను నెరవేర్చకపోవడం కాంగ్రెస్ పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని గతంలో టిఆర్ఎస్ పార్టీ ని ప్రజలు ఇప్పుడు విశ్వసించే పరిస్థితిలో లేరని కావున ఏకైక పార్టీ ప్రజాపక్షంగా బిజెపి పార్టీ ముందు వరుసలో ఉందని అందువలన ఈ యొక్క సదవకాశాన్ని కార్యకర్తలు సద్వినియోగం చేసుకోవాలని తెలియడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాచనేల్లి అంజయ్య నాయుడు భూత అధ్యక్షుడు, గ్రామ బిజెపి కార్యకర్తలు శివ , సురేష్ వెంకటేశు ,నరేష్ మరియు సవాయిగూడెం జగదీష్ మొదలైన వారు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ మాయం చేసిన హాస్పిటల్ పై అధికారులు చర్యలు తీసుకునేనా?

**- ఉచిత క్యాంపుల పేరుతో అమాయక ప్రజలకు గాలం**

**- మేఘ శ్రీ హాస్పిటల్ పై ఆరోగ్యశాఖ అధికారులు దృష్టి సారించాలి**




బోనకల్,సెప్టెంబర్ 22, నిజం చెపుతా%శీ%:సీఎంఆర్ఎఫ్ పేరిట పేదల వైద్య కోసం అందాల్సిన చెక్కులను ట్రీట్మెంట్ చేయకుండానే సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఓ హాస్పటల్ నిర్వాహకుడు,ప్రముఖ దినపత్రిక విలేఖరిగా పని చేస్తూ కొంతమంది వ్యక్తులతో కుమ్మక్కై ప్రభుత్వ సొమ్మును లక్షల్లో కాజేసినట్లు బయటపడ్డ విషయం తెలిసిందే.వివరాల్లోకి వెళ్తే బోనకల్ మండల కేంద్రంగా గత కొన్ని సంవత్సరాలుగా నడుస్తున్న మేఘ శ్రీ హాస్పిటల్ ఇటీవలే పేదలకు అందాల్సిన చెక్కులను ట్రీట్మెంట్ చేయకుండానే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కాజేసినట్లు సిఐడి అధికారులు తమ దర్యాప్తులో వెల్లడించడం జరిగింది.ఆగస్టు 25వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాజేసిన ప్రైవేట్ హాస్పిటల్స్ యొక్క లిస్టును కూడా సిఐడి విడుదల చేయడం కూడా జరిగింది,అందులో మండల కేంద్రంలో ఖమ్మం సెంటర్లో నడపబడుచున్న మేఘశ్రీ హాస్పిటల్ పై కూడా కేసు నమోదు చేసినట్లు సిఐడి అధికారులు తెలపడం జరిగింది.సిఐడి అధికారులు కేసు నమోదు చేసి సుమారు నెలరోజులు గడుస్తున్న జిల్లా వైద్యాధికారులు మేఘశ్రీ హాస్పిటల్ పై చర్యలు తీసుకోకపోవడంపై మండల ప్రజలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇదే కాకుండా ఉచిత క్యాంపుల పేరుతో అమాయక ప్రజలకు గాలం వేస్తూ ఉచిత టెస్టు పేరుతో మళ్లీ హాస్పిటల్ కి రావాలంటు పిలిపిస్తూ వారి వద్ద నుంచి వేలకు వేలు ఫీజులు దండుకుంటున్నట్లు వైద్యం కోసం వచ్చేవారు వాపోతున్నారు.

## హాస్పిటల్ లైసెన్స్ రద్దు చేయాలి:మండల ప్రజలు..

మాలాంటి పేద ప్రజలకు ఆసరాగా ఉండాల్సిన పథకాన్ని ప్రైవేటు హాస్పిటల్ యాజమాన్యాలు కాసులకుకక్కుర్త పడి జేబులు నింపుకోవడంపై పలువురు మండల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఇలాంటి హాస్పిటల్స్ పై చట్టపరమైన చర్యలు తీసుకొని ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా హాస్పిటల్స్ లైసెన్స్ రద్దు చేసి తమలాంటి ఎందరో పేద వారికి న్యాయం చేయాలి.

## హాస్పిటల్స్ నిర్వహణకు మార్గదర్శకాలు ఇలా....

ప్రైవేటు ఆస్పత్రుల ఏర్పాటుకు ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలను రూపొందించింది. వైద్యశాఖ నిబంధ నల ప్రకారం ప్రైవేటు ఆస్పత్రి ఏర్పా టుకు తప్పని సరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి. ఇందుకుగాను 5 నుంచి 20 పడకల ఆస్పత్రి ఏర్పాటుకు రూ.750,అదే 50పడకలపై అయితే రూ.7500, ఇంకా వంద పడకల వరకైతే రూ 10 వేలు 101 నుంచి 200 పడకల ఆస్పత్రికి రూ.15000, 200పడక లకు రూ.35000 డీడీ తీసి కట్టాల్సి ఉంటుంది. నిపుణులైన వైద్యులుం డాలి. అన్ని రకాల పరీక్షలకు సంబంధించిన పరికరాలు అందుబాటులో ఉండాలి.ఎంబీబీఎస్ డాక్టర్ల పేరుతో రిజిస్టర్ చేయాలి. కానీ మేఘ శ్రీ హాస్పిటల్ ఇవేమీ పాటించకుండా దర్జాగా మమ్మల్ని ఎవరు ఏమి చేయలేరంటూ హాస్పటల్ యదేచ్ఛగా నడుపుతున్నట్లు తెలుస్తుంది.

# సిపిఎం బోనకల్ గ్రామ నూతన కార్యదర్శిగా ఉప్పర




బోనకల్, సెప్టెంబర్ 22 .నిజం చెపుతాం బోనకల్ సిపిఎం గ్రామ మహాసభ ఆదివారం కామ్రేడ్ సీతారాంఏచూరి ప్రాంగణం నందు తెల్లాకుల శ్రీనివాస్ ఇంటి వద్ద జరిగినది. మహాసభ ప్రారంభ సూచికంగా పార్టీ జెండాను సీనియర్ నాయకులు బిల్లా విశ్వనాథం ఎగరవేశారు.పార్టీ మహా నాయకులకు సభ సంతాపం తెలియజేసి నివాళు లర్పించారు. భూక్య జాలు అధ్యక్షతన జరిగిన మహాసభలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింతలచెరువు కోటేశ్వరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గారెంటీలను చెప్పిన వంద రోజులలో అమలు చేయలేక పోయారని , అర్హులందరికీ రేషన్ కార్డ్స్ ఇవ్వకుండా రుణమాఫీకి కార్డు ప్రామాణికం పెట్టడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు.మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరావు మాట్లాడుతూ కేంద్రం ప్రజల మధ్య మత విద్వేషాలు రెచ్చగొడుతుందని ఇది దేశానికి ప్రమాదమని హితం పలికారు.కార్యదర్శి తెల్లాకుల శ్రీనివాస్ గత మూడు సంవత్సరాల కార్యక్రమాలను చదివి వినిపించారు. అనంతరం మహాసభ నూతనకార్యదర్శిగా ఉప్పర శ్రీను ని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నది. ఈ సభలో మండలకమిటీ సభ్యులు గుగులోతు పంతు,బంధంశ్రీనివాస్, కందికొండ శ్రీనివాస్, పిల్లలమర్రిఅప్పారావు, కిలారుసురేష్, కూచిపూడిమురళి పాల్గొన్నారు.

# జానకి రాములుకి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపిన గణపురం ప్రజలు



(నిజం న్యూస్) వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 22 ఖిల్లా గణపురం మండల కేంద్రం పోలీస్ స్టేషన్లో ఇంటెలిజెన్స్ రిపోర్టర్ గా విధులు నిర్వహిస్తూ స్వచ్ఛంద పదవీ విరమణ పొందిన జానకి రాములుకి ఖిల్లా గణపురం మండలంలోని అన్ని గ్రామాల నుంచి పెద్దలు,రాజకీయ నాయకులు మరియు యువకులు పదవి విరమణలో భాగంగా ఘన స్వాగతం పలికారు. వివిధ గ్రామ నాయకులు మాట్లాడుతూ ఎంతో క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ ఎలాంటి రాజకీయాల బేధా భావాలు లేకుండా, కుల మతాలకు అతీతంగా, మండల గ్రామ ప్రజలతో సన్నిహితంగా మండల శాంతి భద్రతకు ఎంతో సేవ చేశారని తెలియజేశారు.గ్రామ ప్రజలు మండల నాయకులతో విడదీయలేని అవినాభావ సంబంధం ఏర్పరచుకుని తన పదవీ విరమణ చేస్తున్నందుకు ఎంతో బాధాకరమని మండల నాయకులు మాట్లాడారు. జానకి రాములు మాట్లాడుతూ పదవి విరమణ పొందిన కూడా ఎప్పటికీ మీ అందరిలో ఉంటాననీ ఖిల్లా ఘనపురం గ్రామ ప్రజలంతా ఇలాగే కలిసి మెలిసి సంతోషంగా ఉండాలని ప్రతి ఒక్కరు మీవ్యక్తి గత పనులు చేసుకుంటూ సమాజ శ్రేయస్సుకు ఉపయోగపడాలని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల సర్పంచులు, మండల నాయకులు, అన్ని గ్రామాల పెద్దలు, మరియు యువకులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్‌ల సమస్యలను పరిష్కరించాలి..



చర్ల సెప్టెంబర్ 22 (నిజం న్యూస్) జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని సీనియర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు జవ్వాది మురళీకృష్ణ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ సాదారణ సమావేశం జరిగింది. సమావేశంలో జర్నలిస్ట్ లు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ లు దొడ్డా ప్రభుదాస్, కొంగూరి రమణారావు, దొడ్డి హరినాగవర్మ, బొబ్బిలిపాటి కిరణ్, సుతార్ రుషికుమార్, పందిల్లపల్లి వెంకటేశ్వరరావు, కోడిరెక్కల వెంకటేశ్వరావు, ఎం వీరాచారి, బండారి భరణి, శివరాజుల కిషోర్, వినోద్ కుమార్,తోటమల్ల గోపాలరావు, రాధికారాణి, గూబ సురేష్, సునీల్, రాజేష్, శ్రావణ్, అలవాల సతీష్ పాల్గొన్నారు.

# ప్యూరిఫైడ్ వాటర్ తో మెగ్నీషియం లోపం?

**- పుట్టగొడుగుల్లా పుడుతున్న మినరల్ వాటర్ ప్లాంట్స్**

**- కనీస అవగాహన లేకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటం**

**- అధికారుల చర్యలు శూన్యం**



బోనకల్, సెప్టెంబర్ 22. నిజం చెపుతాం:బోనకల్ మండల ప్రజలు పుట్టగొడుగుల పడుతున్న మినరల్ వాటర్ ప్లాంట్స్, కనీస అవగాహన లేకుండా వాటర్ ప్లాంట్స్ నాగుతున్న యజమానులు. దీనికి అనుగుణంగా వచ్చే శరీర మార్పులుమెగ్నీషియం మన నరాల వ్యవస్థ పనితీరుకు,డయాబెటిస్, ఇస్కీమిక్ స్ట్రోక్ నివారణకు అత్యవసరం.ప్రకృతి సిద్ధంగా లభించే నీటిలో 10-20 శాతం మేర మెగ్నీషియం ఉంటుంది. కానీ నేడు వాడుతున్న ప్యూరిఫైడ్ లేదా మినరల్ వాటర్లో అన్ని మినరల్స్ ను తొలగిస్తున్నారని ఇజ్రాయెల్ పరిశోధకులు తెలిపారు. దీంతో నీటి ద్వారా లభించాల్సిన మెగ్నీషియం మనకు అందడం లేదని, మినరల్ వాటర్ మృతజలాల తో సమానమని తాజా నివేదికలో హెచ్చరించారు. కానీ అధికారులు అటువైపున కన్నెత్తి చూడకుండా,కనీస చర్యలు తీసుకోకుండా మామూళ్ల మత్తులో, ప్రజల ప్రాణాలకు ముప్పు ఉన్న, అధికారులు చర్యలు శూన్యమని మండల ప్రజలు వాపోతున్నారు. ఇకనైనా వాటిపై చర్యలు తీసుకోవాలని, ముకుమ్మడిగా వేడుకుంటున్నారు,

# ప్రమాద బారిన పడిన కుటుంబానికి చేబ్రోలు వెంకటేశ్వర్లు పరామర్శ



బోనకల్ ,సెప్టెంబర్ 22. నిజం చెపుతాం: మండల కేంద్రంలోని రావినూతల ఎస్సీ కాలనీ లో శనివారం ప్రమాదానికి గురైన కొత్తపల్లి కిరణ్ సతీమణి కొత్తపల్లి వాణి కుటుంబాన్ని పరామర్శించిన మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు చేబ్రోలు వెంకటేశ్వర్లు. ఈ సందర్భంగా ప్రమాదానికి గురైన కొత్తపల్లి వాణి పూర్తిగా కోలుకోవాలని, వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని తన చికిత్సకు తప్పకుండా సహకరిస్తామని భరోసా ఇచ్చారు. పరామర్శించిన వారిలో సేవాదళ్ మండల అధ్యక్షులు చింతేటి సురేష్ , యూత్ కాంగ్రెస్ దారెల్లి రాకేష్, గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొత్తపల్లి రవి, హేమూన్ తదితర నాయకులు కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## కోవిడ్ సమయంలో లో సేవలందించిన ల్యాబ్ టెక్నిషియన్లకు నిరాశ

ఏటూరునాగారం సెప్టెంబర్22 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో కోవిడ్ విజ్రంబిస్తున్న సమయంలో ప్రభుత్వ హాస్పిటలలో సరిగా సిబ్బంది లేని యడల కోవిడ్ లో ల్యాబ్ టెక్నీషియన్ గా పనిచేయుటకు ఎవ్వరు ముందుకు రాని ఆ పరిస్థితిలో ప్రాణాలను పణంగా పెట్టి కోవిడ్ లో పని చేయుటకు మేము ఉన్నాము అంటూ ముందుకు వచ్చి పని చేశారు.కోవిడ్ వల్ల ఎన్నో వ్యాస ప్రయాసలు ఎదుర్కొంటూ మా కుటుంబాలను ను వదిలి ప్రజలకు అందుబాటులో ఉంటూ ఫస్ట్ వేవ్ మరియు సెకండ్ వేవ్ లో అరకొర జీతానికి చాలిచాలని జీతం తో కొవిడ్ నుండి ఇప్పటి వరకు కూడా సేవాలాందించాము.కోవిడ్ సమయం లో చేసినందుకు గాను గత ప్రభుత్వాం కోవిడ్ లో సేవాలాందించిన వారికీ ప్రభుత్వ నోటిఫికేషన్లో వెయిటేజ్ కల్పిస్తానని అన్నారు. ప్రస్తుత ల్యాబ్ టెక్నీషియన్ గ్రేడ్ 2 నోటిఫికేషన్లో కోవిడ్ లో సేవాలాందించిన వారికీ వెటేజ్ ప్రకటించలేదు. ప్రస్తుత ప్రభుత్వము కోవిడ్ లో సేవాలాందించిన వారిని గుర్తించి వెటేజ్ మర్క్ కలిపించగలరని ప్రభుత్వన్ని కోరుతున్నారు.

## నేడు ప్రజావాణి ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### - జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.



ఏటూరునాగారం(ములుగు) సెప్టెంబర్22 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని కలెక్టరేట్ సమావేశ మందిరం లో నిర్వహించనున్నామని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారం కోసం ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.ఈ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా అధికారులు, 9 మండలాల తహసీల్దార్లు, ఎం పి. డి. ఓ. లు, ఎం.పి. ఓ.లు తప్పకుండా హాజరు కావాల్సిందిగా ఆయన ఆదేశించారు.

## రౌడీ షీటర్ల ప్రవర్తనపై నిరంతరనిఘా...



రామగుండం సెప్టెంబర్ 22, నిజం న్యూస్. పెద్దపల్లి జిల్లా: రామగుండం పారిశ్రామిక కేంద్రంలో... ఆదివారం రోజున, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆకస్మిక తనిఖీలు, నిర్వహించారు. నాలుగు, పోలీసు బృందాల తో తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఇందులో రౌడీ షీటర్ లను ఉదయం 6 గంటల నుండి,8 గంటల మధ్య సమయంలో వారి ఇండ్లలో చెక్ చేయడం జరిగింది.ఇట్టి చెకింగ్ లో రౌడీ షీటర్ గా నమోదు చేయబడిన వారి యొక్క ప్రస్తుత నడవడిక,ప్రవర్తన,వారు చేస్తున్న పనుల గురించి విచారించడం జరిగింది.అదేవిధంగా వారి ఇండ్లను కూడా చెక్ చేయడం జరిగింది. వారి దగ్గర ఏదైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేసే వాటికి సంబంధించిన,కత్తులు,పేలుడు పదార్థాలు, గంజాయి,డ్రగ్స్ మరియు ఇతర వస్తువులు ఏమైనా ఉన్నయాని చెక్ చేయడం జరిగింది. అదేవిధంగా మంచి ప్రవర్తనతో ఉండాలని, ఎలాంటి చట్ట వ్యతిరే కార్యక్రమాల్లో పాల్గొన్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని,అట్టి వారిపై నిరంతరునిగా నిఘా..ఉంటుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గోదావరిఖని,1టౌన్ పీ ఎస్ కు చెందిన సీ ఐ ఇంద్రసేనారెడ్డి,రవీందర్, ఎస్సైలు రమేష్,భూమేష్ మరియు 30 మంది పోలీస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## సింగరేణి వాస్తవ లాభాల వాటాపై,జంగు సైరన్ మోగించిన టీబీజీకేఎస్



రామగుండం సెప్టెంబర్ 22, నిజం న్యూస్. సింగరేణి కార్మికులకు యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వం మోసం చేసిందని న్యాయంగా రావలసిన వాటిపై ఆందోళన కార్యక్రమాలను చేపడుతున్నామని టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి తెలిపారు.ఆదివారం గోదావరిఖని కేంద్ర కార్యాలయంలో..ఆయన మాట్లాడుతూ...సింగరేణి వ్యాప్తంగా 23వ తేదీ నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమాలు,24వ తేదీ ప్రభుత్వ దిష్టిబొమ్మల కార్యక్రమం,25వ తారీకు అన్ని జీఎం ఆఫీసుల ముందు ధర్నా..నిర్వహించి,26వ తేదీ కార్మికుల సంతకాల సేకరణతో ఎమ్మెల్యేలకు లేఖలు పంపాలని ఆయన తెలిపారు.అప్పటివరకు వాస్తవ లాభాల నుండి 33వ శాతం ప్రకటించినట్లయితే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో.. సింగరేణి భవన్ ను ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు మాదాసు రామ్మూర్తి,కేంద్ర కమిటీ నాయకుడు నూనె కొమరయ్య,ఆర్జీ వన్ వైస్ ప్రెసిడెంట్ చల్ల రవీందర్ రెడ్డి తో పాటు,ఇతర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులను ఆదుకోకపోతే స్థిరాస్తి జప్తు...

### - జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.
### - సీనియర్ పౌరుల పోషణ చట్టాన్ని అమలు చేయబడును.



ఏటూరునాగారం(ములుగు) సెప్టెంబర్22 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: నవ మాసాలు మోసి చిన్నప్పటి నుండి వయసు వచ్చేవరకు అల్లారి ముద్దుగా పెంచి చివరికి వివాహం చేసిన అనంతరం తల్లిదండ్రులనుపట్టించుకోకపోవుతున్న యువకులపై సీనియర్ పౌరుల పోషణ చట్టాన్ని అమలుచేయబడునని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.అంతే కాకుండా వారసత్వపు ఆస్తిని అక్రమంగా పట్టా చేసుకుని వ్యవసాయం చేస్తున్న వారిపై 1977 చట్టాన్ని అమలు చేస్తూ కేసులు నమోదు చేయబడునని, కన్న తల్లిదండ్రులను వృద్ధాప్యంలో కొడుకులుపట్టించుకోకపోతున్న ఈ సమయంలో ఈ చట్టాలను అమలు చేయడం జరుగుతున్నదని అన్నారు.కొద్ది రోజుల క్రితం ములుగు మండలం జాకారం గ్రామానికి చెందిన మామిడి శెట్టి చిన్న మల్లయ్య కు ఇద్దరు కుమారులు ఉండగా మల్లయ్య కు సంబంధించిన వ్యవసాయ భూమిని కొడుకుల అక్రమంగా పట్టా చేయించుకుని తల్లిదండ్రులనుపట్టించుకోకపోవడంతో చిన్న మల్లయ్య మండలంలోని రెవెన్యూ అధికారులను సంప్రదించారు. ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, స్థానిక తహసిల్దార్ విజయభాస్కర్ విచారణ జరిపించగా అక్రమం చేసుకోవడం నిర్ధారణ కావడంతో టీఎస్, ( పిఓ టి )1977 యాక్ట్ ప్రకారం తిరిగి భూమిని మల్లయ్య చెందే విధంగానిర్ణయంతీసుకోవడంతో పాటు 2007 సీనియర్ పౌరుల పోషణ చట్టం ప్రకారం తల్లిదండ్రుల పోసిన భారం తీసుకోవాలని ఆయన కుమారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది.ఇదే క్రమంలో వెంకటాపూర్ మండలం నల్లగుంట గ్రామానికి చెందిన గొడిశాల సమ్మక్క భర్త రాజయ్య గత కొద్ది సంవత్సరాల క్రితం మృతి చెందగా ఆమెకున్న ఇద్దరు కుమారులుపట్టించుకోకపోవడంతో దీనిపై సైతం విచారణ జరిపించి ఇద్దరు కుమారులు తల్లి పోషణ చూసుకోవాలని ఆదేశించడంతో పాటు ఖర్చులు నిమిత్తం ప్రతి నెల 2000 రూపాయలు చెల్లించాలని ఆదేశాలు జారీ చేయడం జరిగినది. జిల్లాలో అధికారులు తీసుకున్న చర్యలపట్ల వృద్ధులలో సంతోషం కనిపిస్తున్నది. వృద్ధులకు ఎవరైనా కొడుకులు పట్టించుకోని పక్షంలో జిల్లా కలెక్టర్, రెవిన్యూ డివిజన్ అధికారి కార్యాలయం లో సంప్రదించాలని కలెక్టర్ పేర్కొన్నారు.

## ప్రజలకిచ్చిన హామీలను పాలకులు అమలు చేయాలి

### - సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్.

తొర్రూరు సెప్టెంబర్ 22(నిజం న్యూస్)ప్రజలకు ఇచ్చిన హామీలను కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే అమలు చేయాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం తొర్రూరు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మహాసభల సూచికగా పార్టీ జెండాను పట్టణ కార్యదర్శి జమ్ముల శ్రీనివాస్ ఆవిష్కరించారు. అనంతరం సిపిఎం పార్టీ కార్యాలయంలో పట్టణ మహాసభ కొమ్మనబోయిన యాకయ్య, బొల్ల%శీ% మమత ల అధ్యక్షతన నిర్వహించిన మహాసభకు ముఖ్యఅతిథిగా బొల్లం అశోక్ హాజరై మాట్లాడుతూ ఎన్నికల ముందు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని ఇచ్చిన హామీ గాలికి వదిలేసారని, రైతులు పండించిన పంటలకు మద్దతు ధర హామీని తక్షణమే అమలు చేయాలని వారు కోరారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు హామీ ఇచ్చిన విధంగా వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇస్తామన్నారు. ఇవ్వాలని అలాగే ఉపాధి కూలీలకు రోజు వేతనం 400, పేద మహిళలకు నెలకు 2500 రూపాయలు ఇవ్వాలని, కొత్త రేషన్ కార్డులు, ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలన్నారు. పట్టణ కేంద్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం పట్టణంలోని రెండు శాఖల నూతన కమిటీలను ఎన్నుకున్నారు.




మొదటి శాఖ కార్యదర్శిగా జమ్ముల శ్రీనివాస్ రెండవ శాఖ కార్యదర్శిగా బొల్లం మమతలను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు మండల కార్యదర్శి ఎండి యాకూబ్ ప్రకటించారు. ఈ సమావేశంలో సిపిఎం తొర్రూరు మండల కార్యదర్శి ఎండి యాకూబ్, మండల నాయకులు మర్క సాంబయ్య, దొనుక దర్గయ్య, ఉమ్మ గాని యాకయ్య, దొమ్మటి సోమయ్య, పొడగంటి ఎల్లమ్మ, పల్లె వెంకటేశ్వర్లు, జిగిజర్ల శ్రీను, యనమల క్రాంతి కుమార్, కిన్నెర నగేష్, రామకృష్ణ, నవీన్ బాబు, ప్రమీల, శైలజ, తదితరులు పాల్గొన్నారు.

## ఎఫ్టిఎల్, బఫర్ జోన్లలో అక్రమ నిర్మాణాలను గుర్తించాలి

### - ప్రభుత్వ భూములు, చెరువుల పరిరక్షణ కోసం ప్రత్యేక బృందాలు.
### - పి.సి.పిఎన్డిటి యాక్ట్ ను పక్కగా అమలు చేయాలి.
### - జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్.
### - జిల్లా ఎస్పీ సుధీర్ ఆర్ కేకన్.



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 22,( నిజం న్యూస్) జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో ఎస్పీ సుధీర్ ఆర్ కేకన్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, సంబంధిత అధికారులతో కలిసి శనివారం ప్రభుత్వ భూములు, చెరువుల పరిరక్షణ, పి.సి.పిఎన్డిటి యాక్ట్ పై జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ భూములు, చెరువుల పరిరక్షణ కోసం పక్కా ప్రణాళిక ప్రకారం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.ఎఫ్టిఎల్, బఫర్ జోన్లలో అక్రమ నిర్మాణాలను గుర్తించాలని సంబంధిత రెవెన్యూ, ఇరిగేషన్, పోలీస్, పంచాయతీరాజ్, సర్వేయర్స్ తదితర సిబ్బందితో కలిసి క్షేత్రస్థాయిలోపరిశీలించాలన్నారు.ప్రభుత్వ భూములు, చెరువులు కబ్జాలు చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందుకోసంమండల,డివిజనల్ స్థాయిలో బృందాలు ఏర్పడి ప్రతి (15) రోజులకు ఒకసారి సమీక్షసమావేశంనిర్వహించాలన్నారు. అక్రమ నిర్మాణాలు, అక్రమకబ్జాలనుకట్టడిచేయాలన్నారు.పి.సి.పిఎన్డిటి యాక్ట్ ను పక్కగా అమలు చేయుటకు సంబంధిత వైద్య సిబ్బంది క్రమం తప్పకుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు,ప్రైవేటు ఆసుపత్రుల లో సర్వే నిర్వహించాలని, లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని, పక్కాగా రిజిస్ట్రేషన్ అయిన ఆస్పత్రులు మాత్రమే కార్యకలాపాలునిర్వహించాలని, నిత్యం పోలీస్, రెవెన్యూ వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ప్రైవేటు నర్సింగ్ హోములు, స్కానింగ్ సెంటర్స్ పై గట్టి నిఘా పెట్టాలన్నారు. అక్రమ అబార్షన్లు గుర్తించి వారికి అవగాహన కల్పించాలన్నారు. ఈ విషయమై కళాజాత బృందాలతో ప్రచారం నిర్వహించి ప్రజల్లో చైతన్యం కల్పించాలన్నారు, ఎస్పీ సుధీర్ ఆర్ కేకన్, మాట్లాడుతూ ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలు కబ్జాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామాల్లో, పట్టణాల్లో ప్రజల ఆరోగ్య పరిస్థితుల ను పి.ఎం.పి ఆర్.ఎం.పి వైద్యుల ద్వారా వివరాలు సేకరించాలన్నారు,లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే వారిని గుర్తించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ భూములు చెరువుల పరిరక్షణ కోసం ప్రత్యేక బృందాలు వెంటనే చర్యలు ప్రారంభించాలని, అక్రమ నిర్మాణాలు, భూకబ్జాలు కాకుండా ముందస్తు గట్టి నిఘా ఏర్పాటు చేయాలన్నారు.ఈ సమీక్ష సమావేశంలో మహబూబాబాద్, తొర్రూర్, ఆర్డీవోలు అలివేలు, నరసింహారావు, ఈ ఈ ఇరిగేషన్, సమ్మిరెడ్డి, డిపిఓ హరిప్రసాద్, ఎలక్ట్రిసిటీ ఎస్సీఈ నరేష్, ఏడి ల్యాండ్ సర్వే నరసింహమూర్తి, రెవెన్యూ, పంచాయతీరాజ్, పోలీస్, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అన్ని విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

## మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకొని పట్టణంలో మహా అన్నదానం

### - ఎండి,చాంద్ పాషాఆధ్వర్యంలో



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 22,( నిజం న్యూస్) మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకొని ఆదివారం మహబూబాబాద్పట్టణంలోని కొత్త బజార్ కోర్టు రోడ్డు లో మధ్యాహ్నం ముబిన్ ,ఎండి చాంద్ పాషా ఆధ్వర్యంలో ఈ మహా అన్నదానాన్ని ఏర్పాటు చేసినారు. మహ అన్నదానం చక్కటి సాంప్రదాయ భోజనంతో పాటు కద్దు కా ఖీర్ (పాయసం) సూమరు 1500, మంది కి అన్నదానం నిర్వహించారు. మతాలకు అతీతంగా హిందూ, ముస్లిం అనే తేడా లేకుండా ప్రజలందరూ కలిసి ఈ అన్నదానం కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. ఆకలితో ఉన్నవానికి అన్నం పెట్టడమే మనము చేసుకున్న పుణ్యమని చెప్పారు. అలాగే ఈ మహా అన్నదానానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఆ దేవుని ఆశీస్సులు ఉంటాయని,ఈ కార్యక్రమంలో జుబేర్, జమేరుద్దీన్ ,అంజత్, సలీం ,షకీర్, ఆసిఫ్, ఫిరోజ్ (న్యూ రాజా రేడియో) ఫయాజ్, ముస్లిం యువకులు పాల్గొన్నారు.

## వరద బాధిత కుటుంబాలకు చెక్కులు పంపిణీ

### - అకాల వర్షాలు కారణంగా వరదలతో నష్టపోయిన పేదల కుటుంబాలకు ఆర్థిక సహాయ%శీ
### - కిసాన్ పరివార్ సంస్థ చైర్మన్ భూపాల్ నాయక్ ఆదేశాల అనుసారం 20 లక్షలు మొత్తం విలువగల చెక్కులు పంపిణీ .
### - డాక్టర్, వివేక్, కిసాన్ పరివార్ సీఈవో.



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 22,( నిజం న్యూస్)మహబూబాబాద్ జిల్లాలో వరద భీభత్స%శీ% బారిన పడి సర్వస్వం కోల్పోయిన కుంటుంబాలను ఆదుకొనేందుకు కిసాన్ పరివార్ అధినేత ననావత్ భూపాల్ నాయక్, కంపెనీ సీఈఓ డాక్టర్.వివేక్, పెద్ద ఎత్తున సహాయ చేసేందుకు ముందుకు వచ్చారు.మహబూబాబాద్ జిల్లా, రావిరాల, దుబ్బ తండ , మోదుగడ్డ గ్రామాలకు వెళ్లి స్వయంగా చెక్కులు పంపిణీ చేశారు..ఈ సందర్భంగా కిసాన్ పరివార్ సీఈఓ వివేక్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర వ్యాపితంగా తమ కంపెనీ ఎప్పుడు సేవ కార్యక్రమాల్లో ముందు ఉంటుందని అన్నారు. మహబూబాబాద్ జిల్లాలో వరద భీభత్సవం మమ్మల్ని కలిచి వేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భూపాల్ నాయక్ టీమ్ సీరోల్ మండల ఇంఛార్జి విష్ణునాయక్,మరిపెడ వెంకన్న,వెంకటేశ్వర్లు, నర్సింహోలపేట గణేష్, చిన్న గూడూరు శంకర్, డోర్నకల్ రామ్మూర్తి, టీమ్ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

## పేరెంట్స్ టీచర్ మీటింగ్ ఏర్పాటు చేసిన అమీనాబాద్ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ జ్యోతి

చెన్నారావుపేట రిపోర్టర్ సెప్టెంబర్ 22(నిజం న్యూస్ ) వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం అమీనాబాద్ మోడల్ స్కూల్ లో కొత్త గా వచ్చినటువంటి ప్రిన్సిపల్ జ్యోతి మొదటిఉపాధ్యాయ తల్లిదండ్రుల సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో కొత్తగా వచ్చినటువంటి ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది. అదేవిధంగా ఈ సమావేశంలో ప్రిన్సిపల్ జ్యోతి మాట్లాడుతూ పిల్లల ప్రతిభనుబయటికి తీసి ఆదర్శవంతంగా తయారు చేయడమే మా లక్ష్యం అన్నారు.ఈ సమావేశంలో కొత్తగా వచ్చినటువంటి ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు వారి యొక్క అనుభవాలను పంచుకోవడం జరిగింది. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు రాజు, సధాకర్, అర్జున్ కుమార్, రవి ప్రసాద్, మహేందర్, రవి , పులిరాము, రాజేంద్రప్రసాద్, సూరిబాబు, మీనాకుమారి, షరీఫ్, యాకయ్య, మౌలాలి, సాయిబాబా, యాకుపాష, మంజుల, సురేష్, శంకర్, పావని ,రమ్య, రమేష్ ,అశోక్, పాల్గొనడం జరిగింది.



# సింగరేణి కార్మికులకు గతం కంటే,ఎక్కువ లాభాల్లో వాటా ఇప్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీది




రామగుండం సెప్టెంబర్ 22,నిజం న్యూస్. సింగరేణి కార్మికుల విషయంలో ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నదని అన్నారు.రామగుండం సింగరేణి కార్మికులకు గతం కంటే ఎక్కువగా సాధించిన లాభాలలో వాటా ఇప్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు%ు% రామగుండం శాసనసభ్యులు,రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ అన్నారు.సింగరేణిని కార్మికుల విషయంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నదని అన్నారు.అస్తమానం బీఆర్ఎస్ పార్టీ నాయకులు కేటీఆర్ అభివృద్ధి చేస్తున్న కాంగ్రెస్ పార్టీ మీద బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన సంక్షేమ పథకాల హామీలను విడతల వారీగా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.రైతులకు సంబంధించి రుణ మాఫీ కూడా పూర్తి చేస్తున్నామన్నారు. సింగరేణి సంస్థ ను తెలంగాణ రాష్ట్రానికే కాకుండా దేశవ్యాప్తంగా విస్తరించేందుకు ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. కానీ బీఆర్ఎస్ పార్టీ గతంలో సింగరేణి సంస్థ ను నిర్లక్ష్యం చేసి,గనులను మూసివేసే ప్రయత్నం చేసిందన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన కార్మికుల త్యాగాలు మరువలేనివని అన్నారు.ఈ క్రమంలోనే కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా సింగరేణి అభివృద్ధి చేస్తున్నామన్నారు.అదే క్రమంలో స్థానికంగా మూతపడిన మేడిపల్లి ఓపెన్ గనిలో జల విద్యుత్ కేంద్రం,రామగుండంలో 1800 పవర్ ప్లాంట్ ఏర్పాటు కోసం ప్రయత్నం చేస్తున్నామన్నారు.ఓవైపు అభివృద్ధి చేస్తుంటే కేటీఆర్ ఇష్టానుసారంగా మాట్లాడడం సరైన విధానం కాదన్నారు.సింగరేణి కార్మికుల డిపెండెంట్ ఉద్యోగాల విషయంలో బీఆర్ఎస్ పార్టీ అనుబంధ టీబీజీకెఎస్ కార్మిక నేతలు లంచాలు తీసుకొని ఉద్యోగాలు పెట్టించారని,గతంలో తేటతెల్లమైందన్నారు. అదేవిధంగా కొందరు జైలుకు వెళ్లిన సంగతులు కూడా గుర్తు చేశారు.సింగరేణి సంస్థకు సంబంధించిన నిధులను బీఆర్ఎస్ పార్టీ గతంలో సంబంధం లేని ప్రాంతాలలో ఖర్చు పెట్టి,వృధా చేసిందని అన్నారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ పార్టీ నాయకులు బుద్ధి తెచ్చుకుని...అభివృద్ధి చేస్తున్న కాంగ్రెస్ పార్టీ సర్కారు పై బురద జల్లే ప్రయత్నం చేయవద్దని సూచించారు.

# చట్టం మాత్రమే కాదు ప్రతీ పౌరుడి హక్కు



చెన్నారావు పేట్ రిపోర్టర్ సెప్టెంబర్ 22(నిజం న్యూస్ ) ప్రజలే యజమానులుగా ప్రజలకు జవాబుదారీ తనంగా వహించాలి అని ప్రజాధికారులకు గుర్తు చేస్తూ ప్రతీ సామాన్యుడు ప్రభుత్వాన్ని ప్రశ్నించే విధంగా ఏర్పాటయి చట్ట సభల్లో ఆమోదం పొందిన చట్టమే సమాచార హక్కు చట్టం. సమాచార హక్కు చట్టం 2005 అనేది అధికారులు ప్రజాప్రతినిధులు బాధ్యతగా భావించే చట్టం మాత్రమే కాదు ప్రశ్నించే ప్రతి పౌరుని హక్కు ఈ చట్టాన్ని సక్రమంగా అమలు జరగడానికి మరియు పౌర సమాచార అధికారుల నిర్లక్ష్యానికి వారికీ శిక్షలు, జరిమానాలను విధించే విదంగా పొందుపరచడం జరిగింది. అంతేకాకుండా ఈ చట్టానికి అనుబంధంగా కొన్ని చట్టాలు సెక్షన్లు అమలయ్యే విధంగా ఇతర చట్టాలు కూడా ఉన్నాయి.వీటన్నింటిని మా యొక్క సంస్థ ద్వారా ప్రజలకు, యువతకు వివిధ కార్యక్రమాల ద్వారా అవగాహన సదస్సుల ద్వారా ఆలోచింపజేసే విధంగా ప్రశ్నించే విధంగా ఇది మా హక్కు అని గ్రహించే విధంగా ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని సమాచార హక్కు పరిరక్షణ కమిటీ జాతీయ ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్ తెలిపారు

# ఘనంగా కుమార్తెల దినోత్సవం



చెన్నారావుపేటరిపోర్టర్ సెప్టెంబర్ 22(నిజం న్యూస్ ) పురాతన కాలం నుంచి అబ్బాయి పుడితే ఒకలాగా అమ్మాయి పుడితే మరో లాగా చూసే అలవాటు మనదేశంలో ఉంది. ఇప్పటికీ కొడుకులను ఎక్కువ చేసి మాట్లాడే సాంప్రదాయం కొనసాగు తుంది.కానీ ఈ తరం ఆడపిల్లలు మేమేమి తక్కువ కాదని కొడుకులతో సమానమే నని,ఏ రంగంలోనైనా వెనకాడబోమని,ఆడపిల్లలు నిరూపిస్తున్నారు.అటు ఇటు అన్నింటా.. నువ్వే జగమంతా వెలుగులు పూస్తావు వెళ్లే దారంతా' అంటూ ఓ సినీ గేయ రచయిత స్త్రీ గొప్పతనాన్ని పాటలో వివరించారు. అందుకే మహిళలు అడుగిడని రంగం లేదు.. సాధించని కొలువు లేదు. అటు జన్మనిచ్చినవారి కలలను, ఇటు తమ లక్ష్యాలను సాధించుకుంటూ వన్నెతె స్తున్నారు. ఆడపిల్లలు..నేడు కుమార్తెల దినోత్సవం సెప్టెంబర్ 22ఆదివారం నిర్వహిస్తున్నారు. భారత దేశంలో ఆడపిల్లల పట్ల సమాజ వైఖరిలో మార్పు తీసుకురావడానికి కూతుర్ల దినోత్సవన్ని మనం ఘనం గా నిర్వహించుకుందాం. మరి మీరేమంటారు!..

# కళావతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం




మంగపేట,సెప్టెంబర్ ,22 (నిజం న్యూస్) ములుగు జిల్లా మంగపేట మండలం మల్లూరు గ్రామానికి చెందిన రెబ్బల రాములు ఇల్లు గత నెలలో విద్యుత్ కారణంగా పూర్తిగా కాలిపోయింది.కళావతి వెలిఫర్ స్వచ్ఛంద సంస్థ వారు ఆదివారం రోజు రాములు కుటుంబాన్ని పరామర్శించి వారికి బియ్యం,ప్లేట్స్,బెడ్ షీట్స్,చీరెలు,దోమ తెరలు అంద చేశారు.వారు మాట్లాడు తూ గత 15 సంవత్సరాల నుండి కళావతి స్వచ్ఛంద సంస్థ ద్వారా సేవా కార్యక్రమాలు సేస్తూ నిరుపేద లకు నిరుపేద విద్యార్థుల కు అండగా నిలుస్తుంది అని న్నారు.ఈ కార్యక్రమంలో చిలుకమర్రి కళావతి,శివ,రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సమత జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు




తొర్రూరు సెప్టెంబర్ 22 (నిజం న్యూస్) తొర్రూరు పట్టణ కేంద్రంలోని సమత జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం విద్యార్థులు మొదటి సంవత్సరం విద్యార్థులకు ఫ్రెషర్స్ డే ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తొర్రూర్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ – జి .ఉపేందర్ హాజరై విద్యార్థినీ విద్యార్థులకు మార్గ నిర్దేశనం చేశారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి ,మొబైల్ ను అవసరం మేరకే వాడాలి అని అన్నారు విద్యార్థులు కష్టపడి చదువుకొని మంచి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు మీరు ఉన్నత స్థితిలోకి వస్తే మీ కుటుంబం ఆర్థికంగా బలోపేతం అవుతుంది మీ తల్లిదండ్రులకు అధ్యాపక బృందానికి కళాశాల యాజమాన్యానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. సమత ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ కే యాదగిరి రెడ్డి మాట్లాడుతూ మంచిగా చదువుకొని మంచి భవిష్యత్తు పొందాలని అన్నారు. కళాశాల కరస్పాండెంట్%ు% సెక్రెటరీ కోట .రఘునాథ రెడ్డి మాట్లాడుతూ సమత ఎడ్యుకేషనల్ సొసైటీకి ఈ ప్రాంతంలో మంచి బ్రాండ్ ఉంది కార్పొరేట్ కళాశాలల కు దీటుగా మంచి విద్యను అందిస్తున్న విద్యా కేంద్రంగా పేరు ఉంది అని అన్నారు . సమత డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వెంకన్న మాట్లాడుతూ విద్యార్థులు మంచి విలువలు పెంపొందించుకొని భవిష్యత్తులో అభివృద్ధి చెందాలని అన్నారు .జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జే. రవీందర్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదువుకొని భవిష్యత్తులో మంచి స్థితిలో ఉండాలని అన్నారు. అనంతరం సంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా విద్యార్థిని, విద్యార్థులు నృత్యాలు, పాటలతో అలరించడం జరిగింది .ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ రామ్ రెడ్డి , జూనియర్ కళాశాల ఇంచార్జ్ ఎల్. వీరన్న , సమతా జూనియర్ కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలి

**-తొర్రూరు సిఐ జగదీష్**



తొర్రూరు సెప్టెంబర్ 22(నిజం న్యూస్)మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదపడతాయని క్రీడలపై ఆసక్తి పెంపొదించుకోవాలని తొర్రూరు సిఐ జగదీష్ అన్నారు.తొర్రూరు సర్కిల్ పోలీస్ మరియు తొర్రూరు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులతో ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ ను తొర్రూరు సర్కిల్ పోలీస్ ఆధ్వర్యంలో యతి రాజారావు పార్క్(స్టేడియం)లో నిర్వహించారు. ఈ సందర్భంగా టికెట్ క్రీడలను ప్రారంభించి టిడబ్ల్యూజే (ఐజేయు) జాతీయ కౌన్సిల్ సభ్యుడు దూలం శ్రీనివాస్,శాట్ అధ్యక్షుడు తీగల కృష్ణారెడ్డి లతో కలిసి సీఐ జగదీష్ మాట్లాడుతూ క్రీడలతో స్నేహభావం పెంపొందిస్తాయని,ప్రతి ఒక్కరూ వారి విధి నిర్వహణతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడల ద్వారా క్రమశిక్షణ అలవడుతుందన్నారు.క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, క్రీడ పోటీల నిర్వహణకు సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు.ఈ క్రికెట్ పోటీలో తొర్రూరు సర్కిల్ పోలీస్ టీం విజయం సాధించారు.ఈ క్రీడల్లో సిక్స్ లు కొట్టిన ముగ్గురికి మున్సిపల్ 8వ వార్డు కౌన్సిలర్ నర్కూటి గజానంద్ రూ.516 చొప్పున నగదు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్సైలు ఉపేందర్,పి. రాజు, రమేష్ బాబు, క్రాంతి కిరణ్,సురేష్,ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు నాగపురి అశోక్ గౌడ్, వెంకటరమణ,కృష్ణ ప్రసాద్, నారాయణరాజు,వినోద్‌రెడ్డి,సదాశివరావు,యాదగిరి నాయక్,సాంబశివ,రాంబాబు,ఆకుతోటయాకన్న,శ్రీకాంత్,సంతోష్,భాస్కర్, వీరన్న,సురేష్,అమీర్, మహేష్, ఆంజనేయులు,రాజు,నిమ్మల రవి, మనోహర స్వామి,రాజేందర్,శ్రీనివాస్,కార్తీక్, శేఖర్,పోలీసులు పాల్గొన్నారు.

# పీఆర్టీయూ-టీఎస్ తొర్రూర్ మండల నూతన కమిటీ ఎన్నిక



తొర్రూర్ సెప్టెంబర్ 22 (నిజం న్యూస్) తొర్రూర్ మండల ప్రోగ్రెసివ్ రిక గ్నైజ్డ్ టీచర్స్ యూనియన్-తెలంగాణ స్టేట్ (పీఆర్టీయు-టీఎస్) నూతన కమిటీని ఏకగ్రీ వంగా ఎన్నుకున్నట్లు సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సంకా బద్రి నారాయణ, మిర్యాల సతీష్ రెడ్డి తెలిపారు. మండల్స్ కేంద్రంలోని లయన్స్ భవన్ లో నిర్వహించిన సంఘ సమావేశంలో మండల అధ్యక్షుడిగా జినుగ విప్లవ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పులి ముత్తిలింగం అసోసియేట్ అధ్యక్షుడిగా కె. వసుందర్, మహిళా ఉపాధ్యక్షురాలుగా నాయిని అనుపమ, కార్యదర్శి గా మహ్మద్ రంజాన్ మహిళా కార్యదర్శి గా సిహెచ్. స్వప్న లను ఎన్నుకున్నట్లు ఎలక్షన్ అధికారులు గా గంగిశెట్టి రమేష్ కుమార్,వెలిదే సురేష్ కుమార్ వ్యవహరించారు సమావేశంలో రాష్ట్ర, జిల్లా ,మండల బాధ్యులు బాధ్యులు చీకటి వెంకన్న, దుబ్బాక శ్రీధర్ రెడ్డి, మద్ది లింగమూర్తి, భూసాని సోమయ్య, కె. ప్రభాకర్, కె .రవీందర్, ఆ.జయపాల్ రెడ్డి, ఎండ్.యాకూబ్ అలీ, వజినేపల్లి రమేష్, జి. శ్రీనివాస్, కె. అశోక్, మరియు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు బి. వెంకటేశ్వర రావు,ప్రక్క మండలాల బాధ్యులు, ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు

# ఆలానాయక్ చిత్రపటానికి నివాళి అర్పించిన జర్నలిస్టులు



కురవి,నిజంచెపుతాం, సెప్టెంబర్ 22 : మహబూబాబాద్ జిల్లా కురవి మండలంలోని రాజోలు గ్రామ చివారు బాలుతండాకు చెందిన సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు కామ్రేడ్ మాలోతు ఆలా నాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి విప్లవ జోహార్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన టియుడబ్ల్యూజె (ఐజెయు) జిల్లా దాడుల నియంత్రణ కమిటీ కో కన్వీనర్ సహదేవ్ బేతమల్ల,టియుడబ్ల్యూజె (ఐజెయు) కురవి, సీరోలు మండలాల ప్రధాన కార్యదర్శులు ప్రమోద్ నాయక్,మడ్డి వీరన్న గౌడ్, చింతపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జర్రిపోతుల మహేష్ గౌడ్,రాజోలు గ్రామ మాజీ సర్పంచ్ రామారావు తదితరులు ఉన్నారు.

# అవకతవకలు జరిగాయంటూ అవి నీతికి బ్రాండ్ అంబాసిడర్లు మీరే చెప్పాలి

**- మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ జే టోనీ:**



తంగళ్లపల్లి, సెప్టెంబర్ 22, (నిజం చెపుతాం)తంగళ్ళపల్లి ప్రెస్ క్లబ్ లో ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి మాట్లాడిన కాంగ్రెస్ నాయకులు:ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు టోని మాట్లాడుతూ పది సంత్సరాల్లో ప్రజలకు ఏం చేయని మీరు ప్రజా పాలనలో ప్రజలకు మంచి జరుగుతుంటే ఒరుస్తలేరు అంటూ ఫైరేషన్ డీలర్ల ఫలితాలు వెలువడక ముందే అనవసర ఆరోపణలు చేస్తున్నారంటే బీఆర్ఎస్ నేతలకు సిగ్గుండాలి అంటూ ఆగ్రహం, స్వంత పార్టీ కార్యకర్తల దగ్గరే డబ్బులు దండుకొని పథకాలు అప్ప జెప్పిన మీరా అవి నీతి గురించి మాట్లాడేది అంటూ గరమైన టోనీ, ఓడి పోయిన ప్రజల్లో ఉండి ప్రజల పక్షాన నిలిచిన నేత కేకే మహేందర్ రెడ్డి, మీ నాయకుడి లాగా విదేశాల పర్యటనల కోసం పరితపించే నేత కాదని, గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అవి నీతికి పాల్పడిన నేతల చిట్టా ప్రజా కోర్టులో ఉంచి నిలదిస్తమంటూ వెల్లడి, ఉద్యమ నాయకుడు కేకే మహేందర్ రెడ్డిపై అనవసర ఆరోపణలు ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని, కేకే మహేందర్ రెడ్డి రాజకియ భవిష్యత్ పై బురదజల్లే ప్రయత్నం బీఆర్ఎస్ నేతలు చేస్తున్నారని, ప్రజా పాలనలో ప్రజలు మంచి జరుగుతుంటే బీఆర్ఎస్ నాయకుల కండ్లు మండుతున్నాయని, రేషన్ షాపుల మంజూరులో డబ్బులు తీసుకుంటున్నా బీఆర్ఎస్ నాయకుల ఆరోపణల్లో నిజం లేదని, రేషన్ డీలర్ల నియామక రిజల్ట్ రాక ముందే అనవసర ఆరోపణలు చేస్తున్నారంటే, మీకు సోయి ఉండి మాట్లాడుతూన్నారా? లేకన? అని ప్రశించారు. పద్మశాలిలపై పక్షపాతం చూపిస్తున్నారంటూ మీరు మాట్లాడడం దయ్యాలు వేదాలు వల్లించినట్లే వుంధని, బతుకమ్మ చీరలపై భారీగా మీరు దోసుకుంటే, మీరు చేసిన బకాయిలను ఇచ్చింది మేమని, పద్మశాలిల సంక్షేమాం కోసం సీఎం రేవంత్ రెడ్డితో ఎప్పటికప్పుడు వివరిస్తూ వారి పక్షాన నిలుస్తున్న నేత కేకే మహేందర్ రెడ్డి అనే విషయం మరవద్దని, కేటీఆర్ హయంలో ఎంత దుర్మార్గాపు పనులు జరిగిన దోపిడీలు జరిగినా మీరెందుకు ప్రశించిలేదు? గత ప్రభుత్వ హయంలో దోచుకున్నది చాలాక దొంగే దొంగ అన్న చందగా బీఆర్ఎస్ నేతలు వ్యవహరిస్తున్నారని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ గల్లిస్థాయి నాయకులు ప్రజలను దోచుకున్న విషయం అందరికి తెలిసిందేనని, ప్రజలకు ఏ కోశానా మంచి చేయలే, స్వంత పార్టీ కార్యకర్తల దగ్గర పైసలు తీసుకొని సబ్సిడీ ట్రాక్టర్లు ఇచ్చిన విషయం మరిచారా?డబుల్ బెడ్, రైతు బంధు, సిఎంఆర్ఎఫ్ వంటి వాటిని ఇప్పించడంలో మీ చేతివాటం చూపినా విషయం మరిచారా మీ ప్రభుత్వంలో మీకు అనుకూలమైన అధికారులతో దొంగ పట్టాలు చేసుకొని వందల ఎకరాలను అప్పనంగా మింగిన ముచ్చట మరిచారా? మరో సారి కేకే మహేందర్ రెడ్డి పై అవాకులు చెవాకులు పేలితే సహించేది లేదని, గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో సర్పంచులు, మీ నాయకులు చేసిన అవినీతి చిట్టాను ప్రజా కోర్టులో ఉంచి మీ నిలదీస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులను పరామర్శించిన తెలుగుదేశం పార్టీ నాయకులు





ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 22(నిజం చెపుతాం) ఇటీవల ఇల్లంతకుంట మండలం గాలిపెల్లి బీసీ సంక్షేమ వసతి గృహంలో పాముకాటుకి గురైన సందర్భంగా ఆదివారం రోజున ఎల్లారెడ్డి పేట అశ్విని హాస్పిటల్ లో విద్యార్థిని పరామర్శించారు.అలాగే వీర్నపెల్లి మండలంలోని స్కూల్ భవనం నుంచి దూకిన అమ్మాయిని కూడా పరామర్శించడం జరిగింది.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు దామెర సత్యం మాట్లాడుతూ ప్రభుత్వం పూర్తి స్థాయిలో విద్యార్థులకు న్యాయం చేయాలని, వారి హాస్పిటల్ ఖర్చు ప్రభుత్వం భరించాలని అధికారులని డిమాండ్ చేయడం జరిగింది. అలాగే సంక్షేమ వసతి గృహాల్లో పర్యవేక్షణ పరిరక్షించాలని మౌలిక వసతులను కల్పించాలని, సిబ్బందిని వెంటనే నియమించాలని, ప్రైవేటు భవనాలలో ఉన్నటువంటి వసతి గృహాలకు పక్క భవనాల నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇట్టి కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట మండల మాజీ అధ్యక్షులు చెట్కూరి నారాయణ గౌడ్,టిఎన్ఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర అధ్యక్షులు పర్లపల్లి రవీందర్,మాజీ పార్లమెంటు ఉపాధ్యక్షులు అన్నాడి నరేందర్ రెడ్డి,మాజీ కరీంనగర్ టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంటు అధ్యక్షులు మోతె రాజిరెడ్డి,లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మనోహర్ పటేల్,దొమ్మాటి గౌడ్,ఆరె మల్లేశం తదితరులు పాల్గొన్నారు..

# ఎన్,సి,సి విద్యార్థిని సన్మానించిన మాజీ మంత్రి ఎస్ నిరంజన్ రెడ్డి



(నిజం న్యూస్) వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 22 వనపర్తి పట్టణం నాగవరం మహిళా నాయకురాలు సాయిలీలశ్రీను కూతురు గోమతి ఇటీవల జరిగిన ఆల్ ఇండియా ఎన్.సి.సి మ్యాప్ రీడింగ్ నందు సెకండ్ ర్యాంక్ సాధించి సిల్వర్ మెడల్ సంపాదించుకున్నారు. ఈ సందర్భంగా మాజీ,మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వారి స్వగృహంలో కుమారి గోమతిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గట్టు యాదవ్ నందిమల్ల, అశోక్ రఘువర్ధన్ రెడ్డి ప్రేమ్ నాథ్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి మాజీ సర్పంచ్ గౌడ నాయక్ పరంజ్యోతి ఇమ్రాన్ సయ్యద్ జమీల్ సూర్యవంశం గిరి జోహాబ్, ఆరిఫ్ సునీల్ వాల్మీకి, చిట్యాల రాము, కార్తీక్ తోటశీను, తదితరులు పాల్గొన్నారు.

## నేడు గృహజ్యోతి సబ్సిడీ ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేయనున్న ఎమ్మెల్యే జిఎంఆర్



దేవరకద్ర/కొత్తకోట సెప్టెంబర్ 22 (నిజం న్యూస్): తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు ప్రజా సంక్షేమ అభివృద్ధి పథకాలలో భాగంగా 500 రూపాయలకే వంట గ్యాస్ సిలిండర్ సబ్సిడీ ధ్రువీకరణ పత్రాలు సోమవారం లబ్ధిదారులకు దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అందజేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మదనాపురం మార్కెట్ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్ , పట్టణ అధ్యక్షులు మేస్త్రి శ్రీనివాసులు మాట్లాడుతూ అన్ని వర్గాల వారిని ఆదుకునేల నేడు కాంగ్రెస్ ప్రభుత్వం కృత నిశ్చయంతో బడుగు బలహీన వర్గాలకు అండగా ఉండేలా గృహజ్యోతి పథకం ద్వారా రూ.500లకే గ్యాస్ సిలిండర్ సబ్సిడీ ధ్రువపత్రాలను సోమవారం ఉదయం కొత్తకోట మున్సిపల్ పట్టణ కేంద్రంలోని బిపిఆర్ గార్డెన్ లో ఎమ్మెల్యే జిఎంఆర్ అందజేయనున్నట్లు పేర్కొన్నారు. కావున లబ్ధిదారులు ధ్రువీకరణ పత్రాలు తీసుకునే క్రమంలో ఇబ్బందులు పడకుండా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్ , కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు , మేస్త్రి శ్రీనివాసులు మండల అధ్యక్షులు బీచుపల్లి యాదవ్ , కాంగ్రెస్ సీనియర్ నాయకులు , గొల్ల బాబు చంద్రశేఖర్ రెడ్డి , కృష్ణారెడ్డి , ఎన్.జే బోయెజ్ , ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి , మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు జేఎం మిషేక్, బిసి సెల్ పట్టణ అధ్యక్షులు కరాటే మేస్త్రి శ్రీనివాసులు యాదవ్ , కాంగ్రెస్ మైనారిటీ సీనియర్ నాయకులు అలిమ్ , మోహన్ రెడ్డి , బాలరాజు యాదవ్ , కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైస్ మిల్ అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారిగా వెంకటరమణ



దేవరకద్ర/కొత్తకోట సెప్టెంబర్ 22 (నిజం న్యూస్) తెలంగాణ రాష్ట్ర రైస్ మిల్ అసోసియేషన్ కోశాధికారిగా కొత్తకోట పట్టణ కేంద్రానికి చెందిన ఆగ్రో ఇండస్ట్రీస్ యజమాని విశ్వనాథం వెంకటరమణ ఎన్నికయ్యారు. శనివారం హైదరాబాద్ లో తెలంగాణ రాష్ట్ర రైస్ మిల్ అసోసియేషన్ సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వెంకటరమణ తెలిపారు. నూతనంగా ఎన్నికైన వెంకటరమణ ను కొత్తకోట జర్నలిస్టులు శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ ఇటీవల వనపర్తి జిల్లా రైస్ మిల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా ఉన్నానని తెలిపారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాష్ట్ర కమిటీలో అవకాశం కల్పించారని చెప్పారు. నాకు అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు గణపతి రెడ్డి, రైస్ మిల్ అసోసియేషన్ ప్రతి సభ్యునికి, అలాగే ఆర్యవైశ్య కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఉమ్మడి జిల్లాలో ఉన్న రైస్ మిల్లుల సమస్యలు రైస్ మిల్ అసోసియేషన్ తరపున పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వానికి ఇవ్వాల్సిన బియ్యన్ని ఇవ్వకుండా డిఫల్టార్ గా ఉన్న యజమానులతో మాట్లాడి సమస్యలు తెలుసుకొని రాష్ట్ర కమిటీతో కలిసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా ప్రయత్నిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు ధనుష్, రాసమోని మురళీమోహన్, వినోద్ కుమార్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## నిజాంసాగర్ చౌరస్తాలో బస్సులు ఆపడం లేదు



కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం నిజం న్యూస్ సెప్టెంబర్ 22 నిజాంసాగర్ మండలంలోని నరసింగరావుపల్లి చౌరస్తా లో కింది నుంచి వెళ్లాల్సిన బస్సులు ఫ్లైఓవర్ పై నుండి వెళ్లడం వల్ల ప్రయాణికులకు ఇబ్బంది కలుగుతుంది ఈ చౌరస్తాలో నర్సింగ్ రావు పల్లి మంగళూరు జక్కాపూర్ మల్లూరు వడ్డేపల్లి గోవర్ధల్ మాగి ఈ గ్రామాల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు హైదరాబాదు నుండి పిట్లం బిచ్కుంద జుక్కల్ దేగ్లూర్ రాకపోకలు సాగించే బస్సులు చౌరస్తాలో ఆపడం లేదని ప్రయాణికులు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు దీంతో నిజాంసాగర్ కామారెడ్డి వెళ్లే ప్రజలతో హైదరాబాద్ తదితర ప్రాంతాలకు వెళ్లే ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు గంటల తరబడి వేచి చూస్తున్నామని ప్రయాణికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు ప్రజల సౌకర్యం నిజాంసాగర్ చౌరస్తా నుండి ఇటు పిట్లం వైపు అటు హైదరాబాద్ ఇటు నిజాంసాగర్ కామారెడ్డి వెళ్లే బస్సులను నిలిపేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు

## కిషన్ నగర్ లో బెల్ట్ షాపులకు చెక్ పెట్టడమే లక్ష్యంగా నిరసన ,తెలిపిన శేఖర్,



( నిజం న్యూస్ ) షాద్ నగర్ : రంగారెడ్డి జిల్లా ఫరూఖ్ నగర్ మండల పరిధిలో కిషన్ నగర్ గ్రామంలో విచ్చలవిడిగా మద్యం విక్రయాలు జరుగుతున్నాయని వాటిని అరికట్టేందుకు తన వంతుగా గ్రామస్థులను చైతన్య పరిచి మద్యానికి చెక్ పెట్టేందుకు కిషన్నగర్ గ్రామంలో బెల్ట్ షాపులు బంద్ చేయగలరని గ్రామస్థులకు మనవి చేస్తూ టెంట్ వేసుకొని మద్యం పై యుద్ధాన్ని ప్రకటిస్తూ నిరసన కార్యక్రమాన్ని చేపట్టాడు. తాగుడుకు బానిసలైతున్న యువకులు పెద్దలు ,కుటుంబ సభ్యులలో తీరని ఆవేదన మిగులుస్తున్నారు చూడాలి మరి బెల్ట్ షాప్ మద్యం సీన్ ఎలాంటి టర్న్ తీసుకుంటుందో వేచి చూడాలి..

## ఆలయాల పరిరక్షణకై ప్రతి పల్లె ప్రతి గడప ఏకమవ్వాలి

**- శివానంద స్వామి**



దేవరకద్ర /కొత్తకోట సెప్టెంబర్ 22 (నిజం న్యూస్): భారతదేశంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానంలో గత ప్రభుత్వ హయాంలో లడ్డు తయారీలో జరిగినటువంటి అపచారాలకు అనుగుణంగా ఇకనుండి దేశంలో ఉన్నటువంటి ప్రతి దేవాలయములో ఎటువంటి అపచారము జరగకుండా ఉండాలంటే ప్రతి హిందూ బంధువు జాగృతం కావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. తిరుమల తిరుపతి దేవస్థానం విషయంలో ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారు మాట్లాడిన ప్రతి అంశము సమూచితమైనది. వారి యొక్క ప్రతి మాటకు తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సాదు పరిషత్ పూర్తిగా సహకారం అందిస్తుందని తెలియజేస్తున్నాము. ఇటువంటి అపచారాలు కేవలం తిరుపతి పుణ్యక్షేత్రంలోని కాకుండా రాష్ట్రాలలోని పలు ఆలయాలలో ఎన్నోమార్లు చూసినటువంటి ఘటనలు ఎన్నో ఉన్నాయి కావున ఇకనుంచి ఇటువంటి ఘటనలు పునరావృత్తం కాకుండా ఉండాలంటే ప్రతి గ్రామములో ప్రతి గడపలో ఉన్నటువంటి హిందూ బంధువులందరూ ఎప్పటికప్పుడు సనాతన ధర్మం కొరకై జాగ్రత్తమౌతూ ధర్మరక్షణకై తోడ్పడగలరని ఆశిస్తూ తిరుమల తిరుపతి సంరక్షణకై 24వ తేదీ మంగళవారం రోజు ఉదయం తిరుమల తిరుపతి పాలక భవనం ముందు జరిగేటటువంటి నిరసన దీక్షలో ప్రతి ఒక్కరు పాల్గొన్నారు.

## ఉప్పల్ మినీ శిల్పారామంలో అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు





మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 22( నిజం న్యూస్) ఉప్పల్ మినీ శిల్పారామం లో లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం రాయచూరు నుండి శ్రీ రాఘవ నాట్యమృత కళానికేతన్ నాట్య గురువులు శ్రీ శ్రేయస్ జోషి శిష్య బృందం భరతనాట్య ప్రదర్శనలో గణేశా గానం, త్రిమాత కౌత్వం, శివ స్తుతి, దశావతారం, అన్నమయ్య కృతి, కళింగ నర్తన, అభంగ్ నృత్య ప్రదర్శనలు శ్రీ శ్రేయస్, భవాని, కృతిక, వర్ష, భవ్య, సన్నిధి, శ్రీనిధి, మనస్వి, ఖుషి, ఆపేక్ష మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

## హబ్సిగూడ సుప్రభాత్ హెూటల్లో దారుణం

**- ఇడ్లీ తిందామని వెళ్తే సాంబార్లో పొడుగాటి ప్లాస్టిక్ వైర్లు ప్రత్యక్షం,**
**- ఇందులో భోజనం చేస్తే నాసిరక ఆహార పదార్థాలతో ఆరోగ్య సమస్యలు**
**- ఫుడ్ సేఫ్టీ అధికారులు వెంటనే హెూటల్ ను సీజ్ చేయాలని విన్నపం,**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 22,( నిజం న్యూస్)హబ్సిగూడ చౌరస్తాలో గల సుప్రభాత్ హెూటల్ లో ఆదివారం ఉదయం దారుణం చోటుచేసుకుంది. సుమారు 5 మంది కస్టమర్లు ఉదయం టిఫిన్ చేద్దామని ఇడ్లీ ఆర్డర్ చేయగా పొడుగాటి ప్లాస్టిక్ తాడు సాంబార్లో ప్రత్యక్షమైంది. ఇదేమిటని హెూటల్ నిర్వాహకులను కస్టమర్లు ప్రశ్నించగా నిర్లక్ష్యపు సమాధానం చెబుతూ దాటవేశారు. హెూటల్ యజమాని పట్టించుకోకుండా బిల్లు కట్టి వెళ్ళండి అని కస్టమర్లపై దురుసుగా ప్రవర్తించాడు. దీనిపై ఫుడ్ సేఫ్టీ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రజలు కోరుతున్నారు. మేడ్చల్ జిల్లాలో ప్రతిరోజు ఎక్కడో ఒకచోట ఇలాంటి దారుణాలు జరుగుతూనే ఉన్న ఫుడ్ సేఫ్టీ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం ఏంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు తక్షణమే హబ్సిగూడ చౌరస్తాలో ఉన్న సుప్రభాత్ హెూటల్ ను క్షుణ్ణంగా తనిఖీ చేసి సీజ్ చేయాలని కోరుతున్నారు.

## ఏఐటియుసి ఆధ్వర్యం లో జరుగు సెమినార్ ను జయప్రదం చేయండి

**- జిల్లా కార్యదర్శి బి.దత్తు నాయక్.**



మహేశ్వరం, సెప్టెంబర్ 22 నిజం ,న్యూస్ ప్రతినిధి:తుక్కుగూడ పట్టణ కేంద్రంలో ఏఐటీయూసీ యూనియన్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 23, సోమవారం తుక్కుగూడలో ఎస్ ఎన్ గ్రాండ్ లో ఏఐటీయూసీ రాష్ట్ర స్థాయి సెమినార్ నిర్వహిస్తున్నామని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి దత్తు నాయక్ తెలిపారు. ఈ సెమినార్ కు ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ నాగేశ్వర్ మాజీ ఎమ్మెల్సీ, ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ బాలరాజు , రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసుఫ్ తదితరులు రానున్నారని ఆయన అన్నారు . నేడు సెప్టెంబర్ 23 తారీకు సోమవారం ఉదయం 10 గంటలకు జరిగే సెమినార్ లో అత్యధిక సంఖ్యలో కార్మికులు, ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కె. రాజు, పి. దేవేందర్ గౌడ్, యాదగిరి, సురేష్, నరసింహ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్న స్వామి ఆలయ నిర్మాణానికి అండగా ఉంటాం

**- రావుల పల్లి గ్రామ మాజీ సర్పంచులు గోటూరి రాంచంద్రయ్య గౌడ్, కేసారం శ్రీనివాస్**



చేవెళ్ల, సెప్టెంబర్ 22 (నిజం న్యూస్) :మల్లన్న స్వామి ఆలయ నిర్మాణానికి తాము అండగా నిలబడుతామని చేవెళ్ల మండల పరిధిలోని రావులపల్లి గ్రామ మాజీ సర్పంచులు గోటూరి రాంచంద్రయ్య గౌడ్, కేసారం శ్రీనివాస్ స్పష్టం చేశారు. చేవెళ్ల మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న మల్లన్న స్వామి దేవాలయానికి మాజీ సర్పంచులు గోటూరి రాంచంద్రయ్య గౌడ్ రూ.1,05,000 లు, కేసారం శ్రీనివాస్ రూ.51,000 లు విరాళంగా ఆ ఆలయ కమిటీ నిర్వహకులకు ఆదివారం వేరువేరుగా అందజేశారు. అదేవిధంగా ప్రతి ఒక్కరిలో సేవాగుణం ఉండాలని చెబుతూ ముడిమ్యాల పీఎసీఎస్ డైరెక్టర్ కేసారం నరేందర్ రూ.13,999 లను విరాళంగా అందించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు రాంచంద్రయ్య గౌడ్, శ్రీనివాస్, నరేందర్ లకు శాలువాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. మున్ముందు మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామని మాజీ సర్పంచులు, పీఏసీఎస్ డైరెక్టర్ తెలిపారు.

## ఆడపిల్లను కాపాడుకుందాం భావితరాలకు అమ్మను అందిద్దాం



షేర్ లింగంపల్లి కొండాపూర్ డివిజన్ న్యూ హఫీజ్ పేట్ సెప్టెంబర్ 22 ఆదివారం ( నిజం చెపుతాం న్యూస్ ) ప్రేమ్ నగర్ ఎస్ జె డబ్ల్యూ హెచ్ ఆర్ సి కార్యాలయంలో ఘనంగా అంతర్జాతీయ కుమార్తెల దినోత్సవం జరుపుకున్నారు ఈ సందర్భంగా హైదరాబాద్ చైర్మన్ మొహమ్మద్ బషీరుద్దీన్ మాట్లాడుతూ ఆడపిల్లను లక్ష్మీ స్వరూపంగా భావించే సంస్కృతి మనది ఆడపిల్లను జన్మనివ్వడం ఓ అదృష్టం కంటికి రూపం ఇంటికి దీపం మమతకు అపురూపం నిండు గుండెకు ఆడపిల్ల మనీ దీపం ఆడపిల్లను కాపాడుకుందాం భావితరాలకు అమ్మను అందిద్దాం అని అన్నారు పురాతన కాలం నుంచి మన దేశంలో ఇంట్లో పుట్టిన అబ్బాయిలకు ఎక్కువగా అమ్మాయిలను తక్కువగా చూసే అలవాటు ఉంది ఇప్పటికీ కొన్ని చోట్ల కొడుకులను అధికంగా చూసే సంప్రదాయం కొనసాగుతుంది అనేక సంస్కృతులలో కొడుకులకు దక్కుతున్నంత గౌరవం కూతుళ్లకు దక్కడం లేదు కొడుకును పెద్ద చదువులు చదివించేందుకు వారి కోసం ఏం చేసేందుకైనా తల్లిదండ్రులు సిద్ధమవుతున్నారు ఆడపిల్లలు ఎప్పటికైనా తమ ఇల్లు విడిచి వేరే ఇంటికి వెళతారని అభిప్రాయం ఇప్పటికీ ఎంతోమంది తల్లిదండ్రుల్లో ఉంది అందుకే వారిని చదివించేందుకు వారిపై ఎక్కువ డబ్బు ఖర్చు పెట్టేందుకు, ఆస్తుల్లో బాగా నిచ్చేందుకు ఇష్టపడరు కానీ ఒక విషయాన్ని మాత్రం వారు మర్చిపోతున్నారు తమ రక్తం కొడుకు లోనే కాదు కూతుర్లో కూడా ప్రవహిస్తుందని కూతురు వస్తువు కాదు, మీ రక్తం.ఇంట్లో పుట్టిన ఆడపిల్లను మరింత గౌరవించాలని ప్రేమ చూపించాలని ప్రతి తల్లిదండ్రి తెలుసుకోవాల్సిన అవసరం ఉంది కూతురు వస్తువు కాదు పెళ్లయ్యాక వేరే ఇంటికి ఇచ్చి వదిలించుకోవడానికి ఆమెలో ప్రవహిస్తున్నది మీ రక్తమే, కొడుక్కి తల్లిదండ్రుల ప్రేమ,ఆప్యాయత,సంరక్షణ పొందే అర్హత ఎంత ఉందో.. ఆ ఇంట్లో పుట్టిన కూతురికి కూడా అంతే అర్హత ఉందని ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకే ఈ ప్రత్యేకమైన రోజు సారాంశం అని అన్నారు. భారత దేశంలో కూతుళ్లను చూసే చరిత్రను బట్టి ఈ ప్రత్యేక దినోత్సవం పుట్టుకొచ్చింది జాతీయ కుమార్తెల దినోత్సవం 2007 లో మొదటిసారిగా నిర్వహించుకున్నాము డాటర్స్ డే వెనుక అసలు ఉద్దేశం లింగ సమానత్వం కూడా తల్లిదండ్రుల వివక్షపూరిత వైఖరిని ప్రదర్శిస్తే, పిల్లల పట్ల అన్యాయంగా వ్యవహరిస్తే ఇంకెవరు వారికి న్యాయం చేయలేరు అన్నారు ప్రతి ఇంట్లో ఆడపిల్ల ఉండాలని, వారిని కాపాడుకోవాలని చెప్పేందుకే " నేషనల్ డాటర్స్ డే" నిర్వహించుకుంటున్నామన్నారు ఈ కార్యక్రమంలో మహమ్మద్ గౌస్ ఉద్దీన్, మహమ్మద్ ఫహీమ్ ముద్దీన్, మహమ్మద్ ఆరిఫ్, మహమ్మద్ ఇంతియాజ్, లాల్ అహ్మద్, మహమ్మద్ అజార్ తదితరులు పాల్గొన్నారు

## సమసమాజ స్థాపనే పీడీఎస్‌యూ లక్ష్యం

**- పీడీఎస్‌యూ 50 వసంతాల స్వర్ణోత్సవ సభల వాల్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పీడీఎస్‌యూ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్**




చేవెళ్ల, సెప్టెంబర్ 22 (నిజం న్యూస్) : సమసమాజ స్థాపనే పీడీఎస్‌యూ (ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం) లక్ష్యంతో పీడీఎస్‌యూ ఏర్పడిందని ఆ సంఘం ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆదివారం చేవెళ్ల మండల కేంద్రంలోని బీసీ హాస్టల్ నందు పీడీఎస్‌యూ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారితో కలిసి పీడీఎస్‌యూ 50 వసంతాల స్వర్ణోత్సవ సభల వాల్ పోస్టర్ లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ.. పీడీఎస్‌యూ ఏర్పడి 50 సంవత్సరాలైన నేపథ్యంలో ఈనెల 30న హైదరాబాద్ లో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కామ్రేడ్ జార్జిరెడ్డి, జేసీఎస్ ప్రసాద్, జంపాల చంద్రశేఖర్, శ్రీపాద శ్రీహరి, కోలాశంకర్, రంగవల్లి స్నేహలత, చేరాలు, మారోజు వీరన్న మధుసూదన్, రాజు యాదవ్, యానాల వీరారెడ్డి, రమణయ్య, సాంబన్న లాంటి విద్యార్థి అమరవీరుల త్యాగాల పునాదుల మీద పీడీఎస్‌యూ ఉద్యమం నిర్మాణమైందన్నారు. విద్యార్థుల హక్కులు, కామన్ స్కూల్ విధానం కోసం 50 ఏళ్లుగా రాజీలేని పోరు పీడీఎస్‌యూ చేస్తుందన్నారు. విద్య ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణలకు వ్యతిరేకంగా పీడీఎస్‌యూ ఉద్యమిస్తుందన్నారు. ఈనెల 30న హైదరాబాద్ లోని ఉస్మానియా యూనివర్సిటీలో భారీ ర్యాలీ నిర్వహించి, ఠాగూర్ ఆడిటోరియంలో స్వర్ణోత్సవ సభను నిర్వహిస్తున్నామని, జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ డివిజన్ అధ్యక్షుడు కొజ్జంకి జైపాల్, డివిజన్ సహాయ కార్యదర్శి పంబలి ప్రభాస్, తదితర పీడీఎస్‌యూ నాయకులు పాల్గొన్నారు.

## మారబోయిన రవి యాదవ్ ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల సమావేశం





శేరిలింగంపల్లి, 22 సెప్టెంబర్ ( నిజాం చెపుతాం ) :- శేరిలింగంపల్లి నియోజకవర్గంలో మారబోయిన రవి యాదవ్ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం లో రవి యాదవ్ బీ ఆర్ ఎస్ పార్టి నుండి గెలిచి కాంగ్రెస్ పార్టీ లోకి పోయారు అంత మాతరమున బీ ఆర్ ఎస్ పార్టి కి ఏమి వరుగేది ఏం లేదు పది యేండ్లు బీ ఆర్ ఎస్ జెండా మోసిన మన యువ కిరణం మన రవి యాదవ్ ఉండగా మన బీ ఆర్ ఎస్ కార్యకర్తలు దిగులు పడకండి మళ్ళీ పదవిలోకి మనమే వస్తాం పార్టి మారిన వాళ్లకి ఓట్లతో వాళ్లకి మనం బుద్ధి చెప్పాలి అని రవి యాదవ్ చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో పాలుగోనవారు మాజీ కౌన్సిలర్ రాజేశ్వరమ్మా, %ఖచీ%. రాములు కార్మిక నాయకుడు , రమాదేవి, లింగం శ్రీను, రవి, మల్లేష్ గౌడ్, శ్రీకాంత్ యాదవ్ పవన్,శ్రీరామ్ నగర్ కొండల్ రెడ్డి, గడ్డం శ్రీను, ప్రభాకర్ గౌడ్, సురేష్ యాదవ్, ప్రేమ కుమార్, గఫ్ఫార్, కొండకల శ్రీనివాస్ గౌడ్, గంగ, చిరంజీవి రెడ్డి ,నర్సింహా, ఆర్. జమ్మయ్య, సాయి నందన ముదిరాజ్ తదితరులు పాలుగోన్నారు.

## మర్యాదపూర్వకంగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్.



శేరిలింగంపల్లి,22 సెప్టెంబర్ ( నిజాం చెపుతాం ) :- కాంగ్రెస్ సీనియర్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్ స్పీకర్ గడ్డం ప్రసాద్ వారి ఇంట్లో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ %డ% హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని పూల గుచ్ఛ ఇచ్చి శాలువాతో సత్కరించడం జరిగింది . మన ప్రభుత్వం వెంబడి ప్రజలు ఎప్పుడు ఉంటారని గెలుపే మన చేయమని ముందుకు తీసుకెళ్తారని అనిల్ కుమార్ యాదవ్ చెప్పడం జరిగింది.

## రైతుల భూములకు పరిహారం ఇప్పించిన ఎమ్మెల్యే కసిరెడ్డికి ధన్యవాదాలు తెలిపిన రైతులు



మాడ్గుల సెప్టెంబర్ 22 (నిజం చెపుతాం): మాడ్గుల మండల కేంద్రంలో కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ లో భాగంగా డి 82 కాలువకు సంబంధించి భూమినీ కోల్పోయి నష్ట పరిహారం సొమ్మును కూడ పొందకుండ గత ఆరు సంవత్సరాలుగా నిర్లక్ష్యానికి గురి కాబడిన రైతుల సమస్యను కాంగ్రెస్ పార్టీకి చెందిన సూదిని కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక నాయకులు,రైతులు శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డీ దృష్టి కి తీసుకపోగా వెంటనే స్పందించి యేండ్ల సంది పెండింగ్ లో ఉన్న సమస్యపై వెంటనే స్పందించి శనివారం రోజున పెండింగ్ లో ఉన్న నష్ట పరిహారాన్ని ప్రభుత్వ భూమినీ కోల్పోయిన 89 మంది రైతుల యొక్క బ్యాంకు ఖాతాలోకి నిధులు విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తంతం చేశారు. ఏండ్లుగా పెండిగ్ లో ఉన్న బకాయిలను విడుదల చేయడం తో రైతులు హర్షంవ్యక్తంచేస్తు జైపాల్ రెడ్డి విగ్రహం ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డికి, శాసన సభ్యులు నారాయణ రెడ్డి, ఎంపీ మల్లురవి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమములో మాజీ ఉపసర్పంచ్ మిద్దె రాములు, మసున విష్ణు,నూనె పర్వతాలు,మాజీ వార్డు మెంబర్లు జల్లెల మల్లేష్, అన్నెపాక జంగయ్య,కాంగ్రెస్ పార్టి నాయకులు , బావండ్ల పల్లి నరసింహ,నూనె వెంకటయ్య,రైతులు కడారి వెంకటయ్య ,బొల్లమోని కృష్ణయ్య,వరికుప్పల ఇదమయ్య, జక్కుల జంగయ్య, దుబ్బకు శ్రీకాంత్, నూనె మల్లేష్ ,తిరుగుడు మహేష్ ,నూనె తిరుపతయ్య,నూనె శేఖర్, డే రంగుల లింగం,జల్లెల రాజు,నూనె దుర్గయ్య, బొల్లం పల్లి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రణీత్ పార్థివదేహానికి నివాళులర్పించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



మహేశ్వరం, సెప్టెంబర్ 22 నిజం, న్యూస్ ప్రతినిధి: ఇటీవల కెనడాలో ఈనెల15 వ తేదీన ప్రమాదవశాత్తు మరణించిన మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కు చెందిన అడపు ప్రణీత్ మృతదేహము వారి నివాసము బాలాపూర్ ఎక్స్ రోడ్ అయోధ్య నగర్ కు చేరుకోవడంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రాణిత్ భౌతికకాయాన్ని సందర్శించారు. గత రెండు రోజుల క్రితం ఈ విషయం తెలిసిన మంత్రి సబితా ఇంద్రారెడ్డి వారి నివాసానికి వెళ్లి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చి పరామర్శించి ధైర్యాన్ని చెప్పారు. ప్రణీత్ మృతదేహాన్ని త్వరగా ఇండియా కు తీసుకురావడానికి కృషి చేయాలని సబితా ఇంద్రారెడ్డి ని ప్రణీత్ కుటుంబ సభ్యులు కోరటముతో సబితా ఇంద్రారెడ్డి వెంటనే కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు ఫోన్ ద్వారా తెలియజేసి తొందరగా ప్రణీత్ మృతదేహం త్వరగా ఇండియా కి తీసుకొచ్చే విధంగా కృషి చేయాలని ఆమె కోరారు. ఈ రోజు ప్రణీత్ పార్థివదేహం వారి నివాసం చేరుకున్న వెంటనే హుటాహుటిన బయలుదేరి వారి నివాసం వెళ్లి, ప్రణీత్ పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళు లర్పించి, శోక సంద్రం లో ఉన్న వారి కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ బడంగ్పేట్ కు చెందిన టిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రపంచం మెచ్చిన నేత నరేంద్ర మోదీ...

**- సుస్థిర పాలన బిజెపితోనే సాధ్యం.**
**- రాజ్యసభ సభ్యులు, బిజెపి ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ్.**





మహేశ్వరం, సెప్టెంబర్ 22 నిజం, న్యూస్ ప్రతినిధి:ప్రపంచం మెచ్చిన నేత నరేంద్ర మోడీ అని, బిజెపితోనే సుస్థిర పాలన సాధ్యమని రాజ్యసభ సభ్యుడు, బిజెపి ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ్ అన్నారు. ఆదివారం భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా భారతీయ జనతా యువమోర్చా రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు టి. యాదీశ్ ఆధ్వర్యంలో ఆదిత్య బ్లడ్ బ్యాంకు సౌజన్యంతో మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడలో ఫ్రీ హెల్త్ క్యాంపు మరియు బ్లడ్ డొనేషన్ క్యాంప్ ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు . ఈ కార్యక్రమానికి చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి , బిజెపి జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహ రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు సేవెళ్ల మహేందర్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి తూల్ల వీరేందర్ గౌడ్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములు యాదవ్ తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మణ్ మాట్లాడుతూ.. నరేంద్ర మోదీ భారతదేశాన్ని ప్రపంచ దేశాలలో నెంబర్ వన్ దేశంగా తయారు చేయాలనే ఉద్దేశంతో అనేకమైన అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ యొక్క కార్యక్రమాలకు దేశ ప్రజలందరూ మద్దతు తెలుపాలని ఆయన కోరారు. మోడీ జన్మదిన సందర్భంగా ఈ యొక్క కార్యక్రమాన్ని చేపట్టడం చాలా సంతోషకరమని మనందరం కలిసి నరేంద్ర మోడీ వంద సంవత్సరాలు సుఖ సంతోషాల తో వర్ధిల్లాలని ఆ భగవంతుని కోరుకుందామని ఆయన సూచించారు. దేశం అభివృద్ధి గురించి ఆలోచిస్తుంటే కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ విదేశీ పర్యటనలో దేశంపై వ్యతిరేకంగా విష ప్రచారం చేస్తున్నారని ఇది దేశ ప్రజలందరూ గమనిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. రాహుల్ గాంధీ ఎన్ని జిమ్మిక్కులు చేసిన దేశానికి ప్రధాని అయ్యే అవకాశం లేదని ఆయన తెలిపారు. శిబిరంలో 113 మంది రక్త దానం చేయగ, 230 మంది హెల్త్ చెక్ అప్ చేసుకోవడం జరిగిందని తెలిపారు. 300 మంది కంటి పరీక్షలు చేసుకోవడం జరిగిందని అన్నారు. 30 మందికి ఉచిత ఆపరేషన్ కు తీసుకుపోవడం జరిగిందని ఆయన చెప్పారు. మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని ఇంత పెద్ద సంఖ్యలో ప్రజలు వచ్చి విజయవంతం చేయడానికి ఆయన హర్షం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బోసు పల్లి ప్రతాప్, పోరెడ్డి అర్జున్ రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర నాయకులు కాసాని శ్రీను,బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు నర్సింగ్ రాజ్, మాధవ్ రెడ్డి, ఉటు మహేందర్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి బూర దిలీప్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు బోధ యాదగిరి రెడ్డి, చింతల రాఘవేందర్, గోవర్ధన్ రెడ్డి,బస్వ రఘు గౌడ్, రూపక్, విజేందర్ రెడ్డి, బొర్ర సాయిలు,ఓం ప్రకాష్, స్థానిక కౌన్సిలర్ రాజమోని రాజు, బాకి విలాస్, జిల్లా నాయకులు ప్రశాంత్, అఖిల్ కుమార్, మాధవ్, హరికృష్ణ, ముత్యాల అనిల్, శశిధర్ రెడ్డి,మహేందర్,వరుణ్, దేవేందర్ నాయక్ బిజెపి,బీజేవైఎం నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సివిల్ తగాదాలలో పోలీసుల జోక్యం ఎందుకో

- భూములు కుదవ పెట్టి డబ్బులు తీసుకున్నారా తస్మాత్ జాగ్రత్త..
- ప్రవేట్ ఫైనాన్సర్లకు కొమ్ము కాస్తున్న మాడ్గుల పోలీసులు..
- మండలంలో ప్రైవేట్ ఫైనాన్సర్లదే హవా..
- ప్రైవేట్ ఫైనాన్సర్లు చెప్పిందే పోలీసులకు వేదం...
- పోలీసుల కనుసైగలోనే ఈ దందా




నడుస్తున్నట్టు మండలంలో పుకార్లు..
- సీఎం అత్తగారి ఊరిలో అధికారుల తతంగం..
- ముక్కున వేలేసుకుంటున్న మండల ప్రజలు..
- ఫైనాన్సర్ల దోపిడీకి అమాయక ప్రజలు బలి...

మాడ్గుల సెప్టెంబర్ 22 (నిజం చెపుతాం) : రాష్ట్రంలోనే ఎక్కడ లేని విధంగా మాడ్గుల మండల పోలీసులు వ్యహరించిన తీరు చూస్తే కండ్లు బైర్లు కమ్మే నిజాలు వెలుగులోకి వస్తున్నాయని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.సివిల్ తగాదాలలో మండల పోలీసులు తలదూర్చి ప్రైవేటు ఫైనాసర్లకు సహకరిస్తున్నట్టు మండల ప్రజలు పోలీసులపై విమర్శలు గుప్పిస్తున్నారు. మండలంలో భూములు తానక పెట్టి డబ్బులు తీసుకున్న బీద రైతులకు అన్యాయం చేస్తూ ఫైనాన్సర్లకు మండల పోలీసులు కొమ్ముకాస్తున్నారని బాధితులు నిర్మొహమాటంగానే చెప్పుకుంటున్నారు. మండలంలో ఇటీవల భూములు కుదవ పెట్టిన ఫిరోజ్ నగర్ కు చెందిన ఓ రైతు బాధ వర్ణ రహితం,అదేవిధంగా ఇర్విన్, నాగిళ్ల గ్రామల భూ తగాదాలలో పోలీసులు తల దూర్చుతు ఓ కేసులో పైనాసర్లకు సహకరిస్తూ, ఒకేసులో భూములు కుదవపెట్టిన బీద రైతులకు సహకరిస్తున్నాడంతో మండల ప్రజలకు పోలీసులు వ్యవహరించిన తీరు చూస్తే అంతుచిక్కడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా మండల పోలీసులు భూ తగాదాలలో చూపే చొరవ ఇతర కేసులపై చూపాలని ప్రజలు ఆరోపిస్తున్నారు.గత నెల రోజుల క్రితం రాజీవ్ నగర్ తండాలో జరిగిన మేకల దొంగతనం,ఇటీవల కులుకులపల్లి గ్రామంలో జరిగిన మేకల దొంగతనం కావచ్చు అదేవిధంగా గత రెండు నెలల క్రితం ఇర్విన్ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ పిటిషన్ ఇచ్చి నెలలు గడుస్తున్న వాటిపై చొరవ చూపకపోవడం బాధాకరమని బాధితులు ఆందోళన చెందుతున్నారు. మండల పోలీసులు సివిల్ తగాదాలలో తలదూర్చకుండ ఇతర కేసులపై పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు సత్వరమే న్యాయం చేయాలని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఏదేమైనప్పటికీ మండల పోలీసుల తీరు మార్చుకుంటారా? వారి వ్యవహారం ఈ విధంగానే కొనసాగుతుందా మండల ప్రజలు వేచిచూడాల్సిందే.

# రక్తదానం తో ప్రాణాలు కాపాడవచ్చు: ఎంపీ ఈటెల రాజేందర్...

**- యువత రక్తదానం చేసేందుకు ముందు ఉండాలి: బిజెపి కిసాన్ మోర్చా తెలంగాణ అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి...**





గండిపేట్, సెప్టెంబర్ 22 (నిజం చెపుతాం): భారత ప్రధాని నరేంద్ర మోడీ 74వ జన్మదినం సందర్భంగా బిజెపి తలపెట్టిన సేవా పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా బిజేపి కిసాన్ మోర్చ తెలంగాణ ఉపాధ్యక్షుడు దేవర శ్రీనివాస్ ఆధ్వర్యంలో గుడిమాల్కాపూర్ లోని రాజలింగయ్య కబడ్డీ స్టేడియం వద్ద ఆదివారం మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ రక్తదానం తో ఇతరుల ప్రాణాలు కాపాడవచ్చు అని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో దేశం ఎంతో అభివృద్ధి సాధించిందన్నారు. బిజేపి చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పాత నగరంలో బిజేపి విజయం సాధించనప్పటికి బిజేపి ఎంతో బలంగా ఉండడం కార్యకర్తల కృషి ఫలితమే అన్నారు. రక్తదానలో పాల్గొన్న వారిని అభినందించి, సర్టిఫికెట్ లు అందజేశారు. అనంతరం బిజేపి కిసాన్ మోర్చా తెలంగాణా అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భారతదేశాన్ని వేగవంతంగా అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. ప్రపంచ దేశాలన్నీ మోడీ వైపు చూస్తున్నారని పేర్కొన్నారు. యువత రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు గూనెటి కిరణ్, బిజేపి తెలంగాణ ప్రధాన కార్యదర్శి గుజ్జల ప్రేమెందర్ రెడ్డి, గోల్కొండ జిల్లా బిజేపి అధ్యక్షులు పాండు యాదవ్ లతో పాటు కార్వాన్ బిజేపి నాయకులు అన్ను యాదవ్, శివరత్నం, రాజేందర్, రాధాకృష్ణ, దేవర వంశీ, మురళీ గౌడ్, లక్ష్మణ్ యాదవ్, శ్రీకాంత్ సాగర్,సందేశ్ యాదవ్, సుధాకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## చేసిన అప్పు తీర్చలేక.. పురుగుల మందు తాగి మహిళా మృతి

చేవెళ్ల, సెప్టెంబర్ 22 (నిజం న్యూస్) : చేసిన అప్పు తీర్చలేక.. ఓ మహిళా పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన చేవెళ్ల పోలీసు స్టేషన్ పరిధిలో ఆదివారం చోటుచేసుకుంది. ఎస్ఐ సంతోష్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దేముల్ మండలం జన్ గావ్ గ్రామానికి చెందిన సంపంగి దస్తమ్మ (45) భర్త అనంతయ్య చేవెళ్లలో స్టోన్ కట్టింగ్ కూలీ పని చేసుకుంటూ తన కుటుంబ సభ్యులతో కలిసి జీవిస్తుంది. అవసరాల నిమిత్తం గత ఆరు నెలల క్రితం దస్తమ్మ తన తమ్ముని ద్వారా అతని సడ్డకుని దగ్గర రూ.45 వేలు అప్పుగా తీసుకుంది. అట్టి అప్పుని తీర్చమని దస్తమ్మను తన తమ్ముడు పలుమార్లు అడిగాడు. ఇదే విషయమై పెద్ద మనుషుల సమక్షంలో మాట్లాడగా ఆ అప్పు డబ్బులను దస్తమ్మ మరిది ఇస్తానని ఒప్పుకున్నాడు. ఆ తర్వాత దస్తమ్మ మరిది కూడా బప్పుకున్న సమయానికి ఇవ్వకపోయేసరికి దస్తమ్మ తమ్ముడు ఈనెల 15న దస్తమ్మను గట్టిగా అడగగా, దీంతో అప్పు ఎలా తీర్చాలో తెలియక మనస్తాపంతో అదే రోజు సాయంత్రం దస్తమ్మ ఇంట్లో ఎవరు లేని సమయంలో పురుగుల మందు తాగింది. ఇంటికి వచ్చిన కుటుంబ సభ్యులు గమనించి, వెంటనే చికిత్స నిమిత్తం చేవెళ్ల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా, పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం మళ్లీ ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ దస్తమ్మ శనివారం రాత్రి 9 గంటల సమయంలో మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సంతోష్ రెడ్డి తెలిపారు.

## ఆహారపు అలవాట్లు, జీవన శైలిలో మార్పులు చేసుకోవాలి



చేవెళ్ల, సెప్టెంబర్ 22 (నిజం న్యూస్) : ప్రతి ఒక్కరూ ఆహారపు అలవాట్లు, జీవన శైలిలో మార్పులు చేసుకొని తరచూ స్క్రీనింగ్ పరీక్షలు చేసుకోవడం వలన క్యాన్సర్ బారిన పడకుండా ఉండవచ్చునని డాక్టర్ విమలాకర్ రెడ్డి అన్నారు. చేవెళ్ల మండల పరిధిలోని దేవుని ఎర్రవల్లి గ్రామ సమీపంలోని ఎస్ఎల్వీ ఫంక్షన్ హాల్ లో డాక్టర్ విమాలకర్ ఫౌండేషన్ వారి కిమ్స్ ఫౌండేషన్ సౌజన్యంతో ఉచిత జీర్ణ వ్యవస్థ క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపును ఆదివారం నిర్వహించారు. జీర్ణ వ్యవస్థ క్యాన్సర్ ను నిర్ధారించే అల్ట్రాసౌండ్, ఎండోస్కోపీ, ప్రోక్టోస్కోపీ, లివర్ ఫంక్షన్ టెస్ట్, సీబీపీ, లిపిడ్ ప్రొఫైల్ టెస్ట్, హెపటైటీస్ బీ అండ్ సీ, వైరల్ స్క్రీనింగ్ మరియు గుండెకు సంబంధించిన ఇసీజీ, టుడీ ఎకో మొదలైన పరీక్షలు చేశారు. ఈ క్యాంపు లో 300 కు పైగా మందికి వివిధ రకాల పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఆరోగ్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దినేష్ రెడ్డి, డాక్టర్ రోహన్ రెడ్డి, డాక్టర్ గౌరంగ్, డాక్టర్ మహేష్ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ విరాట్ విశ్వకర్మ18వ యజ్ఞమహోత్సవం

**- కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 22( నిజం న్యూస్) మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ పరిధిలోని ఫస్ట్ ఫేజ్ ప్లే గ్రౌండ్ లో శ్రీ విశ్వబ్రాహ్మణ సంఘం కాప్రా సర్కిల్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ విరాట్ విశ్వకర్మ18వ యజ్ఞమహోత్సవము కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ విశ్వశాంతి కోసమై విశ్వకర్మలు ప్రతి సంవత్సరం ఈ స్థలంలో యజ్ఞం నిర్వహించడం, పూజలు చేస్తూ ఆ భగవానుడిని ఆరాధించడం గొప్ప విషయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిర్మి కమిటీ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం మంచి విషయమని అన్నారు. యజ్ఞ కార్యక్రమానంతరం మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణ ఉంటుందని యజ్ఞ మహోత్సవము నిర్వాహకులు తెలిపారు. అదేవిధంగా సాయంత్రం యజ్ఞోత్సవాల ఊరేగింపు కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు నూతలపాటి మల్లికార్జున చారి, చైర్మన్ కేశోజు లక్ష్మీనారాయణ చారి, ప్రధాన కార్యదర్శి సమ్మని మురళి చారి, గౌరవ అధ్యక్షులు కేతోజు శ్రీనివాస చారి, యజ్ఞ కమిటీ అధ్యక్షులు కమ్మని సత్యనారాయణ చారి, కమ్మరి బాలకృష్ణ చారి, ప్రభాకర్ చారి, నాయకులు వసంత రావు, మల్లేష్ గౌడ్, ఉల్లెం బాలరాజు, నవీన్ గౌడ్, రామకృష్ణ, మరియు సంఘ సభ్యులు పాల్గొనడం జరిగింది.

